ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

మహబూబ్‌నగర్ : fb.com/vaartha Digital

Published from Mahabubnagar, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

24-10-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 262 పేజీలు: 10+4 వెల: 6.50



సిఎం రేవంత్‌కు క్షమాపణ చెప్పిన మంత్రి కొండా సురేఖ 2

న్యూజిలాండ్‌పై భారత్ మహిళా జట్టు విజయం 7


1500 మె.వా ఎనర్జీ స్టోరేజి యూనిట్లు

రామగుండం థర్మల్ కేంద్రం తొలగింపునకు ఆమోదం

ఎస్ఎల్‌బిసి సొరంగం పనుల పునరుద్ధరణ

కేబినెట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రి పొంగులేటి



గురువారం హైదరాబాద్‌లో కేబినెట్ వివరాలు మీడియాకు వెల్లడిస్తున్న మంత్రి పొంగులేటి. చిత్రంలో మంత్రులు కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, జూపల్లి, పొన్నం

# తీర్పు తర్వాతే 'స్థానికం'!

హైకోర్టు నిర్ణయం కోసం ఎదురుచూపు

ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేతకు ఆర్డినెన్స్ జారీ

నాలుగు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు వేగంగా పూర్తి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు23:** బీసీ రిజర్వేషన్ల పై ఇప్పటికే హై కోర్ట్ మధ్యంతర తీర్పు, సుప్రీం కోర్టు తీర్పుల నేపథ్యంలో న్యాయ నిపుణుల సలహాలు సూచనల ప్రకారం ప్రభుత్వం ముందుకు వెళ్లాల్సి ఉంటుందని రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. స్థానిక ఎన్నికలపై హైకోర్ట్ లో ఉన్న ఒక పిటిషన్ నవంబర్ 3న విచారణకు రానుంది. ఆ రోజున హైకోర్టులో వెలువడే ఆదేశాలకు అనుగుణంగా ముందుకువెళ్లాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈమేరకు నవంబర్ 7న మరోసారి కేబినెట్ సమావేశం ఏర్పాటు చేసుకుని ఈ రోజున రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై నిర్ణయం తీసుకోవాలని కేబినేట్ తీర్మానించింది. గురువారం సాయంత్రం సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సుదీర్ఘంగా కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలను రాష్ట్ర రెవెన్యూ, సామాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియాకు వివరించారు. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రస్తుతం అమల్లో ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అందుకు వీలుగా తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018లో సెక్షన్ 21(3)ని తొలిగించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అసెంబ్లీ ప్రొరోగ్ అయినందున చట్ట సవరణకు గవర్నర్ ఆమోదంతో ఆర్డినెన్స్ తీసుకోవాల్సి ఉంటుంది. ఆర్డినెన్స్ ప్రతిపాదన ఫైలును గవర్నర్‌కు పంపించాలని మంత్రివర్గం ఆమోదించింది. ప్రపంచంలోనే పొడవైన ఎస్ఎల్బీసీ సొరంగం పనులను పునరుద్ధరించాలని మంత్రి వర్గం నిర్ణయం తీసుకుంది. మిగిలిన సొరంగం పనులను అత్యాధునిక డ్రిల్లింగ్ నైపుణ్యం తో చేపట్టాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. గ్రావిటీ ద్వారా 3.50 లక్షల ఎకరాలకు నీళ్లను అందించటంతో పాటుఉమ్మడి నల్గొండజిల్లాలో ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకు సాగు, తాగునీటిని అందించే ఎస్ ఎల్ బీ సి ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని నిర్ణయించింది. ఇప్పటి వరకు సొరంగం తవ్వకానికి వాడిన టన్నెల్ బోరింగ్ మిషన్ కాకుండా అధునాతన డ్రిల్లింగ్ పద్ధతులను అనుసరించేందుకు >>2

# బరిలోకి రౌడీ షీటరా?



కాంగ్రెస్ అభ్యర్థిని చిత్తుగా ఓడించండి..

జూబ్లీహిల్స్ ప్రజలకు మాజీ సిఎం కెసిఆర్ పిలుపు

ఎర్రవల్లి నివాసం వద్ద 'ఉప'ఎన్నికల సన్నాహక సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు23:** మాగంటి సునీత గోపినాథ్ గెలుపును జూబ్లీ హిల్స్ ప్రజలు ఇప్పటికే ఖాయం చేశారని, పార్టీ నేతలు ప్రజలవద్దకు వెళ్లి వారితో మమేకమై కాంగ్రెస్ దుష్ట పాలన పట్ల మరింత అవగాహన కల్పించి భారీ మెజారిటీ కోసం గట్టి ప్రయత్నం చేయాల్సి ఉన్నదని పార్టీ నేతలకు తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ పునరుద్ఘాటించారు. నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వదోపిడీ పాలనతో ఇప్పటికే రాష్ట్రం గుల్లగుల్ల అయ్యిందని, ఇక జూబ్లీ హిల్స్‌లో తన అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ ఓ రౌడీషీటర్‌ను నిలబెట్టి హైదరాబాద్ ప్రజల విజ్ఞతకు కఠిన పరీక్ష పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. విజ్ఞులైన జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్‌పార్టీ నిలబెట్టిన రౌడీ షీటర్ ఫ్యామిలీ నుంచి వచ్చిన అభ్యర్థిని చిత్తుగా ఓడించి, జూబ్లీ హిల్స్ గౌరవాన్ని హైదరాబాద్‌లో శాంతి భద్రతలను కాపాడుకుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ నియోజ కవర్గ ఉప ఎన్నికల నేపథ్యంలో, బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న మాగంటి సునీత గోపీనాథ్ భారీ మెజారిటీతో గెలుపు లక్ష్యంగా, గురువారం పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన, ఎర్రవెల్లి నివాస ప్రాంగణంలో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో.. పోటీలో ఉన్న అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ సహా, ఉప ఎన్నిక కోఆర్డినేటర్లుగా ఉన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ >>2

# సుప్రీం సిజెగా జస్టిస్ సూర్యకాంత్!

నవంబరు 23న సిజె గవాయ్ రిటైర్మెంట్

నియామక ప్రక్రియ ప్రారంభించిన కేంద్రం

**న్యూఢిల్లీ, అక్టోబరు 23:** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌గా జస్టిస్ సూర్య కాంత్ నియమితులు కానున్నారు. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ నవంబర్ 23న పదవీ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఎంపిక ప్రక్రియను ప్రారంభించింది. తదుపరి చీఫ్ జస్టిస్ పేరును సిఫారసు చేయమని కోరుతూ సిజెఐ జస్టిస్ గవాయ్‌కు కేంద్రం లేఖ రాసినట్లు అధికార వర్గాలు తెలిపాయి. >>2



## రూ.లక్ష కోట్ల పెట్టుబడులు లక్ష్యం

లైఫ్ సైన్సెస్‌లో 5లక్షల మందికి ఉపాధి

త్వరలో కాంప్రహెన్సివ్ లైఫ్ సైన్సెస్ పాలసీ

ఆస్ట్రేలియాలో 'ఆస్‌బయోటెక్ 2025' సదస్సులో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

2

## సీనియర్ ఐఎఎస్ రిజ్వీ విఆర్ఎస్ వివాదం

రిజ్వీ రాష్ట్ర ఖజానాకు నష్టం కలిగించారు..

నాపై తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై పరువు నష్టం దావా వేస్తా: మంత్రి జూపల్లి





'భాయ్ దూజ్' పండుగ సందర్భంగా గురువారం మథురలోని యమునా నదిలో స్నానం చేస్తున్న భక్తులు

## సీనియర్ ఐఎఎస్ రిజ్వీ వీఆర్ఎస్ వివాదం

**రిజ్వీ రాష్ట్ర ఖజానాకు నష్టం కలిగించారు**

### నాపై తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై పరువు నష్టం దావా వేస్తా: మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** సీనియర్ ఐఏఎస్ అధికారి సయ్యద్ అలీ ముర్తజా రిజ్వీ ఇంకా పదేళ్ల సర్వీసు ఉన్నప్పటికీ స్వచ్ఛంద పదవీ విరమణ చేయడంపై రాష్ట్రంలో దుమారం రేగింది. రాష్ట్ర పరిపాలనలో కీలక పాత్ర పోషించాల్సిన ఒక సమర్థ అధికారి సర్వీసు మధ్యలోనే వీఆర్ఎస్ తీసుకోవటం అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. రిజ్వీ వీఆర్ఎస్‌కు రాజకీయ ఒత్తిళ్ల కారణమనే అనుమానాలు వెలుగులోకి వచ్చాయి. మంచి పేరు సంపాదించిన రిజ్వీకి అత్యున్నత పదవులు లభించే అవకాశం ఉన్నప్పటికీ ఆకస్మికంగా వీఆర్ఎస్ తీసుకోవడంపై రాజకీయ ఒత్తిళ్లే కారణమా అనే రాజకీయ వర్గాల్లో సందేహాలు బలంగా వినిపిస్తున్నాయి.

రిజ్వీ స్వచ్ఛంద పదవీ విరమణ ఒక వైపు ఉంటే మరోవైపు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాయడం కూడా చర్చనీయాంశమైంది. ఇప్పుడు ఆ లేఖే అధికారవర్గాల్లో పెద్ద దుమారం రేపుతోంది. ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న రిజ్వీ తాను ఇచ్చిన ఆదేశాలను పట్టించుకోలేదని, దీనిపై చర్య తీసుకోవాలని సదరు మంత్రి ఆ లేఖలో పేర్కొన్నట్లు సమాచారం. ముఖ్యంగా, మద్యం లేబుళ్ల విషయంలో కంపెనీని మార్చాలని ఇచ్చిన ఆదేశాలు, హోలోగ్రామ్‌లపై నిపుణుల కమిటీ ఏర్పాటు చేసినా, అది ఒక్కసారి మాత్రమే సమావేశమైందని అందులో ఆ మంత్రి ప్రస్తావించినట్లు తెలుస్తోంది. రిజ్వీ స్వచ్ఛంద పదవీ విరమణను ఆమోదిస్తూ సీఎస్ ఉత్తర్వులు జారీ చేసిన తర్వాత మంత్రి ఈ లేఖ లీక్ కావడం సంచలనం రేపుతోంది. దీంతో ఉన్నత పదవులు దక్కే అవకాశం ఉన్న అధికారి స్వచ్ఛందంగా పదవీ విరమణ చేయడం వెనుక అంతర్గత విభేదాలు లేదా రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయనే ప్రచారం జోరందుకున్నాయి. కాగా 1999వ బ్యాచ్‌కు చెందిన రిజ్వీ మరో పదేళ్ల పాటు సర్వీసులో కొనసాగే అవకాశం ఉంది. భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) స్థాయికి, కేంద్రంలో కార్యదర్శి స్థాయికి చేరుకునే అవకాశాలు ఉన్నప్పటికీ వ్యక్తిగత కారణాలను చూపుతూ వీఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం ఆ దరఖాస్తును ఆమోదించగా, ఈ నెల 31 నుంచి ఆయన పదవీ విరమణ అమల్లోకి వస్తుందని సీఎస్ రామకృష్ణారావు తాజాగా ఉత్తర్వులు జారీచేశారు. ఆయన విఆర్ఎస్ తీసుకునే ముందు వరకు వాణిజ్య పన్నులు, ఎక్సైజ్‌శాఖ ముఖ్య కార్యదర్శిగా, సాధారణ పరిపాలనాశాఖ ముఖ్యకార్యదర్శిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గతంలో పాడేరు ఐటీడీఏ పీవో, నల్గొండ కలెక్టర్, వైద్యఆరోగ్యశాఖ కార్యదర్శి, ట్రాన్స్‌కో సీఎండీ, జెన్‌కో ఎండీ వంటి కీలక హోదాల్లో పనిచేశారు. తన ఐఏఎస్ ప్రయాణం ఎంతో సంతృప్తినిచ్చిందని, కుటుంబసభ్యులతో చర్చించిన తర్వాతే వ్యక్తిగత కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నానని రిజ్వీ స్పష్టం చేశారు. కాగా రిజ్వీ వివాదంపై మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందిస్తూ గురువారం సాయంత్రం మీడియాతో మాట్లాడారు. విధులు నిర్వహించకపోతే తప్పు పట్టాలి కానీ మంత్రి గా నా విధులు సక్రమంగా నిర్వహిస్తే తప్పేలా అవుతుంది? అని ప్రశ్నించారు. ప్రిన్సిపల్ సెక్రటరీ రిజ్వీ రాష్ట్ర ఖజానాకు నష్టం కలిగించారు. ప్రభుత్వ విధులను ఆయన అడ్డుకున్నారు. మద్యం బాటిళ్లపై వేసే హోలోగ్రామ్ లేబుల్స్ కు సంబంధించి నామినేటెడ్ పద్ధతిలో ఒకే కంపెనీకి కాంట్రాక్ట్ ను పొడిగించుకుంటూ పోయారు టెండర్లు పిలిచి కొత్త వారికి ఇవ్వాలని ఆదేశించిన పట్టించుకోలేదు కొన్ని నెలల తర్వాత టెండరు పిలిచిన ప్రజెంటేషన్ ఇవ్వకుండా కాలయాపన చేశారని ఆరోపణలు చేశారు. ప్రైవేట్ ఉద్యోగం కోసం రిజ్వీ స్వచ్ఛంద పదవి విరమణకు దరఖాస్తు చేసుకున్నారు. రిజ్వీ తీరుపై ఈ నెల 11 న సీఎస్ కు లేఖ రాసాను అని చెప్పారు. నాపై తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై పరువు నష్టం దావా వేస్తానని చెప్పారు. రిజ్వీ వ్యవహారాన్ని ప్రతిపక్షాలు రాజకీయ పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నాయని దుయ్యబట్టారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసం దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు ముఖ్యమంత్రితో పాటు నాపై బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నారని కౌంటర్ ఇచ్చారు. లిక్కర్ కు పేటెంట్, దోపిడీకి కేరాఫ్ అడ్రస్ కల్వకుంట్ల కుటుంబం, గతంలో సామాన్య జీవితం గడిపిన కెసిఆర్ కుటుంబానికి వేల కోట్లు ఎలా వచ్చాయి? అని ప్రశ్నించారు.

## సిఎం రేవంత్‌కు క్షమాపణ చెప్పిన కొండా సురేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు23:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి మంత్రి కొండా సురేఖ క్షమాపణలు చెప్పారు. గురువారం సాయంత్రం ఆమె సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. మా ఇంటికి పోలీసులు రావడంతో మా కూతురు సుష్మిత ఆవేశంతో మాట్లాడింది. మా కూతురు తరపున నేను క్షమాపణ అడుతున్నాను. ప్రస్తుతం మా మధ్య ఎలాంటి విభేదాలు లేవు.. త్వరలోనే అన్నీ సమసిపోతాయని కొండా సురేఖ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబం లాంటిది కుటుంబంలో మిస్ అండర్‌స్టాండింగ్ వల్ల సమస్యలు వచ్చాయని, ఇప్పుడు ఏ వివాదాలు లేవని పేర్కొన్నారు. కాగా, ఇటీవల మంత్రి కొండా సురేఖ ఇంటికి పోలీసులు వెళ్లిన విషయం తెలిసిందే. కొండా సురేఖ వద్ద ఓఎస్‌ఓగా పని చేసిన సుమంత్‌ను అరెస్టు చేసేందుకు వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. ఎలాంటి నోటీసులు లేకుండా మంత్రి ఇంటికి ఎలా వస్తారని ప్రశ్నిస్తూ.. కొండా సురేఖ కూతురు సుస్మిత పోలీసులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. రోహిన్‌రెడ్డి మా ఇంటికి గన్‌తో వచ్చారు. ఆయనకు గన్ సీఎం రేవంత్ ఇచ్చారు. ఉద్దేశపూర్వకంగానే బీసీ మంత్రి అయిన కొండా సురేఖను సీఎం, మంత్రి పొంగులేటి, వేంనరేందర్‌రెడ్డి టార్గెట్ చేశారంటూ సుస్మిత సంచలన ఆరోపణలు చేశారు. తాము ఎవరినీ బెదిరించలేదని ఆమె స్పష్టం చేశారు. ఆ తర్వాత ఈ వ్యవహారాన్ని మంత్రి కొండా సురేఖ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్‌తో పాటు దీపావళి రోజున సీఎం రేవంత్ రెడ్డిని స్వయంగా కలిసి వివరణ ఇచ్చారు. అయినా వివాదం సద్దుమణగకపోవడంతో మంత్రి గురువారం సిఎం రేవంత్‌కు మీడియా ముఖంగా క్షమాపణ చెప్పారు.

## సుప్రీం సిజెగా జస్టిస్ సూర్యకాంత్!

>> సంప్రదాయకంగా, ప్రస్తుత సిజెఐ 65ఏళ్లు నిండినప్పుడు పదవీ విరమణ చేయడానికి దాదాపు నెల ముందు తదుపరి సిజెఐ ఎంపిక ప్రక్రియ ప్రారంభిస్తారు. అందులో భాగంగానే తాజాగా సిజెఐ జస్టిస్ గవాయ్‌కు కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ లేఖ రాసినట్లు తెలుస్తోంది. ప్రస్తుత సిజెఐ గవాయ్ తర్వాత అత్యంత సీనియర్ న్యాయమూర్తి అయిన జస్టిస్ సూర్యకాంత్ భారత న్యాయవ్యవస్థకు నాయకత్వం వహించే అవకాశం దక్కనుంది. అధికారికంగా ఆయన నియామకం అయితే, జస్టిస్ సూర్యకాంత్ నవంబర్ 24న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు. దాదాపు 15 నెలలపాటు సుప్రీం సిజెగా సేవలందిస్తారు. ఆయన పదవీ కాలం 2027 ఫిబ్రవరి 9న ముగిసే అవకాశముంది.

## స్పోర్ట్స్ కోటా 2 శాతం రిజర్వేషన్లు

**ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు**

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో భర్తీ చేసే ఉద్యోగ నియామకాల్లో స్పోర్ట్స్ కోటా కింద 2 శాతం రిజర్వేషన్లు విధిగా అమలు చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే గ్రూప్1తో పాటు, ఇతర ఉద్యోగాల్లో క్రీడల కోటా అమలు చేయాలని స్పష్టం చేసింది. అనుబంధం 1, 2లో పేరొన్న క్రీడల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులకు సమాన అవకాశాలు కల్పిస్తూ 2 శాతం క్రీడా కోటా రిజర్వేషన్ అమలు చేయాలని చెప్పింది. గ్రూప్1 నియామకాలకు కేవలం అనుబంధం 1లో ఉన్న 23 విభాగాల క్రీడాకారులే అర్హులని పేర్కొనడం సరికాదని తప్పుపట్టింది. 2018లో జారీ చేసిన జీవోలు 107, 5 లతో పాటు, 2012 జీవో 74ను పరిగణనలోకి తీసుకోలేదని, గ్రూప్1తోపాటు జూనియర్ లెక్చరర్ పోస్టుల భర్తీకి టీజీపీఎస్సీ చేపట్టిన నియామకాల్లో క్రీడా కోటాను అమలు చేయలేదంటూ దాఖలైన సుమారు 25 పిటిషన్లపై జస్టిస్ రాజేశ్వర్‌రావు విచారించి ఆదేశాలు జారీ చేశారు.

## వారం - వర్జ్యం

**24-10-2025, శుక్రవారం**
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
తదియ రా.1.19
అనూరాధ పూర్తి
వర్జ్యం : ఉ.9.21-11.09
దు.ఉ.8.23-9.10, మ.12.16-1.03
శుభసమయం : ఉ.7.30-8.00
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** ఇంటర్వ్యూలకు హాజరవుతారు. సంఘ సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృషభం:** ఆర్థికంగా పరిస్థితి బాగున్నా ఖర్చు అధికమవుతుంది.

**మిథునం:** నూతన వస్తు, వస్త్రా, ఆభరణాలకు గాను అధికంగా ఖర్చు చేస్తారు.

**కర్కాటకం:** జీవితములో ముఖ్యము అని భావించే కార్యక్రమణాలను ప్రారంభించటానికి కృషి చేస్తారు.

**సింహం:** కాంట్రాక్ట్ పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షించడం చెప్పదగినది.

**కన్య :** రాయభారములు నడిపి లాభపడుతారు. నూతన విద్యావకాశాలు లాభిస్తాయి.

**తుల :** సుదూర ప్రాంతములలోని వారి యొక్క క్షేమ సమాచారం తెలుసుకుంటారు.

**వృశ్చికం:** మీరు చేసే ప్రతి పని వివేకంతో కూడిఉంటుంది. ప్రయాణాలు.

**ధనుస్సు:** నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడుతాయి ఇంటా బయటా ప్రోత్సాహం.

**మకరం:** దూరపు బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కుంభం:** వివాహ, ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**మీనం :** చిన్ననాటి మిత్రులు నుండి కీలక సమాచారం అందుతుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# బరిలోకి రౌడీ షీటరా?

>> కేటీఆర్ సహా పార్టీ సీనియర్ నేతలు మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు...హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎమ్మెల్సీ మహమూద్ అలీ, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సబితా ఇంద్రారెడ్డి, జి జగదీశ్ రెడ్డి, లక్ష్మారెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, చామకూర మల్లారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు. వీరితో పాటు, జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల, క్లస్టర్ల ఇంచార్జులు పాల్గొన్నారు. వారిలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ చైర్మన్లు, పార్టీ సీనియర్ నేతలు, ముఖ్య నేతలు, స్థానిక కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, తదితర పార్టీ కీలక నేతలు పాల్గొన్నారు.

ఈ సమావేశం సందర్భంగా... పార్టీ అభ్యర్థి గెలుపు దిశగా ఇప్పటికే ప్రజల్లో సానుకూల స్పందన వ్యక్తమవుతున్న నేపథ్యంలో... క్షేత్రస్థాయిలో ఇప్పడిదాకా కొనసాగుతున్న ప్రచారం సంబంధిత అంశాల మీద అధినేతకు ఇంచార్జ్‌లు రిపోర్ట్ చేశారు. పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ భారీ మెజారిటీతో గెలుపుకోసం అనుసరించాల్సిన వ్యూహాలు ఎత్తుగడలు, కార్యాచరణకు సంబంధించి, అధినేత కేసీఆర్ సమావేశంలో సమీక్షించి దిశా నిర్దేశం చేశారు.

జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో రాష్ట్రంలో దిగజారిన అభివృద్ధి గురించి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో తలెత్తిన ప్రమాదకర పరిస్థితులను గురించి వారికి ఇంటింటికీ తిరిగి వివరించాలని పార్టీ నేతలకు అధినేత కేసీఆర్ ద్యాటించారు. బిఆర్ఎస్ పదేండ్ల పాలనాకాలంలో అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, మానవీయ కోణంలో అమలుచేసిన సంక్షేమ పథకాలు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఎందుకు మాయమయ్యాయనే విషయాన్ని ప్రజలతో కలిసి చర్చించాలని అధినేత సూచించారు. పేద గర్భిణీ లకు మానవీయ కోణంలో అందిస్తున్న కేసీఆర్ కిట్ పథకాన్ని ఎందుకు ఆపేశారో.. జూబ్లీ హిల్స్ ప్రజలు కాంగ్రెస్ పార్టీని నిలదీయాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ఎందుకు రద్దు చేశారో.... చేపల పంపిణీ నీ ఎందుకు దిగమింగారో, ఓటు అడగడానికి తమ ఇంటి ముందుకు వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థిని ఆ పార్టీ నేతలను నిలదీయాలని కేసీఆర్ జూబ్లీ హిల్స్ ప్రజలకు కేసీఆర్ పిలుపునిచ్చారు.

ఈ ఉప ఎన్నిక ఫలితం రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికలపై తీవ్ర ప్రభావం చూపుతుందని కేసీఆర్ జోస్యం చెప్పారు. జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెలిస్తే, ఆ గెలుపు స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కొనసాగుతుంది.

ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉంటారనే సంకేతాలు వెళతాయి. ఈ ఉప ఎన్నికలో మన విజయం ఖాయం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## తీర్పు తర్వాతే 'స్థానికం'!

>> కేబినెట్ అనుమతించింది. అంచనా వ్యయంలో ఎలాంటి మార్పు లేకుండా మిగిలిన పనులు కూడా పూర్తి చేసేందుకు కాంట్రాక్టు ఏజెన్సీ ముందుకు వచ్చింది. అదే కాంట్రాక్టు కంపెనీకి సొరంగం తవ్వకం పూర్తి చేసే పనులు అప్పగించేందుకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. మొత్తం 44 కిలోమీటర్ల సొరంగంలో రెండు వైపుల నుంచి ఇప్పటి వరకు 35 కిలో మీటర్ల సొరంగం తవ్వకం పూర్తయింది. ఫిబ్రవరి 22న జరిగిన దురదృష్టకర ప్రమాదంతో పనులు ఆగిపోయాయి. మిగిలిన 9 కిలోమీటర్ల సొరంగ మార్గం తవ్వడానికి అటవీ, పర్యావరణ, వన్య ప్రాణులకు ఇబ్బంది లేకుండా అత్యాధునిక పరిజ్ఞానాన్ని వాడాలని కేబినెట్ ఆమోదించింది. 2028 జూన్ నాటికి ఎస్ఎల్‌బీసీ ని పూర్తి చేయాలని గడువుగా నిర్ణయించుకుంది. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న నాలుగు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను వేగంగా పూర్తి చేయాలని కేబినెట్ చర్చించింది. వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, ఎల్బీ నగర్ టిమ్స్, సనత్ నగర్ టిమ్స్, అల్వాల్ టిమ్స్ నిర్మాణాలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించింది. రాష్ట్రంలో 1500 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ యూనిట్ల ఏర్పాటు ప్రతిపాదనలకు రాష్ట్ర క్యాబినెట్ సూత్రప్రాయ ఆమోదం తెలిపింది. ఈ నిర్మాణలను ఎక్కడ చేపట్టాలనే దానిపై విద్యుత్ శాఖ తగిన నిర్ణయం తీసుకోవాలని సూచించింది. రామగుండంలో 52 ఏళ్ల క్రితం నాటి రామగుండం థర్మల్ స్టేషన్ (ఆర్‌టిఎస్-బి 62.5 మెగావాట్ల యూనిట్) కాల పరిమితి ముగిసినందున దానిని తొలగించేందుకు కేబినేట్ ఆమోదం తెలిపింది.. రాష్ట్రంలో ఇప్పుడున్న విద్యుత్తు అవసరాలు, రాబోయే పదేండ్ల విద్యుత్తు డిమాండ్ అంచనాలకు అనుగుణంగా భవిష్యత్తు ప్రణాళిక తయారు చేయాలని విద్యుత్తు శాఖను కేబినేట్ ఆదేశించింది. అందుకు అవసరమైన విద్యుత్తు ఉత్పత్తికి అనుసరించాల్సి న వ్యూహాలను నివేదించాలని సూచించింది. మీడియా సమావేశంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల్లో అక్రమాలు

**పదేళ్లుగా రూ.150 కోట్ల గోల్‌మాల్.. ఇంటెలిజెన్స్ నిఘా**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు23:** తెలంగాణాలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల్లో భారీగా అవకతవకలు చోటు చేసుకున్నట్టు తెలుస్తోంది. ఈమేరకు ఇంటలిజెన్స్ విభాగం దర్యాప్తు కూడా మొదలుపెట్టినట్టు సమాచారం. కాగా రాష్ట్రంలోని అన్ని కార్పొరేషన్లలో, మున్సిపాలిటీల్లో ఎంతమంది. ఎంతకాలంగా పనిచేస్తున్నారు అనే వివరాలు సేకరిస్తున్నారు అధికారులు.

అయితే ఇటీవల ప్రభుత్వం రాష్ట్రంలో అసలు ఎంతమంది రెగ్యులర్, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారని ఆరా తీయగా.. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విభాగాలలో 1.03 లక్షల మంది ఉద్యోగుల పూర్తి సమాచారం లేదు. వీరు విధులకు హాజరైనట్టు చూపిస్తున్నా.. నివాసప్రాంతం వివరాలు గాని, ఫోన్ నంబర్లు, ఆధార్ వంటి ధృవపత్రాల వివరాలు కూడా ఏమీ లేకపోవడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. అయితే వీరి పేరు మీద గత పదేళ్లుగా రూ.150 కోట్ల జీతాలు విడుదలయ్యాయి. ఈ వ్యవహారంలో జరిగిన గోల్ మాల్ బయటకు తీసెందుకు ప్రభుత్వం ఇంటెలిజెన్స్ విభాగాన్ని విచారణకు ఆదేశించింది. త్వరలోనే ఇందుకు సంబంధించిన భారీ స్కామ్ వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని సమాచారం.


ఆస్ట్రేలియాలో 'ఆస్‌బయోటెక్ 2025' సదస్సులో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

## లక్ష కోట్ల పెట్టుబడులు లక్ష్యం

**లైఫ్ సైన్సెస్‌లో 5 లక్షల మందికి ఉపాధి**

**త్వరలో అందుబాటులోకి కాంప్రహెన్సివ్ లైఫ్ సైన్సెస్ పాలసీ**

**ఆస్ట్రేలియాలో 'ఆస్‌బయోటెక్ 2025' సదస్సులో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు23:** లైఫ్ సైన్సెస్‌లో 2030 నాటికి కొత్తగా రూ.లక్ష కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చి... 5 లక్షల మందికి ఉపాధి కల్పించేలా దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లుగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చెప్పారు. ఆస్ట్రేలియా లైఫ్ సైన్సెస్ అత్యున్నత నిర్ణాయక సంస్థ ఆస్‌బయోటెక్, విక్టోరియా రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త నిర్వహణలో మెల్ బోర్న్ లో నిర్వహిస్తున్న ఆస్‌బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్-2025లో ఆయన గురువారం కీలకోపన్యాసం చేశారు. రెండేళ్లలో తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగం సాధించిన పురోగతి, భవిష్యత్తు ప్రణాళికలు, అవకాశాలు, ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అనుకూలతలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. తెలంగాణను "గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్ "గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున తీసుకుంటున్న చర్యలను వెల్లడించారు. భౌగోళికంగా 11వ స్థానం, జనాభాలో 12వ స్థానంలో ఉన్నప్పటికీ, దేశ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో తెలంగాణ వాటా 5 శాతం కంటే ఎక్కువగా ఉందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. 2024-2025లో తెలంగాణ జీఎస్ డీపీ వృద్ధి రేటు 8.2 శాతం కాగా, జాతీయ సగటు కేవలం 7.6 శాతం మాత్రమే ఉందన్నారు. గత 20 నెలల కాలంలో కొత్తగా రూ.3.2 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రాగా, ఇందులో లైఫ్ సైన్సెస్ రంగం వాటా రూ.63వేల కోట్లు అని చెప్పారు. లైఫ్ సైన్సెస్ ఎగుమతులు గతేడాది ఏప్రిల్-డిసెంబర్ మధ్య కాలంలోనే రూ.26వేల కోట్ల మార్కును దాటాయన్నారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగం ఆర్థిక వ్యవస్థ విలువను ప్రస్తుతం ఉన్న 80 బిలియన్ డాలర్ల నుంచి 2030 నాటికి 250 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇందుకోసం త్వరలోనే "కాంప్రహెన్సివ్ లైఫ్ సైన్సెస్ పాలసీ" ని అందుబాటులోకి తెస్తామన్నారు. ప్రముఖ కన్సల్టింగ్ సంస్థ సీబీఆర్‌ఈ రూపొందించిన గ్లోబల్ లైఫ్ సైన్సెస్ అట్లాస్ 2025లో ప్రపంచంలోని అత్యుత్తమ లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో హైదరాబాద్‌కు చోటు దక్కిందన్నారు. బోస్టన్, శాన్ ఫ్రాన్సిస్కో, కేంబ్రిడ్జ్, బీజింగ్, టోక్యో సరసన మన నగరం నిలిచిందన్నారు. ఈ జాబితాలో భారత్ నుంచి చోటు దక్కించుకున్న ఏకైక నగరం హైదరాబాద్ మాత్రమే అని అన్నారు. లైఫ్ సైన్సెస్ ఆఫీస్ లీజింగ్ 2022లో 0.6 మిలియన్ చదరపు అడుగులు ఉండగా...2024లో ఏకంగా నాలుగు రెట్లు పెరిగి 2.4 మిలియన్ చదరపు అడుగులకు చేరిందన్నారు. లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్, సెంటర్ ఫర్ ది ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్, ఇతర అంతర్జాతీయ దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో రాబోయే "బయోడిజిటల్" యుగానికి కావాల్సి న అత్యుత్తమ నైపుణ్యమున్న మానవ వనరులను తయారు చేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుందన్నారు. మా నినాదం మేడిన్ ఇండియా కాదు... ఇన్వెంట్ ఇన్ తెలంగాణ అని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. లైఫ్ సైన్సెస్ పరిశ్రమల ఏర్పాటుకు అనువైన "ఎకో సిస్టం" తెలంగాణ బ్రాండ్‌ను విశ్వవ్యాప్తం చేస్తుందన్నారు. జీనోమ్ వ్యాలీ, మెడికల్ డివైసెస్ పార్క్, బీ హబ్, భారత్ ఫ్యూచర్ సిటీ, పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహించే ప్రగతిశీల, ప్రోత్సాహకర విధానాలు, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు, ప్లగ్‌అండ్‌ప్లే పారిశ్రామిక పార్కులు, అనుమతుల కోసం సింగిల్ విండో సిస్టమ్, దేశంలోనే సాటి లేని స్టెమ్ టాలెంట్, స్థిరమైన ప్రభుత్వం, సమర్థవంతమైన నాయకత్వం, ఎక్కడైనా సులభంగా చేరుకునేలా రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. సెల్ అండ్ జీన్ థెరపీ, బయోలాజిక్స్ అండ్ బయోసిమిలర్స్, ఎంఆర్ఎన్ఏ వ్యాక్సిన్లు, కాంట్రాక్ట్ రీసెర్చ్, డెవలప్మెంట్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్, డయాగ్నస్టిక్స్, మెడ్‌టెక్, ఏఐ ఆధారిత డిజిటల్ హెల్త్ , హెల్త్‌టెక్, ఏపీఐ బల్క్ డ్రగ్ ఉత్పత్తి, ఫార్మా ప్యాకేజింగ్, గ్లాస్ ట్యూబింగ్, ట్రాన్స్‌లేషనల్ బయోటెక్ రీసెర్చ్, ఏఐ ఆధారిత డ్రగ్ డిస్కవరీ, జీనోమిక్స్, గ్రీన్ బయో మాన్యుఫ్యాక్చరింగ్, అగ్రి బయోటెక్, యానిమల్ హెల్త్ తదితర రంగాల్లో తెలంగాణలో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. వీటిల్లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ఆస్ట్రేలియా కంపెనీలను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సదస్సు "విక్టోరియా-తెలంగాణ ఇన్నోవేషన్ కారిడార్" కు నాంది పలకాలని ఆకాంక్షించారు. రాబోయే ఫిబ్రవరిలో హైదరాబాద్‌లో నిర్వహించనున్న బయో ఏషియా సదస్సుకు హాజరు కావాలని దిగ్గజ లైఫ్ సైన్సెస్ పరిశ్రమలను ఆహ్వానించారు. కార్యక్రమంలో విక్టోరియా రాష్ట్ర మంత్రులు రోస్ స్పెన్స్, డానీ పియర్సన్ ఎంపీ, ఆస్ బయోటెక్ ఛైర్మన్ డా. జేమ్స్ క్యాంప్‌బెల్, తెలంగాణ ఇన్వెస్ట్మెంట్ సెల్ డైరెక్టర్ మధుసూదన్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ ఫౌండేషన్ సీఈవో శక్తి నాగప్పన్ తదితరులు పాల్గొన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ (భూసేకరణ) శాఖ

(చట్టం-30/2013లోని సెక్షన్ 19(1)లోని సబ్ రూల్-(1) రూల్ 25 ప్రకారం)
ఫారం - 7
రూఢీ ప్రకటన
కలెక్టర్/సంయుక్త కలెక్టర్/స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ)/
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ)

గెజిట్ నెం. 93/2025 — తేది : 18.10.2025
జిల్లా కలెక్టరు యాదాద్రి భువనగిరి ఫైల్ నెం. ఇ4/902/2025 — తేది : 13.10.2025
ప్రత్యేక ఉప కలెక్టరు (భూ.సే), యాదాద్రి భువనగిరి ఫైల్ నెం.సి/2448/3/2017 — తేది : 06.10.2025

తెలంగాణ ప్రభుత్వము/జిల్లా కలెక్టరు యాదాద్రి-భువనగిరి గారి ఆదేశానుసారం ఈ దిగువ నిర్దిష్ట పరిచిన యాదాద్రి-భువనగిరి జిల్లాలో గుండాల మండలం బ్రాహ్మణపల్లి గ్రామములో విస్తీర్ణం ఎ.2.29 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం దేవాదుల ప్రాజెక్టు నిర్మాణములో భాగముగా JCRDLIS-Phase-III Package-VII of L6 of Main Canal of Distributory System of Nawabpeta Reservoir నిర్మాణములో భాగముగా దిగువ చూపిన భూమి అవసరమై యున్నదని నిర్ణయించినారు.

కావున యాదాద్రి-భువనగిరి జిల్లాలో గుండాల మండలం, బ్రాహ్మణపల్లి గ్రామములో విస్తీర్ణం ఎ.2.29 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం దేవాదుల ప్రాజెక్టు నిర్మాణములో భాగముగా JCRDLIS-Phase-III Package-VII of L6 of Main Canal of Distributory System of Nawabpeta Reservoir నిర్మాణములో భాగముగా దిగువ చూపిన భూమి అవసరమైనందున ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది.

షెడ్యూల్
గ్రామము : బ్రాహ్మణపల్లి — మండలము : గుండాల — జిల్లా : యాదాద్రి భువనగిరి

| సర్వే నెం. విస్తీర్ణం | భూమి రకం (ఖుష్కి/తరి) (పట్టా/ప్రభుత్వ/ఇనాం) | పట్టాదారుని పేరు తండ్రి /భర్త పేరు | అనుభవదారుని పేరు తండ్రి/భర్త పేరు | భూసేకరణ చేయు విస్తీర్ణం | చెట్లు రకం/ నిర్మాణం రకం | రిమార్క్స్ |
| --- | --- | --- | --- | --- | --- | --- |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 96/ 1.24 | ఖుష్కిసీలింగ్ పట్టా | బొర్రా రాజయ్య తండ్రి: చంద్రయ్య | వాంఛ సిద్దిరాములు తండ్రి: మల్లయ్య | 1.24 | --- | --- |
| 97/ 0.27 | ఖుష్కి/ ప్రభుత్వ | ప్రభుత్వ భూమి | ప్రభుత్వ భూమి | 0.27 | --- | --- |
| 186/ 0.18 | ఖుష్కి/ పట్టా | ఆన్నోజు లక్ష్మీనారాయణ తండ్రి : రాములు | ఆన్నోజు లక్ష్మీనారాయణ తండ్రి : రాములు | 0.18 | --- | --- |
| | | | మొత్తం : | 2.29 | | |

సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30/2013) క్రింద భూసేకరణ పై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన పిదప ఇట్టి ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది. ఈ భూసేకరణవలన నిర్వాసితులు కానందున పునరావాసం కల్పించబడు విస్తీర్ణము శూన్యం.

భూసేకరణ తలపెట్టిన భూమిలో, బొగ్గు, ఇనుము, స్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క నమూనా ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ), యాదాద్రి-భువనగిరి జిల్లా నందు కార్యాలయపు పనివేళలందు చూసుకొనవచ్చును.

సం/-. ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), ఆర్ అండ్ ఆర్, విభాగము-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, యాదాద్రి భువనగిరి జిల్లా. — సం/- అదనపు కలెక్టర్, యాదాద్రి భువనగిరి — సం/-. జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి

DIPR RO.NO: 747/LA/PP/Advt/Pub/2024-25



తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ (భూసేకరణ) శాఖ

ఫారం నెం: VII
డిక్లరేషన్

భూసేకరణలో న్యాయమైన పరిహారం, పారదర్శకత, పునరావాసము మరియు పునఃస్థాపన హక్కు చట్టము, 2013వ సంవత్సరము కేంద్ర చట్టము 30/2013లోని సెక్షన్ 19/1/ మరియు రాష్ట్ర ప్రభుత్వ నియమావళి 2014లో నియమము 25/1/ననుసరించి

G1/7983/2024 — తేది: 15.10.2025
నెం.: D/2856/2024 — తేది: .09.2025

తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, నల్లగొండగారి ఆదేశానుసారం నల్లగొండ జిల్లా & మండలం, నర్సప్పగూడెం H/o గంధవారిగూడెం గ్రామములో విస్తీర్ణం ఎ.2.00గుం.ల భూమి ప్రజాప్రయోజనార్థం సీటీ సరఫరా ప్రాజెక్టు కొరకు భూమి అవసరం ఉన్నదని భావించినందున ఈ దిగువ చూపిన భూమి అవసరం ఉన్నది.

కావున ఈ ప్రాజెక్ట్ క్రింద నల్లగొండ జిల్లా & మండలం, నర్సప్పగూడెం H/o గంధవారిగూడెం గ్రామములో విస్తీర్ణం ఎ.2.00గుం.ల భూమి ఎక్కువ లేదా తక్కువ షెడ్యూల్‌లో చూపబడిన భూమిపై తెలుపబడిన ప్రజా ప్రయోజనార్థం గురించి అవసరమైనందున భూమి సేకరించుటకు రూఢీ ప్రకటన/డిక్లరేషన్ జారీ చేయనైనది.

షెడ్యూలు
గ్రామం : నర్సప్పగూడెం H/o గంధవారిగూడెం — మండలము : నల్లగొండ — జిల్లా : నల్లగొండ

| క్ర నం | సర్వే నెం. | భూమి విధం | భూమి రకం | భూసేకరణలో పోవు విస్తీర్ణం ఎ.గుం. | భూమి పై ఆసక్తి (హక్కు) గల వ్యక్తి పేరు మరియు తండ్రి పేరు | చెట్లు, నిర్మాణాలు మరియు మిగతా వివరములు |
| --- | --- | --- | --- | --- | --- | --- |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 2 | 216 | పట్టా | ఖుష్కి | 2.00 | బొమ్మ పెద్దులు తండ్రి: లింగయ్య | ఒక బోర్ & పైప్ లైన్ |

ప్రతిపాదిత భూమి, భూసేకరణ చట్టము, 2013 (నెం. 30/2013)లోని సెక్షన్ 15 ప్రకారము సంబంధిత యజమాని నుండి ముసాయిదా నోటిఫికేషన్ పై ప్రతిపాదిత భూసేకరణ విషయములో ఎటువంటి అభ్యంతరములు రానందున సెక్షన్ 19/1 ప్రకారము డిక్లరేషన్ జారీచేయనైనది. ఇట్టి భూసేకరణ వలన ఎవరు ప్రభావితము కాలేదు, నిర్వాసితులు కాలేదు. కావున సెక్షన్ 31 (కేంద్ర చట్టము 30/2013) క్రింద విడిగా ఆర్ అండ్ ఆర్ అవార్డు జారీ చేయవలసిన అవసరము లేదు. తెలంగాణ ప్రభుత్వం, భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం-2013లోని ఛాప్టర్-II & III నిబంధనల నుండి సీటీ సరఫరా ప్రాజెక్టు కొరకు మరియు The Secretary to Government, MA Department, Government of Telangana గారి లేఖ నందు సెక్షన్ 10ఎ, చట్టము 2013 క్రింద అధ్యాయనము-I & II ద్వారా ఈ ప్రాజెక్ట్ నుండి మినహాయించబడినది అని జారీ చేసినది.

ప్రతిపాదిత భూసేకరణ భూమిలో ఎటువంటి భూగర్భ గనులు, బొగ్గు, ఇనుము, స్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూమిలో లేదా కొంత భాగములో లభ్యము అయినచో అట్టివి భూసేకరణ ఉద్దేశమునకు స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పై విషయములో తెలుపబడిన భూసేకరణ చేయబడు భూమి యొక్క ప్లాను ఏదేని పని దినములలో మరియు కార్యాలయము పని వేళలలో భూసేకరణాధికారి మరియు రెవిన్యూ మండలాధికారి, నల్లగొండ గారి కార్యాలయములో పరిశీలించుకొను నిమిత్తము అందుబాటులో వుండును.

సం/-. రెవెన్యూ డివిజనల్ అధికారి & భూసేకరణ అధికారి, నల్లగొండ — సం/- అదనపు జిల్లా కలెక్టర్ (రెవెన్యూ) నల్లగొండ — సం/-. జిల్లా కలెక్టర్ నల్లగొండ

DIPR RO.NO: 755/LA/PP/Advt/Pub/2025-26

# గోరక్షక్‌పై కాల్పులు జరిపిన నిందితుల అరెస్టు

### వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న సిపి సుధీర్‌బాబు

**హైదరాబాద్ (మన్సూరాబాద్), అక్టోబరు 23, ప్రభాతవార్త :** పోచారం ఐటీ కారిడార్ ప్రాంతం లో గోరక్షక్ సభ్యుడిపై కాల్పులు జరిపిన నిందితులను రాచకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను కమిషనర్ పి. సుధీర్ బాబు గురువారం ఎల్బీనగర్‌లోని క్యాంపు కార్యాలయంలో వెల్లడించారు. మేడ్చల్ జిల్లా పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి జరిగిన కాల్పుల ఘటనను ఛేదించి అందుకు సంబంధించిన ఆధారాలు కు వివరించారు. పాతబస్తీ బండ్లగూడ కు చెందిన మహమ్మద్ ఇబ్రహీం గత పది సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ లోని హనుమాన్ జంక్షన్ నుండి ఆవులను కొనుగోలు చేసి నగరంలోని కబేళాలకు తరలిస్తుంటాడు. కీసర మండలం రాంపల్లిలో నివాసం ఉండే బిడ్డ ప్రశాంత్ కుమార్ అలియాస్ సోనూ సింగ్ గోరక్షక్ సభ్యుడిగా పని చేస్తున్నాడు. ఇతడు గతంలో అత్తాపూర్ లో నివాసం ఉండేవాడు. ఇటీవలే రాంపల్లి కి మారాడు. ఇతనికి పాతబస్తీ కు చెందిన కురువ శ్రీనివాస్ స్నేహితుడు. సోనూసింగ్ పలుచోట్ల గోవుల తరలింపును అడ్డుకున్నాడు. రెండు రోజుల క్రితం ఇబ్రహీం కు చెందిన ఆవులను తరలిస్తున్న క్రమంలో ఘట్కేసర్ మండలం యమ్నాంపేట్ చౌరస్తా దగ్గర ఔటర్ రింగ్ వద్ద పోలీసులకు పట్టించాడు. దీంతో సోనూసింగ్ పై ఇబ్రహీం కక్ష పెంచుకున్నాడు. ఈ క్రమంలో పాతబస్తీ కు చెందిన కురువ శ్రీనివాస్ మధ్యవర్తి ద్వారా మాట్లాడుకుందామని చెప్పి పాత బస్తీ వద్ద రమ్మని చెప్పగా సోనూ సింగ్ అక్కడ వద్దు మీరే ఇక్కడకు రావాలని యమ్నాంపేట్ సమీపంలోని టీ స్టాల్ వద్దకు రమ్మని చెప్పాడు. దీంతో బుధవారం సాయంత్రం అక్కడికి ఇబ్రహీం ఖురేషి, మహమ్మద్ హనీఫ్ ఖురేషి, కురువ శ్రీనివాస్, హస్సన్ బిన్ మోసిన్ లు వచ్చారు. ఆ టైమ్ లో సోనూసింగ్, ఇబ్రహీం ఖురేషి గంటసేపు మాట్లాడుకున్న తర్వాత ఇద్దరి మధ్య మాటామాట పెరిగింది. దీంతో కోపోద్రిక్తుడైన ఇబ్రహీం ఖురేషి ఇటీవలే భళ్లేన ఫన్ నుండి తనకు తెలిసిన మిత్రుడి ద్వారా అనుమతి లేకుండా తెప్పించుకున్న రివాల్వర్ తో సోనూసింగ్ ను కుడివైపు ఛాతిపై ఫైరింగ్ చేశాడు. మరో బుల్లెట్ ఛాతీ ఎడమ వైపు నుంచి దూసుకెళ్లింది. దీంతో అతడు రక్షి ంచండంటూ కేకలు వేసుకుంటూ రోడ్డుపైకి పరుగులు తీసి పడిపోయాడు. ఇబ్రహీం అతని స్నేహితులు అక్కడి నుంచి పరారయ్యారు. కిందపడిపోయిన సోనూను స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వగా ఘటనా స్థలానికి చేరుకొని చికిత్స నిమిత్తం నగరంలోని ఓ ప్రైవేట్ హస్పిటల్ కు తరలించారు. ప్రస్తుతం సోనూసింగ్ పరిస్థితి నిలకడగా ఉందని డాక్టర్లు చెప్పినట్లు తెలిపారు. హత్యాయత్నానికి పాల్పడిన మహమ్మద్ ఇబ్రహీం, కురువ శ్రీనివాస్, హస్సన్ బిన్ మోసిన్ లను అరెస్ట్ చేసినట్లు, మరో నిందితుడు మహమ్మద్ హనీఫ్ ఖురేషి పరారీలో ఉన్నాడని తెలిపారు. ముందస్తు ప్రణాళిక ప్రకారం కాల్పులు జరిపారని సీపీ తెలిపారు. నిందితుల వద్ద నుంచి దేశీయ పిస్టల్, స్విఫ్ట్ కారు, మూడు సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మల్కాజిగిరి జోన్ డిసిపి పివి పద్మజ, అడిషనల్ డిసిపి వెంకట్రాయ రమణ, మల్కాజిగిరి ఏసిపి ఎస్. చక్రపాణి ఇతర అధికారులు

# మద్యం శాఖలో అవినీతి ఆరోపణలపై విచారణ జరిపించాలి: సిపిఎం

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** మద్యం శాఖలో వస్తున్న అవినీతి ఆరోపణలపై విచారణ జరపించాలని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మద్యం టెండర్ల విషయంలో రాష్ట్ర వ్యాపితంగా ప్రజల్లో తీవ్రమైన ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని, మద్యం షాపులు, మద్యం టెండర్ల విషయాల్లో వేలం పాడడానికి మొత్తం సిండికేట్ అయ్యారని, పాత వాళ్లకే టెండర్లు ఇవ్వాలని అధికారులు, కొత్త వాళ్లకే ఇవ్వాలని ఆ శాఖా మంత్రి పట్టుబట్టినట్టు తెలుస్తుందన్నారు. అధికారులకు, మంత్రికి మధ్య విభేదాలకు కారణం ఏమిటనీ, ఐఏఎస్ అధికారి రిజ్వీ హఠాత్తుగా వీఆర్ఎస్ తీసుకోవడానికి కారణం ఏమిటనీ ప్రశ్నించారు. వీటిపై ప్రభుత్వం, ముఖ్యమంత్రి స్పంధించకపోవడం సరైంది కాదన్నారు. తక్షణమే మద్యం శాఖలో జరుగుతున్న అవినీతి, అక్రమా లపై విచారణ జరిపి, వాటిని అరికట్టేందుకు వెంటనే చర్యలు తీసుకో వాలని జాన్‌వెస్లీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని డిమాండ్ చేశారు.

# కొత్త పార్టీ పెడతా

### ప్రజలు కోరుకుంటే తప్పకుండా వస్తుంది..

### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**భువనగిరి, అక్టోబరు 23, ప్రభాతవార్త:** త్వరలోనే కొత్త పార్టీ పెడతానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. గురువారం ఆమె యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన కవిత, రాజకీయ పార్టీ ఏర్పాటుపై చేసిన వ్యాఖ్యలతో రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీశారు. ప్రజలు కోరుకుంటే తప్పకుండా రాజకీయ పార్టీని పెడతానని, పార్టీ పెడితే అది నాకు కాదు, ప్రజలకే మేలు జరగాలన్నా రు. తెలంగాణ జాగృతి



సివిల్ సొసైటీ సంస్థ అయినప్పటికీ అవసరమైతే రాజకీయ అంశాలపై మాట్లాడటానికి ఎలాంటి ఇబ్బందులేదని తెలిపారు. రాజకీయాలపై మాట్లాడాలంటే పార్టీ ఉండాల్సిన అవసరం లేదు, కానీ ప్రజల అభీష్టం ఉంటే పార్టీ రాక తప్పదన్నా రు. అందులో ఏమాత్రం సందేహం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మూడు, తమిళనాడులో రెండు ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి, కేరళలో గల్లీకి ఒక పార్టీ ఉంటుందని, పార్టీలు ఉండటం పెద్ద విషయం కాదు ,ఆయా పార్టీలు ప్రజల కోసం ఎంత పనిచేస్తాయో అదే ముఖ్యమన్నారు. 'జనం బాట' పేరుతో ఆమె ప్రారంభించబోతున్న రాష్ట్రవ్యాప్త పర్యటన అక్టోబర్ 25వ తేదీ నుంచి నిజామాబాద్ జిల్లాలో ప్రారంభం కానుందని, నాలుగు నెలలపాటు 33 జిల్లాలను సందర్శిస్తానన్నా రు. ప్రతి జిల్లాలో రెండు రోజులు గడిపి ప్రజల సమస్యలు తెలుసుకుంటానన్నా రు. రైతులు, విద్యార్థులు, మహిళలు, మేధావులు, యువత -అందరితో నేరుగా మాట్లాడుతానన్నా రు. తాను చేపడుతున్న కార్యక్రమాలపై ప్రజాభిప్రాయం తెలుసుకోవటానికే 'జనం బాట' యాత్ర నిర్వహిస్తున్నానని, దేవుడి ఆశీస్సులు అందుకోవటానికే ముందుగా యాదాద్రి ఆలయానికి వచ్చినట్లు తెలిపారు. యాదాద్రి ఆలయ పునర్నిర్మాణం తెలంగాణ గౌరవప్రద చిహ్నంమని, కేసీఆర్ ఎంతో శ్రమించి యాదాద్రిని భవ్యంగా తీర్చిదిద్దారన్నా రు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆలయ గౌరవాన్ని కాపాడేలా చూడాలన్నా రు..తిరుమలలో మాదిరిగా ఇక్కడ కూడా స్వామివారి చిత్రాలు, ఆధ్యాత్మిక వాతావరణం నిలిచేలా చర్యలు తీసుకోవాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి సూచించారు.

# విద్య, వైద్యం, సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ ప్రాధాన్య అంశాలు

### నిజామాబాద్‌లో పిసిసి అధ్యక్షుడు మహేష్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌చే శంకుస్థాపనలు



**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** విద్యావైద్యం సంక్షేమం మౌళికవసుతుల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత అంశంగా ఉందని నిజామాబాద్ పట్టణంలో రూ.22కోట్ల 69లక్షల రూపాలయతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. గురువారం ప్రజాపాలనలో భాగంగా నిజామాబాద్‌లో గౌతమ్‌నగర్ ఉర్దూ పాఠశాల సమీపంలో రూ.3.46కోట్ల తో స్మార్ట్ వాటర్ డ్రెయిన్ పనులు శంకుస్థాపన చేశారు. ఎల్లమ్మ గుట్ట వద్ద కోటి 20లక్షలతో సిసిరోడ్ పనులు, రేడియో స్టేషన్ న్యాల్కల్ రోడ్డులో రూ. 46.61 లక్షల తో సిసిరోడ్, డ్రెయిన్ ఉర్దూ గర్ల్స్ జూనియర్ కాలేజి మలపల్లి37లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు ,ధర్మపురిహిల్‌లో రూ.2.25కోట్లతో డ్రెయిన్ బోధన్ రోడ్డులో కోటి 40 లక్షలతో డ్రెయిన్ అర్సాపల్లి, నిజామ్ కాలనీ, తీన్‌కమాన్‌లో డ్రెయిన్‌కోసం4కోట్ల 41ల్‌ల తో పనులు శంకుస్థాపన చేశారు. పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి నిరంతర ప్రక్రియఅన్నారు. నిజామాబాద్ జిల్లాకు ఇంజనీరింగ్ కాలేజ్, వ్యవసాయ కాలేజ్ తీసుకు వచ్చామని తెలిపారు నిజామాబాద్ పట్టణంలో స్థలం సేకరించి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ త్వరలో నిర్మిస్తున్నామని అన్నారు. పేదలకు 200 యూనిట్ ఉచిత కరెంట్ అందిస్తున్నాం,500 కి గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గానికి 3500 ఇంద్రమ్మ అందిస్తున్నామని మహిళలకు ఉచిత బస్సు రైతులకు రైతు భరోసా పేదలకు సన్న బియ్యం అర్హులకు రేషన్ కార్డు అందిస్తున్నామని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తున్నవని పేదల సంక్షేమానికి బాటలు వేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే అభివృద్ధికి మారుపేరు అని కితాబు ఇచ్చుకున్నారు. గత పది సంవత్సరాల్లో నిజామాబాద్ పట్టణం అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన చెందారు, కమిషన్లు వచ్చే పనులు మాత్రమే చేశారు గానీ ప్రజలకు పనికి వచ్చే పనులైతే చేయలేదని ఆరోపించారు ఈరోజు నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ నుండి దాదాపు 23 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నాం బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల నుండి తేరుకుని వారు చేసిన విచ్ఛిన్న పాలనను సరిదిద్దుతూ పాలను గాడికి తెచ్చామని తెలిపారు. విద్యా వైద్యానికి ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు.

# గో సంరక్షక్‌పై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

### రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలు: కేంద్రమంత్రి బండి సంజయ్



బాధితుడిని పరామర్శిస్తున్న కేంద్రమంత్రి బండి సంజయ్, ఎంపి డాక్టర్ లక్ష్మణ్ తదితరులు

**హైదరాబాద్ (కంటోన్మెంట్), అక్టోబరు 23, ప్రభాతవార్త:** గోవులను అక్రమంగా వధ శాలలకు తరలిస్తుంటే అడ్డుకున్న బజరంగ్‌దళ్ కార్యకర్త మాన్‌సింగ్‌పై దాడి జరపడం సరైంది కాదని, నిందితులను కఠినంగా శిక్షించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. హైదరా బాద్ శివారు ప్రాంతంలోని పోచారం, ఐటీ కారిడార్ వద్ద గో సంరక్షకుడు సోనులింగ్ అలి యాస్ ప్రశాంత్‌పై తుపాకితో కాల్పులు జరిపారు. తీవ్రగాయాల పాలైన సోనుసింగ్ సికిం దరాబాద్ యశోద ఆసు పత్రిలో చికిత్స పొందు తున్నారు. విషయం తెలుసుకున్న కేంద్ర మం త్రి బండి సంజయ్, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ పరామర్శిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావే శంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లా డుతూ రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. గోవులను పూజించడం భార తీయ సంస్కృతి అని, ఇస్లామ్‌లో గోవులను వధ చేయాలని ఎక్కడైనా ఉందా అని ప్రశ్నిం చారు. గో రక్షకుడి మీద దాడి చేయడం మంచిది కాదన్నారు. రాష్ట్రంలో గత బిఆర్ ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభు త్వాలు ఎంఐఎం పార్టీలకు వత్తాసు పలుకుతు న్నాయన్నారు. రాష్ట్రంలో గోవధ నిషేధ చట్టాన్ని అమలు చేయాలన్నారు. గో రక్షకులపై దాడులు జరిపితే కేసిఆర్‌కు పట్టిన గతి, సిఎం రేవంత్‌రెడ్డికి పడుతుందన్నారు. ప్రభుత్వంపై నమ్మకం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మజ్లీస్ అగడాలు పెరిగాయన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొంతం దీపిక, చీర సుచిత్ర తదితరులు పాల్గొన్నారు.



# డిజిపి కార్యాలయం ముట్టడికి బిజెపి నేతల యత్నం

### సోనూసింగ్‌పై కాల్పుల ఘటనను నిరసిస్తూ ఆందోళన

### రాంచందర్‌రావుసహా పలువురు అరెస్ట్

**హైదరాబాద్, అక్టోబరు 23,ప్రభాతవార్త:** లక్డీకాపూల్‌లోని డీజీపీ కార్యాలయం వద్ద భారీ గురువారం ఉద్రిక్తత నెలకొంది. పలువురు బీజేపీ నేతలు డీజీపీ కార్యాలయం ముట్టడికి ప్రయత్నించారు. ఈ క్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అక్కడికి వచ్చారు. దీంతో రామచందర్ రావు సహా బీజేపీ నేతలను పోలీసులు అరెస్టు చేశారు. ఇంకా మిగిలిన బీజేపీ నేతలను అసెంబ్లీ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. బుధవారం సోనూసింగ్‌పై కాల్పుల ఘటనను నిరసిస్తూ బీజేపీ ఆందోళన చేపట్టింది. అరెస్ట్ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు మాట్లాడుతూ, గోరక్షకులకు రాష్ట్రంలో రక్షణ లేకుండా పోయిందని మండిపడ్డారు. ఒకవైపు ఎంఐఎం గోరక్షకులపై దౌర్జన్యాలకు పాల్పడి హత్యలు చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. ఎంఐఎంకు కాంగ్రెస్ సహకరిస్తుందని బహిరంగంగా గోరక్షకులకు తుపాకీతో కాల్చుస్తున్నప్పటికీ పోలీసులు చోద్యం చూస్తున్నారా అని ప్రశ్నించారు. కబేళాల నిర్వాహకులు, గోవులను అక్రమంగా తరలించే వారు, మాంసం విక్రేతలు గోరక్షకులపై కక్ష గట్టి దాడులకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మజ్లిస్ ఆగడాలు పెరిగిపోయాయని ప్రభుత్వం గూండాలకు రక్షణగా నిలుస్తోందని మండిపడ్డారు. ఇదేవిధంగా కొనసాగితే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు అనంతరం పోలీసులు రామచందర్‌రావు సహా పలువురు బీజేపీ నేతలు, కార్యకర్తలను అరెస్టు చేసి సాయంత్రం విడుదల చేశారు.

# యేడాది ఆఖరులో అమెరికా బ్లూబర్డ్ శాటిలైట్ ప్రయోగం!

### ఇస్రో ఛైర్మన్ డా.వి.నారాయణన్



**బెంగళూరు, అక్టోబరు 23:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో ప్రధాన వాణిజ్య ప్రయోగానికి సిద్ధమవుతోంది. అమెరికాతో అంతరిక్ష సహకారంలో భాగంగా, ఆ దేశానికి చెందిన ఏఎస్‌టీ స్పేస్‌మొబైల్ అభివృద్ధి చేసిన 'బ్లూబర్డ్6' అనే భారీ కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని ప్రయోగించనుంది. భారతదేశపు అత్యంత శక్తిమంతమైన ఎల్వీఎం3 రాకెట్ ద్వారా ఈ ప్రయోగాన్ని చేపట్టనుండటం విశేషం. ఈ ప్రయోగానికి సంబంధించిన వివరాలను ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ గురువారం వెల్లడించారు. "బ్లూబర్డ్6 ఒక కమ్యూనికేషన్ ఉపగ్రహం. ఇప్పటికే ఆ శాటిలైట్ అమెరికా నుంచి మా వద్దకు చేరింది. రాకెట్ అనుసంధాన పనులు వేగంగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ యేడాది చివరిలోగా ప్రయోగాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. ప్రయోగ తేదీని సరైన సమయంలో ప్రధానమంత్రి ప్రకటిస్తారని ఆయన స్పష్టం చేశారు. ఇటీవలే నాసాఇస్రో సంయుక్తంగా చేపట్టిన నిసార్ మిషన్ విజయవంతమైన నేపథ్యంలో, ఈ తాజా ప్రయోగం ఇరు దేశాల మధ్య అంతరిక్ష భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయనుంది. 'బ్లూబర్డ్6' ఉపగ్రహం బరువు 6.5 టన్నులు. ఇది ఇస్రో ప్రయోగించనున్న అత్యంత బరువైన వాణిజ్య ఉపగ్రహాల్లో ఒకటి. అమెరికా నుంచి ఈ ఉపగ్రహం అక్టోబర్ 19న భారతదేశానికి చేరుకుంది. శ్రీహరి కోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి లిజులీ3 రాకెట్ ద్వారా దీనిని భూ నిమ్న కక్ష్య (లినివీ)లోకి ప్రవేశపెట్టనున్నారు. ఈ సందర్భంగా ఇస్రో చేపడుతున్న ఇతర ప్రాజెక్టుల గురించి కూడా నారాయణన్ మాట్లాడారు. దేశపు మొట్టమొదటి మానవసహిత అంతరిక్ష యాత్ర ఖిగగన్‌యాన్‌ఖి మిషన్‌కు సంబంధించి దాదాపు 85 నుంచి 90 శాతం పనులు పూర్తయ్యాయని ఆయన వెల్లడించారు. "ప్రస్తుతం సమీకృత పరీక్షలు, సాఫ్ట్‌వేర్ వాలిడేషన్ నిర్వహిస్తున్నాం. వ్యోమగాములను పంపే ముందు, పూర్తి భద్రత, వ్యవస్థ విశ్వసనీయతను నిర్ధారించుకోవడానికి మూడు మానవ రహిత ప్రయోగాలను నిర్వహిస్తాం" అని వివరించారు. ఇదే కార్యక్రమంలో విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ ఎ. రాజరాజన్ మాట్లాడుతూ, 2040 నాటికి చంద్రుడిపైకి భారతీయుడిని పంపాలనే లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రత్యేక లాంచ్ వెహికల్ అవసరమని నొక్కిచెప్పారు. "ఇందుకోసం లూనార్ మాడ్యూల్ లాంచ్ వెహికల్ (ఎల్వీఎం) రూపకల్పన ప్రాథమిక దశలో ఉంది. దీనికి 75,000 కిలోల పేలోడ్‌ను లో ఎర్త్ ఆర్బిట్‌కు మోసుకెళ్లే సామర్థ్యం అవసరమని ఆయన తెలిపారు. నవంబర్ 3 నుంచి 5 వరకు ఢిల్లీలో జరగనున్న ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ కాన్‌క్లేవ్ మీడియా సమావేశంలో భాగంగా ఇస్రో అధికారులు ఈ వివరాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించనున్నారు.

# మాజీమంత్రి హరీశ్‌రావు పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు23:** బిఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు దాఖలు చేసిన పిటీషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. హైదరాబాద్‌లోని బాచుపల్లి పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసును కొట్టేయాలని హరీశ్ రావు పిటిషన్ వేశారు. కౌంటర్ దాఖలు చేయకపోవడంపై అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను హైకోర్టు ప్రశ్నించింది. తదుపరి విచారణ వచ్చే వారానికి వాయిదా వేసింది. కాంగ్రెస్ నాయకుడు చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హరీశ్ రావుపై బాచుపల్లి పీఎస్ లో కేసు నమోదు అయింది. హరీశ్ రావుతో ప్రాణహాని ఉందని చక్రధర్ గౌడ్ ఫిర్యాదు చేశారు. కేవలం రాజకీయ కక్ష్యల కారణంగానే పోలీసులు కేసు నమోదు చేశారని విచారణ సందర్భంగా హరీశ్ తరఫు న్యాయవాది వాదించారు. చక్రధర్ గౌడ్ ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పీఎస్‌లో నమోదైన ఫోన్ ట్యాపింగ్ కేసును హైకోర్టు కొట్టేసిందని న్యాయస్థానానికి తెలిపారు. వాదనలు విన్న ధర్మాసనం విచారణను వాయిదా వేసింది.

### మేడ్చల్-ముద్ఖేడ్, మహబూబ్‌నగర్-డోన్ సెక్షన్ల మధ్య

# విద్యుత్ ట్రాక్షన్ వ్యవస్థ మెరుగుదల

### రైల్వే మంత్రిత్వ శాఖ ఆమోదం

**హైదరాబాద్ (తార్నాక), అక్టోబరు 23, ప్రభాతవార్త :** రైల్వే మంత్రిత్వ శాఖ మేడ్చల్ ముద్ఖేడ్ అండ్ మహబూబ్‌నగర్ డోన్ సెక్షన్ల మధ్య ఎలక్ట్రిక్ ట్రాక్షన్ సిస్టమ్‌ను మెరుగుపరచడానికి చేసిన ప్రతిపాదనను ఆమోదించింది. మేడ్చల్ ముద్ఖేడ్ మధ్య ఈ ప్రాజెక్టుకు అంచనా వ్యయం రూ. 193.26 కోట్లు, మహబూబ్ నగర్ ధోన్ మధ్య దాదాపు రూ. 122.81 కోట్లు. ప్రస్తుతం, 25 రేజు సామర్థ్యంతో విద్యుత్ ట్రాక్షన్ అందుబాటులో నున్న ఈ వ్యవస్థను విద్యుత్ ట్రాక్షన్ వ్యవస్థగా పెంపు చేసే ప్రతిపాదనను ఇప్పుడు రైల్వే మం త్రిత్వ శాఖ ఆమోదించింది. విద్యుత్ ట్రాక్షన్ వ్యవస్థను పునరాభివృద్ధి చేయడంలో ప్రధానంగా సర్క్యూట్ బ్రేకర్ల మార్పు, స్విచ్చింగ్ స్టేషన్లు మరియు ప్రస్తుత వ్యవస్థలో అదనపు కండక్టర్లను వ్యవస్థాపించడం ఉంటాయి. ఈ ప్రాజెక్టుల పరిధి ఎక్కువ భాగం తెలంగాణలో, కొద్దిమేరకు ఆంధ్రప్రదేశ్ అండ్ మహారాష్ట్ర రాష్ట్రాలలో విస్తరించి ఉంది. మేడ్చల్ ముద్ఖేడ్ విభాగం 225 రూట్ కిలోమీటర్ల దూరం మరియు మహబూబ్‌నగర్ ధోన్ విభాగం 184 రూట్ కిలోమీటర్ల విస్తారంతో దేశంలోని ఉత్తర మరియు దక్షిణ ప్రాంతాలను తెలంగాణ రాజధాని నగర ప్రాంతంతో అనుసంధానించే సింగిల్ లైన్ విభాగాలు. మన్మాడ్ ముద్ఖేడ్ ధోన్ విద్యుదీకరణ ప్రాజెక్టులో భాగంగా ఈ కీలకమైన విభాగాల విద్యుదీకరణ పూర్తయింది. ట్రాక్షన్‌లో మార్పు లేకుం డా ప్యా సింజర్, సరుకు రవాణా రైళ్ల సజావుగా నడపడానికి ఇది సహాయపడింది. రైల్వే మంత్రిత్వ శాఖ ఆగస్టు, 2023 లో ముద్ఖేడ్ మేడ్చల్ అండ్ మహబూబ్‌నగర్ ధోన్ సెక్షన్ల మధ్య డబ్లింగ్ పనులను ధోన్ బైపాస్‌లైన్‌తోపాటు మం జూరు చేసింది. పనులు ఇప్పటికే ప్రారంభమై వేగంగా కొనసాగు తున్నాయి. సికిందరాబాద్ మహబూబ నగర్ మధ్య సెక్షన్ డబ్లింగ్ పనులు విద్యుదీ కరణసహా విజయ వంతంగా పూర్తయ్యాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 2023 ఏప్రిల్‌లో జాతికి అంకితం చేశారు. ఇప్పుడు, మేడ్చల్ ముద్ఖేడ్, మహబూబ్ నగర్ డోన్ డబ్లింగ్ సెక్షన్ సామర్థ్యాన్ని బలోపేతం చేయడానికి మరియు మరిన్ని రైళ్లను నడప డానికి సహాయ పడుతుంది. మెరుగు పరచబడిన ఎలక్ట్రిక్ ట్రాక్షన్ సిస్టమ్ అధిక వోల్టేజ్‌తో విద్యుత్ సరఫరాను అందిస్తుంది. దీని ద్వారా అధిక వేగంతో ఎక్కువ సామర్థ్యంతో రైళ్లను నడపడానికి సహాయపడు తుంది. మెరుగైన వోల్టేజ్ నియంత్రణతో, వోల్టేజ్ హెచ్చుతగ్గులు ఉండవు, రైళ్లకు స్థిరమైన వోల్టేజ్‌ను సులభతరం చేస్తా యి. ఈ విద్యుత్ వ్యవస్థలో సర్క్యూట్ లోపాలను అధిగమించి నిరంతర విద్యుత్ ఆపరేషన్ కూడా అందిస్తుంది. ట్రాక్షన్ సబ్‌స్టేషన్ల అంతరాన్ని పెంచవచ్చు. తద్వారా అవసరమైన సబ్‌స్టేషన్ల సంఖ్య తక్కువగా ఉంటుంది. ఈ వ్యవస్థ ప్యాసింజర్, సరుకు రవాణా రైళ్ల రెండింటినీ మరింత సమర్థవంతంగా సజావుగా నడపడంలో సహాయ పడుతుంది.




మహబూబ్‌నగర్ రైల్వే స్టేషన్

# గిరిజన సంక్షేమ శాఖకు అత్యుత్తమ ప్రతిభా పురస్కారం

### సిఎం రేవంత్‌రెడ్డి అభినందనలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, అక్టోబరు23:** రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖకు అత్యుత్తమ ప్రతిభా పురస్కారం రాష్ట్రపతి ద్వారా పొందడాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అభినందించారు. భారత ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్వహించిన ఆది కర్మయోగి అభియాన్ జాతీయ సదస్సులో, తెలంగాణ రాష్ట్రం గిరిజన సంక్షేమంలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రంగా గుర్తింపు



పొందింది. భారత రాష్ట్రపతి చేత రాష్ట్ర ప్రతినిధులు జాతీయ అవార్డులు స్వీకరించారు. అడ్లూరి లక్ష్మణ్ (గిరిజన సాంఘిక సంక్షేమ మంత్రి), సంక్షేమ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, గిరిజన సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు విట్టా సర్వేశ్వర్ రెడ్డి, గిరిజన సాంస్కృతిక పరిశోధన శిక్షణ సంస్థ సంచాలకులు డా. వి. సముజ్వల, సహాయ సంచాలకులు పద్మ పి.వి. గురువారం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని కలిసి తమకు వచ్చిన పురస్కారాలను చూపి భారత గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ చేపడుతున్న పథకాలను అందిపుచ్చుకొని తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ సమర్థవంతంగా అమలుపరిచి గిరిజన సంక్షేమానికి ఇతోధికంగా కృషి చేసినట్లు వివరించారు. వివరాలు తెలుసుకొని ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను అభినందించారు. పిఎం-జన్మాన్ కార్యక్రమంలో తెలంగాణ దేశంలో టాప్ 3 రాష్ట్రాలలో ఒకటిగా నిలిచింది.

ధర్తీ ఆబా జంజాతి గ్రామీణ ఉత్కర్ష్ అభియాన్‌లో సమాజ భాగస్వామ్యంలో దేశంలో 6వ స్థానంలో నిలిచింది. ఆది కర్మయోగి అభియాన్ లో ఆదిలాబాద్, కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలు, ఐటీడీఏలు భద్రాచలం, ఉట్నూర్ జాతీయ స్థాయి అవార్డులు పొందాయి. ఉత్తమ శిక్షకులుగా పద్మ పివి, డాక్టర్ ఎ. కీర్తి, డాక్టర్ జి.నరేందర్ రెడ్డి గౌరవించబడ్డారు.

ఈ గుర్తింపులు తెలంగాణలో గిరిజన సంక్షేమ శాఖ, ఐటీడీఏలు, క్షేత్రస్థాయి సిబ్బంది చేసిన కృషికి నిదర్శనం. సమగ్ర గిరిజన అభివృద్ధి, ప్రజా భాగస్వామ్యం, అంతర్‌శాఖ సమన్వయంలో రాష్ట్రం ఆదర్శప్రాయంగా నిలుస్తోంది.

**దక్షిణ విద్యుత్ పంపిణీ కంపెనీ ఆఫ్ తెలంగాణ స్టేట్ లిమిటెడ్**
టెండర్ ప్రకటన నం : 05/2025-26 OF DEE/OP/హబ్సిగూడ
నమోదిత కాంట్రాక్టరుల నుండి టెండర్ నిమిత్తం సీల్ టెండర్‌లు కోరబడుతున్నవి. (1) SP.No.07/25-26 (SC) రామంతపూర్ సెక్షన్‌లో చెట్లు నరకడం మరియు కొమ్మల తొలగింపు (2) SP.No.08/25-26 (జనరల్) బోడుప్పల్ సెక్షన్‌లో తేనం.ల కొత్త కాలమ్ టైప్ ప్లింత్‌ల ఏర్పాటు. (3) SP.No.09/25-26 (జనరల్) హబ్సిగూడ సర్కిల్, హబ్సిగూడ డివిజన్‌లో ఉప్పల్ సబ్ డివిజన్ యొక్క సెక్షన్ రామంతపూర్‌లో కామాక్షిపురం 11KV వివిధలోకేషన్ల AB స్విచ్ PSCC ఇంటర్మీడియట్ పోల్స్, అపార్ట్‌మెంట్ DTRలు, అదనపు ఎర్తింగ్. పై టెండర్‌ల విక్రయం యొక్క చివరి తేది: 31.10.2025, 17.00గం. వరకు. తదుపరి సమాచారం డివిజనల్ ఇంజనీర్ /OP/హబ్సిగూడ యొక్క కార్యాలయం నుండి పొందవచ్చును.
సం/-. DEE/OP/హబ్సిగూడ.
DIPR.NO. 9624-PP/CL/ADVT/1/2025-26 తేది: 23.10.2025

వార్త

పువ్వు ఎంత అందంగా ఉన్నా పరిమళం లేకపోతే అది వ్యర్థమే. అలాగే క్రియాశూన్యమైన మాటలు వినడానికి ఎంత సొంపుగా ఉన్నా నిష్ప్రయోజనమే.

-మెకాలే

# ఏదీ 'అటవీ' భద్రత?

అటవీ రక్షణకు వేలాది కోట్లరూపాయలు వెచ్చిస్తున్నాం, అడవులను ధ్వంసం చేసే వారిని ఉక్కుపాదంతో అణచివేస్తామని అటు కేంద్రపాలకులు, ఇటు రాష్ట్రాల పాలకులు ఎన్ని హెచ్చరికలు చేసినా, మరెన్ని ప్రకటనలు చేసినా ఆశించిన ఫలితాలు లభించడం లేదు. అంతకంతకు అటవీ విధ్వంసం పెరిగి పోతున్నది. కొందరు అధికారుల అవినీతి, నిర్లక్ష్యం అన్ని టికంటే మించి రాజకీయ జోక్యంతో అటవీ రక్షణ కోసం ఏర్పాటు చేసుకున్న చట్టాలు నిరుపయోగం అవుతున్నాయి. అరణ్యాలను స్మగ్లర్లు వేటగాళ్లకు వదలి కొందరు అధికారులు జనారణ్యంలో ఉండడంతో పరిస్థితి అంత కంతకు దిగజారిపోతున్నది.తెలుగు రాష్ట్రాల్లో ఒకనాడు కాకులు దూరని కీకారణ్యాలుగా పేరు పొందిన నల్లమల, దండకారణ్యాలు సైతం మైదానాలుగా మారిపోతున్నాయి.మరొకపక్క ప్రభుత్వాలు కూడా అటవీ విధ్వంసానికి అభివృద్ధి పేరుతో పాల్పడుతున్నాయనే విమర్శలను కొట్టి వేయలేం. రోడ్లు, ప్రాజెక్టులు, గనుల తవ్వకం తదితర అవసరాల కోసం అడవులను నిర్దాక్షిణ్యంగా నరికివేస్తున్నారు. మరొకపక్క పెరుగుతున్న జన అవసరాలు కూడా ముఖ్యంగా వంటచెరుకుకు ప్రధాన ఆధారంగా అడవులే ఉంటున్నాయి. ప్రతిరోజూ భారత్‌లో మూడవందల ముప్పై ఎకరాలకుపైగా అడవులు అదృశ్యమైపోతున్నాయని గతంలో ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడించింది. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రాబోయే రెండు,మూడు దశాబ్దాల్లో ముఖ్యంగా గ్రామీణులు అడవులపై వంట చెరుకుకు ఆధారపడాల్సిన పరిస్థితులు పెరుగు తాయని నిపుణులే అభిప్రాయపడుతున్నారు. దీంతో అడవుల నరికివేత మరింత పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. ఈ అటవీ సంపద ఇలా అదృశ్యమైపోతుంటే వీటి ఆధారంగా శతాబ్దాల తరబడి జీవనం సాగిస్తున్న పెద్ద పులులు,చిరుత పులులు, దుప్పులు, అడవి పం దులు, కుందేళ్లు, అడవికోళ్లు ఇలా ఒక్కటేమిటి సమస్త వన్యప్రాణులు వేటగాళ్ల బారి నుంచి తప్పించుకోలేక కాల గర్భంలో కలిసిపోతున్నాయి. అడవుల విస్తీర్ణం తగ్గడం, స్మగ్లర్ల కార్యకలాపాలు పెరగడంతో ఈ వన్యప్రాణులు అక్కడ ఆహారం దొరకక జనారణ్యంలోకి చొచ్చుకు వస్తు న్నాయి. ఇటీవల అనేక ప్రాంతాల్లో గ్రామాల్లోకి పులులు, ఎలుగుబంట్లు, అడవిపందులు, ఏనుగులు, తదితర వన్యప్రాణులు ఎన్నో జనారణ్యంలోకి చొచ్చుకువచ్చి ఆహారం కోసం రైతుల పంటలపై పడుతున్నాయి. శ్రీకాకుళం తదితర ఉత్తరాంధ్ర జిల్లాల్లో రాయలసీమలోని చిత్తూరు ప్రాంతంలో అడవి ఏనుగుల గుంపులు చొచ్చుకువస్తున్నాయి. దీంతో ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి సాగు చేసుకున్న పంటలు నోటికి అందుతున్న దశలో వన్యప్రాణులు ధ్వంసంచేస్తున్నాయి. కొన్నిప్రాంతాల్లో రైతులపై కూడా దాడులు చేస్తున్నాయి. మొన్న తెలంగాణలో పులిదాడిలో అన్నదాత ఒకరు అసువులు బాశారు. ఇలాంటి సంఘటనలు తరుచుగా చోటు చేసుకుంటున్నాయి. దీంతో కొన్నిప్రాంతాల్లో క్రిమిసంహారక మందుల ప్రయోగంతోనో, కరెంటు తీగలుపెట్టి వన్యప్రాణుల ప్రాణాలు తీస్తున్నారు. ఇక రాయలసీమలోని కడప, చిత్తూరు, నెల్లూరు, తదితర జిల్లాల్లో ఎర్రచందనం కోసం స్మగ్లర్లు చేస్తున్న ఆగడాలకు అంతే లేకుండా పోతున్నది. పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసికాల్పులు జరుపుతున్నా ప్రాణాలు కూడా లెక్క చేయకుండా స్మగ్లింగ్ కొనసాగిస్తున్నారు. అత్యంత విలువైన ఈఅటవీ సంపద కేవలం నెల్లూరు, చిత్తూరు, కడప సరిహద్దుల్లోని వెలుగొండలు, శేషాచలం అడువుల్లో మాత్రమే దొరుకుతాయి. అందుకు కారణం ఏమిటో కొన్నివందల సంవత్స రాలుగా పరిశోధనలు చేసినా వృక్షశాస్త్రజ్ఞులు కనుగొన లేకపోయారు.గతంలో ఒకసారి బ్రిటిష్‌పాలకులు ఇంగ్లాండ్‌కు తీసుకువెళ్లి అక్కడ పెంచే ప్రయత్నంలో కూడా సఫలీకృతం కాలేదు.ఈ అరుదైన వృక్ష సంపదను కాపా డేందుకు 1973లో (కన్వెన్షన్ ఆన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఇన్ ఎన్‌డేంజర్డ్ స్పీసిస్)లోకి చేర్చారు. దాంతో ఎర్రచందనం ఎగుమతులపై నిషేధం అమలులోకి వచ్చింది. పరిమితిగా ఉన్న వృక్షాలను సంరక్షించుకునేందుకు వెసులుబాటు లభించింది. అయినా ఆనాటి నుంచి ఏదోఒక రూపంలో ఇది ముఖ్యంగా జపాన్‌లాంటి దేశాలకు ఎగుమతి అవుతూనేఉంది. సముద్ర మార్గం ద్వారా దేశసరిహద్దులు దాటించేందుకు ఎప్పటికప్పుడు కొత్త విధానాలు అనుసరిస్తూనే ఉన్నారు. రోడ్డు మార్గం ద్వారా కూడా ఈ అక్రమ రవాణా సాగుతూనే ఉంది. మొన్న ఢిల్లీలో దాదాపు ఎనిమిదికోట్ల విలువైన ఎర్రచందనం దుంగలను అధికారులు కనుగొన్నా రు. మూలాలు ఆంధ్రప్రదేశ్ నుంచే ఉన్నాయి. ఢిల్లీ, చండీగడ్‌లోని గోదాముల్లో దాచిన సరుకును సమయం చూసి నేపాల్‌కు తరలించి అక్కడి నుంచి చైనాకు చేరవేస్తున్నారు. మణిపూర్, మిజోరం రాష్ట్రాలు ఈ అక్రమ రవాణాకు అడ్డాగా మారిపోయాయి. అయితే ఈ అక్రమ రవాణాను ఆపేందుకు గతంలో భారీ ఎత్తున పోలీసు బలగాలను రంగంలోకి దించి భద్రతను కట్టుదిట్టం చేశారు. పోలీసులు జరిపిన కాల్పుల్లో ఆనాడు ఇరవైమందికిపైగా కూలీలు చనిపోయారు. స్మగ్లర్ల పదఘట్ట నలతో నల్లమల, శేషాచలం అడువులు నేటికీ అతలాకుత లం అవుతున్నాయి.దీంతో వన్యప్రాణులు తలదాచుకునేం దుకు స్థావరాలు లేకుండాపోతున్నాయి. ఇకపక్క అడువు లు తగ్గిపోతున్నాయి. మరొకపక్క విషప్రయోగాలతో వన్యప్రాణులను మట్టుబెట్టే కార్యక్రమం నిర్విఘ్నంగా జరుగుతున్నది. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. అడవులను, వాటి ఆధారంగా జీవనం సాగిస్తున్న వన్యప్రాణులను కాపాడేందుకు త్రికరణశుద్ధిగా అన్ని స్థాయిల్లో ప్రయత్నాలు జరగాలి.



మనం ఉన్నత లక్షణాలు కలిగి ఉంటే సరిపోదు. వాటిని నిలబెట్టుకోవడానికి తగిన సామర్థ్యం కూడా కలిగి ఉండాలి.

సెయింట్ థెరిస్సా



నేర్చుకున్నదాంట్లో ఒక గ్రాము ఆచరణలో పెట్టేందుకు పది గ్రాముల ఇంగిత జ్ఞానం అవసరం.

ఆల్బర్ట్ కామూ

# ప్రజావాక్కు



### రవాణా సంస్కరణల దిశగా తెలంగాణ

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకున్న చెక్‌పోస్టుల మూసివేత నిర్ణయం, అలాగే కేంద్రం సూచించిన జీఎస్టీ 2.0 తరువాతి రవాణా సంస్కరణల దిశగా తెలంగాణలో ఒక సాహసోపేతమైన అడుగుగా నిలిచింది.ఈనిర్ణయం రవాణారంగంలో పారదర్శకత, సమర్థతను పెంపొందించడమే కాకుండా అవినీతిని అరికట్టడంలో కీలక పాత్ర పోషించనుంది.ఇంతకాలం రోడ్డు రవాణా చెక్‌పోస్టులు వాణిజ్య రవాణాదారులకు ఇబ్బందికరంగా మారాయి. అనవసర ఆలస్యం, లంచాల వ్యవహారం, ఇంధన వ్యయం వంటి సమస్యలతో వ్యాపార కార్యకలాపాలు దెబ్బతిన్నాయి. ఆ చెక్‌పోస్టులను తొలగించడం ద్వారా ప్రభుత్వం వ్యాపార సౌలభ్యాన్ని పెంచుతూ, సమయ నష్టాన్ని తగ్గించగలదు.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### గురువులను గౌరవించండి

విద్యార్థులజీవితంలో గురువులు ఎంతోముఖ్యమైన స్థానాన్ని కలిగి ఉంటారు. వారు మనకు పాఠాలు నేర్పడమే కాకుండా, మంచి మనుషులుగా మారే మార్గాన్ని చూపిస్తారు. జీవిత విలువలనునేర్పిస్తారు. అందుకే విద్యార్థులు తమ గురువులను గౌరవించాలి,వారు చెప్పిన మాటలను ఆచరించాలి. గురువులను గౌరవించడం అంటే కేవలం నమస్కారంచేయడంకాదు.వారి బోధనలను గుండె చప్పుళ్లలోనిలుపుకోవడం, జీవితంలో ఆచరించడం కూడా. గురువులు చూపిన దారిలో నడిస్తేనే విద్యార్థులు విజయం సాధిస్తారు. గురువు ఆశీర్వాదం పొందిన విద్యార్థి ఎప్పుడూ ఉన్నత శిఖరాలను అధిరోహిస్తాడు.

- నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### పరిశోధకులను ప్రోత్సహించాలి

రాష్ట్రంలో ఉన్నపర్యాటక ప్రాంతాలను,కట్టడాలను, నిర్మాణాలను, త్రవ్వకాలను,పురావస్తుశాఖ ఆధ్వర్యంలో పరిశోధనలను మెరుగుపరచాలి. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల నుండి డాక్టరేట్ పట్టా పొందిన వారిచేత చారిత్రాత్మకమైన ప్రదేశాల ప్రాముఖ్యత గురించి ప్రజలకు తెలియజేయడం కోసం రచనల ద్వారా ఫోటోల ద్వారా సేకరించడానికి పరిశోధనలను జరిపించాలి.నేటి సమాజానికి చరిత్రత్మకమైన ప్రదేశాల గురించి తెలియజేయాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

### సిఎన్జి స్టేషన్ల సంఖ్యను పెంచాలి

నేటి ఆధునిక కాలంలో సిఎన్జి (కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్) వాహనాల సంఖ్య క్రమంగా పెరుగుతుంది. వివిధ కార్ల కంపెనీలు సిఎన్జి వాహనాలను మార్కెట్లోకి విడుదల చేస్తున్నాయి. దీంతోపాటు అనేకమంది సిఎన్జి కార్ల కొనుగోలు మీద మక్కువ చూపిస్తున్నారు. పెట్రోల్ డీజిల్‌తో పోలిస్తే ధర తక్కువగా వుంది. మైలేజీ రావడం జరుగుతుంది. కార్ల సంఖ్యకు అనుగుణంగా సిఎన్జి స్టేషన్లసంఖ్య తక్కువగా ఉండడంతో కార్ల వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా హనుమకొండ నగరంలో భీమారం వైపు ఒకటి నక్కలగుట ప్రాంతంలో మరొకటి కాజీపేటలో ఒకటి వున్నాయి. అదేవిధంగా హనుమకొండ నుంచి భూపాలపల్లి వెళ్లే దారిలో చెల్పూరు వద్ద మాత్రమే సిఎన్జి స్టేషన్ ఉంది కాబట్టి ఆయా పెట్రోల్ కంపెనీ యాజమాన్యాలు స్పందించి కార్ల వాహన దారుల అవసరార్థం సిఎన్జి స్టేషన్ల సంఖ్య పెంచాలి.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

### బదలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు 2025 జూన్ నెలలో బదిలీలు చేపట్టింది.బదలీ అయిన వారిని పాతస్కూల్లో 50శాతం ఉపాధ్యాయులు లేని కారణంగా పాఠశాలలకు తిరిగి డిప్యూటేషన్ ద్వారాచేరమని ప్రభుత్వం ఉత్తర్వులు జీఓ 22ఇచ్చింది. దీంతో ఉపాధ్యాయులు సర్దుబాటు కోసమేనని పాత పాఠశాలలోనే పని చేస్తున్నారు.వీరు బదలీ అయ్యి నాలుగునెలలు గడుస్తున్నా రిలీవ్ చేయలేదు. వీరిలో ఎనిమిది సంవత్సరాలకుపైగా పని చేసి తప్పనిసరిగా బదిలీ అయిన ఉపాధ్యాయులు, మారుమూల ప్రాంతాలలో ఇబ్బంది పడుతున్న మహిళా ఉపాధ్యాయులు, వయస్సు మళ్లిన ఉపాధ్యాయులు ఉన్నారు.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

### ట్రంప్ తిక్క నిర్ణయాలు

అమెరికా అవలంబిస్తున్న వైఖరి అలాగేఉన్నది. ఇందుకు రెండు కారణాలున్నాయి. ఉక్రెయిన్‌ను ఇజ్రాయెల్ చెప్పు చేతల్లో ఉండమని అంటున్నది మరోవైపు చైనా తో ఆపన్న హస్తము చాస్తున్నది. మరొకవైపు భారత్ వంటి నమ్మకస్తుడు అయిన మిత్రదేశాన్ని రష్యా నుండి చమురూ కొనుగోలు చేయకూడదు అని అంటుంది ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కానీ విషయం.

-భారత అవినాష్, జనగామ

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ప్రమాదంలో ఐక్యరాజ్యసమితి అస్తిత్వం

**ధనిక దేశాల ఆగడాలను నిలువరించలేక, అడకత్తెరలో పోకచెక్కలా నలిగిపోతూ, కొన్నిదేశాలు మౌనముద్ర వహిస్తూ, తటస్థంగా మనుగడ సాగిస్తున్నాయి. ఎంతో విస్తృతమైన యంత్రాంగం కలిగి ఉండి, ప్రపంచ శాంతిసాధన కోసం ఏర్పడిన అంతర్జాతీయ సంస్థ ఐక్యరాజ్య సమితి నిర్వీర్యమైపోయింది. ఐక్యరాజ్య సమితి యుద్ధాలను నివారించడంలో వైఫల్యం చెందిందని డోనాల్డ్ ట్రంప్ స్వయంగా ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలోనే తీవ్రమైన విమర్శ చేయడం జరిగింది. శాంతి స్థాపనలో ఘోర వైఫల్యం చెందిన ఐక్యరాజ్య సమితి మనుగడ ఇక ప్రశ్నార్థకమే. ఐ.రా.స మరో నానాజాతి సమితి (లీగ్ ఆఫ్ నేషన్స్)లా మిగిలిపోయే అవకాశముంది. యుద్ధాలను నివారించడానికి, ప్రపంచంలో శాంతిని స్థాపించడానికి ఇతర దేశాల కలిమిపై, బలిమిపై, ఆదేశాలపై ఆధారపడని శక్తివంతమైన మరో అంతర్జాతీయ వేదిక నిర్మించవలసిన అవసరం ఎంతైనా ఉంది.**



సుంకవల్లి సత్తిరాజు

ప్రపంచ యుద్ధాల వలన నెలకొంటున్న అశాంతిని రూపుమాపి, ప్రపంచంలో శాంతిని నెలకొల్పి, ప్రజల ప్రాణాలను కాపాడి వారిని భయం నుండి భద్రత వైపు నడిపించి, ప్రజల మధ్య సామరస్యాన్ని నెలకొల్పడానికి,1945 అక్టోబర్ 24వ తేదీన 51 సభ్యదేశాల చేరికతో ఐక్యరాజ్య సమితి అధికారికంగా ఆవిర్భవించింది. ఇంతింతై వటుడింతై... మాదిరిగా ఐక్యరాజ్య సమితిలో ప్రస్తుత సభ్య దేశాల సంఖ్య 193కి పెరిగింది. మొదటి మహా సంగ్రామంలో సుమారు 40 మిలియన్ల మంది ప్రజలు, సైనికులు మృత్యువాత పడ్డారు. 1939-45 సంవత్సరాల మధ్య ఆరు సంవత్సరాల పాటు అక్షరాజ్యాలు, మిత్ర రాజ్యాల మధ్య సుదీర్ఘంగా కొనసాగిన రెండవ మహా ప్రపంచ సంగ్రామం చరిత్రలో భయంకరమైన మారణహోమానికి సజీవ సాక్ష్యంగా నిలిచింది. సైనికులు ప్రజలతో సహా సుమారు 70మిలియన్ల మందికిపైగా ఈ యుద్ధంలో మరణించినట్టు గణాంకాలు సూచిస్తున్నాయి. ఈ మహా యుద్ధ ప్రళయాన్ని నిలువరించడంలో అప్పటి నానాజాతి సమితి (లీగ్ ఆఫ్ నేషన్స్) ఘోరమైన వైఫల్యాన్ని మూటగట్టుకుంది. లీగ్ ఆఫ్ నేషన్స్‌కు ప్రత్యామ్నాయ అంతర్జాతీయ వేదికగా ఐక్యరాజ్య సమితి ఆవిర్భవించింది. అయితే ఐక్యరాజ్య సమితి కూడా లీగ్ ఆఫ్ నేషన్స్ దారిలోనే పయనిస్తూ, తన మనుగడను కోల్పోయి,అదృశ్యమయ్యే ప్రమాదం పొంచి ఉంది. ప్రపంచ జనాభా 8.2 బిలియన్లకు చేరింది. కొన్ని దేశాలుజనాభా సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతుంటే, మరికొన్ని దేశాల్లో జన సంఖ్య తగ్గి, యువతరం లేక అనేక ఇబ్బందులు పడుతున్నాయి. కొన్ని దేశాలు ఆర్థిక మందగమనంతో ప్రజల అవసరాలు తీర్చలేక సతమతమవుతున్నాయి. కోవిడ్ సంక్షోభం వలన ఆర్థికంగా అనేక దేశాలు అస్తవ్యస్త పరిస్థితులను చవిచూసాయి.కోవిడ్‌తర్వాత రష్యా,ఉక్రెయిన్ యుద్ధం ఎప్పటికి ముగుస్తుందో తెలియదు. అలాస్కాలో ట్రంప్, పుతిన్‌ల మధ్య జరిగిన శాంతి చర్చలు అసంపూర్తిగా ముగియడంతో మరో దఫా చర్చలు బుడాపెస్ట్‌లో జరగబోతున్నాయి. ఉక్రెయిన్ డొనెట్స్క్ ప్రాంతాన్ని వదిలేస్తే, యుద్ధాన్ని ఆపేస్తానని రష్యా అధ్యక్షుడు పుతిన్ షరతు పెట్టడం జరిగింది. ఇప్పటికే డొనెట్స్క్ లోని 75 శాతం భూభాగం రష్యా అధీనంలో ఉంది. తన షరతును ఉక్రెయిన్ అంగీకరిస్తే, తన అధీనంలోని కొన్ని భూభాగాలను ఉక్రెయిన్‌కు అప్పగిస్తానని పుతిన్ ట్రంప్‌తో జరిపినటెలిఫోన్ సంభాషణ సమయంలో పేర్కొనడం జరిగింది.పుతిన్ షరతును జెలెన్‌స్కీ తిరస్కరించినట్టు, ట్రంప్ మౌనం వహించినట్టు వార్తా కథనాలు వెలువడ్డాయి. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో ట్రంప్ పుతిన్‌ల మధ్య జరగబోయే ముఖాముఖి చర్చలు ఎలాంటి ఫలితాలనిస్తాయో ఊహించడం కష్టం. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న రష్యా,ఉక్రెయిన్ యుద్ధం వలన అనేక విపత్కర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. రష్యా వద్ద చమురు దిగుమతి చేసుకుంటున్న కారణంగా భారత్‌పై ట్రంప్ ట్రేడ్ వార్, వీసా నిబంధలు, నిర్భంధాలు కొనసాగిస్తున్నారు. చైనా, అమెరికాల మధ్య టారిఫ్‌ల గోల పతాక స్థాయికి చేరింది. ఏడు యుద్ధాలను ఆపానంటున్న ట్రంప్‌కు శాంతిబహుమతి దక్కలేదు. ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య శాంతియుత వాతావరణం నెలకొన్నా, ఈ దేశాల మధ్య ఎప్పుడైనా అగ్గి రాజుకునే అవకాశం లేదు. హమాస్ లక్ష్యంగా గాజాలో కొనసాగుతున్న రక్తపాతానికి స్వస్తిచెప్పడానికి ట్రంప్ మధ్యవర్తిత్వంతో ఇజ్రాయిల్ అంగీకారం తెలపడం ముదావహం. భారత్ చేతిలో చావుదెబ్బ తిన్న పాక్ తన వక్రబుద్ధి విడనాడడం లేదు. భారత్‌ను




ఏదో చేయాలనే పైశాచిక ధోరణితో పాక్ నేల విడిచి సాము చేస్తున్నది. పాకిస్థాన్‌లోని బలూచిస్తాన్, సింధ్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతాలు భగ్గమంటున్నా యి. వేరు కుంపటి పెట్టుకోవాలని ప్రయత్నిస్తున్నాయి. పులిమీద పుట్రలా అఫ్ఘానిస్థాన్ పాక్‌కు ముచ్చెమటలు పట్టిస్తున్నది. పాక్‌కుఇస్లామిక్ దేశాలు కూడా సంఘీభావం తెలపడం లేదు. అఫ్ఘానిస్థాన్ దాడులతో పాక్ భీతిల్లుతున్నది. స్వంత ఇంటిని చక్కదిద్దుకోలేని పాక్ అమెరికా చెంత పదాక్రాంతమయింది. నేపాల్‌లో ఇటీవల చోటుచేసుకున్న జన్‌జడ్ ఉద్యమం ప్రపంచదేశాలకు ఒక హెచ్చరిక వంటిది. బంగ్లాదేశ్‌లో అరాచక పరిస్థితులు నెలకొన్నాయి. ప్రపంచంలో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. ఈజిప్టు ఇథియోపియా, థాయ్‌లాండ్‌కంబోడియా, భారత్ పాక్, ఇజ్రాయిల్ ఇరాన్, ఇజ్రాయిల్ పాలస్తీనా, రువాండా కాంగో, అజర్ బైజాన్ ఆర్మేనియా తదితర యుద్ధాలను తానే ఆపానంటూ ట్రంప్ పదే పదే వల్లె వేస్తున్నా, ఆయా దేశాల మధ్య కుదిరిన శాంతి ఒప్పందాలు కేవలం తాత్కాలికమే. ప్రస్తుతం కాల్పుల విరమణ పేరుతోనే,ట్రంప్ బెదిరింపుల వలనో వివిధ దేశాల మధ్య సంఘర్షణలు తాత్కాలికంగానే సర్దుమణిగాయి. భవిష్యత్తులో ఏం జరుగుతుందో ఊహించలేం. ప్రపంచంలో అశాంతి రాజ్యమేలుతున్నది. ప్రపంచంలోని పలుదేశాల మధ్య ఆధిపత్య భావజాలంతో,ఇతర దేశాల భూభాగాలను, సహజ సంపదను కబళించాలనే దుగ్ధతో,అత్యాశతో యుద్ధాలు జరుగుతున్నాయి. భారత్ లాంటి దేశాలను ఆర్థికంగా ఎదగకుండా చేయడానికి అగ్రదేశాలు విశ్వప్రయత్నం చేస్తున్నాయి. పాక్ లాంటి దేశాలు ఆర్థికంగా చితికిపోయినా ఉగ్రవాదులకు స్వర్గధామంగా నిలుస్తున్నాయి.మయన్మార్, వెనిజులా వంటి దేశాల్లో ప్రజలకు స్వేచ్ఛలేదు. కొన్ని దేశాలు నియంతృత్వపు పోకడలు కొనసాగిస్తున్నాయి.అగ్రదేశాల పడగ నీడలో కొన్ని దేశాలు మొద్దునిద్దుర పోతుంటే, మరికొన్నిదేశాలు ఐ.ఎం.ఎఫ్, వరల్డ్ బ్యాంకు వంటి ఆర్థిక సంస్థల సహాయంతో తమతమ దేశాల ఆర్థిక అవసరాలను తీర్చడంలో తాత్కాలికంగా నెట్టుకొస్తున్నాయి. వీటో అధికార దర్పంతో అగ్రరాజ్యాలు చెలరేగిపోతున్నాయి. భద్రతామండలిలో భారత దేశానికి శాశ్వత సభ్యత్వం అందని ద్రాక్షలా మారింది. ప్రపంచ శాంతిని కాపాడడంలోను,యుద్ధాలను నివారించడంలోను ఐక్యరాజ్య సమితి ఘోరంగా వైఫల్యం చెందింది. ఐక్యరాజ్య సమితి ఒక అవశేష అవయంగా, ఆరో వేలిలా రూపాంతరం చెందింది. ఏ లక్ష్య సాధన కోసం ఐక్యరాజ్య సమితి అవతరించిందో, ఆ లక్ష్యాల సాధనలో విఫలం కావడం దురదృష్టకరం. పేద దేశాల పక్షాన, యుద్ధపీడిత దేశాల పక్షాన నిలబడవలసిన ఐక్యరాజ్య సమితి కేవలం ధనిక దేశాలకువంత పాడే పరిస్థితి తలెత్తడం సముచితం కాదు.ఏడు దశాబ్దాలకు పైగా భారత్ పొరుగునున్న పాక్ ప్రేరిత ఉగ్రవాద చర్యలతో విసుగెత్తిపోతుంటే, ఇప్పటి వరకు ఐ. రా. స ఒరగబెట్టిందేమీ లేదు.అదే అగ్రదేశాలు ఇతర దేశాలపై దాడి చేస్తుంటే, ఆ దేశాల ఆదేశాలకు,వారి అడుగులకు మడుగులొత్తడం విచిత్రం. గాజాలో రక్తపాతం ఐక్యరాజ్య సమితికి కనిపించ లేదా? బలూచిస్తాన్, సింధ్, పి.ఓ.కె ప్రజలు పాక్ నుండి స్వేచ్ఛ కోసం తపించడం ఐ.రా.స దృష్టికి రాలేదా? ఉక్రెయిన్ రష్యా యుద్ధంలో అమాయక ప్రజలు చనిపోతుంటే, ఆ దృశ్యం ఐ.రా.స కంటికి కనిపించలేదా? అన్ని దేశాల ప్రజలు యుద్ధాలను నిరసిస్తున్నారు. తినడానికి తిండిలేక, ఉపాధి అవకాశాలు లేక, తీవ్రమైన ఆర్థిక అంతరాల మధ్య అవినీతి, దరిద్రం వంటి అస్తవ్యస్త పరిస్థితుల్లో జీవిస్తూ, ఆకలి కేకలతో అలమటిస్తున్న సామాన్య ప్రజల గోడు పై గొడ్డలి పోటులా యుద్ధాలు పరిణమించాయి. ధనిక దేశాల ఆగడాలను నిలువరించలేక, అడకత్తెరలో పోకచెక్కలా నలిగిపోతూ, కొన్నిదేశాలు మౌనముద్ర వహిస్తూ,తటస్థంగా మనుగడ సాగిస్తున్నాయి. ఎంతో విస్తృతమైన యంత్రాంగం కలిగి ఉండి, ప్రపంచ శాంతిసాధన కోసం ఏర్పడిన అంతర్జాతీయ సంస్థ ఐక్యరాజ్య సమితి నిర్వీర్యమైపోయింది. ఐక్యరాజ్య సమితి యుద్ధాలను నివారించడంలో వైఫల్యం చెందిందని డోనాల్డ్ ట్రంప్ స్వయంగా ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలోనే తీవ్రమైన విమర్శ చేయడం జరిగింది. శాంతి స్థాపనలో ఘోర వైఫల్యం చెందిన ఐక్యరాజ్య సమితి మనుగడ ఇక ప్రశ్నార్థకమే. ఐ.రా.స మరో నానా జాతి సమితి (లీగ్ ఆఫ్ నేషన్స్)లా మిగిలిపోయే అవకాశముంది. యుద్ధాలను నివారించడానికి, ప్రపంచంలో శాంతిని స్థాపించడానికి ఇతర దేశాల కలిమిపై, బలిమిపై, ఆదేశాలపై ఆధారపడని శక్తివంతమైన మరో అంతర్జాతీయ వేదిక నిర్మించవలసిన అవసరం ఎంతైనా ఉంది. •

# యువత ఆత్మహత్యలను అరికట్టలేమా?

మేకిరి దామోదర్

మన దేశంలో సంవత్సరానికోసారి ఆత్మహత్యల సంఖ్య ఆందోళనకరంగా పెరుగుతోంది. సాగు రంగంలో సంక్షోభం, కుటుంబ కలహాలు, నిరుద్యోగం, ఉపాధి అవకాశాల లేమి వంటి కారణాలతో రైతులు,గృహిణులు, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో ప్రాణాలు తీసుకుంటున్నారు.ఇప్పుడు విద్యార్థుల వరకూ ఈ విషాద గాథ విస్తరించింది. 2019లో దేశవ్యాప్తంగా 1,39,123 ఆత్మహత్యలు నమోదయ్యాయి. 2023 నాటికి ఈ సంఖ్య 1,71,418కి పెరిగింది. వీటిలో పెద్దవాటా రైతులకూ, విద్యార్థులకూ చెందింది. ముఖ్యంగా మార్కులు, ర్యాంకుల ఒత్తిడికి తాళలేక, పరీక్షల్లో వైఫల్యం భయంతో అనేకమంది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. 2017లో దేశవ్యాప్తంగా 1.29 లక్షల మందితమ ప్రాణాలను తామే తీసుకుంటే, 2023లో ఈ సంఖ్య 1.71 లక్షలకు చేరింది.విద్యార్థుల ఆత్మహత్యలు 2017లో9,905 ఉండగా 2023లో 13,892కి పెరిగాయి. ఇవి పోలీసుల ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఎన్‌సీఆర్బీ సేకరించిన గణాంకాలు మాత్రమే. వెలుగులోకి రాని సంఘటనలను పరిగణిస్తే ఈ సంఖ్య మరింతగా ఉందనే అంచనా నిపుణులు చెబుతున్నారు. పిల్లల ఇష్టాలు, సామర్థ్యాలను పక్కన పెట్టి పెద్దలు బలవంతంగా కోర్సులు ఎంచి పెడుతున్నారు. ఆటవిడుపుకి అవకాశం లేకుండా బడి, కోచింగ్ సెంటర్ అనే బండ బాధలతో పిల్లల బాల్యం మసకబారుతోంది. అందరి తెలివితేటలను ఒకే త్రాసుపల్లెలో కొలిచే అశాస్త్రీయ పరీక్షా విధానం యువత మనసును విసిగిస్తోంది. ఎన్‌సీఆర్బీ తాజా నివేదిక ప్రకారం, 2023లో దేశవ్యాప్తంగా ఆత్మహత్యలకు పాల్పడిన విద్యార్థులు 13,892 మంది. వీరిలో 7,300 మంది బాలురు, 6,559మంది బాలికలు,ముగ్గురు ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. ఇది రైతు, రైతు కూలీల ఆత్మహత్యల కంటే



28.79 అధికం. ఈ మరణాల అధిక భాగం మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో చోటుచేసుకున్నాయి. 2014తో పోలిస్తే 2023 నాటికి విద్యార్థుల ఆత్మహత్యలు 72 శాతం పెరిగాయి.తెలంగాణలో 4,732, ఆంధ్రప్రదేశ్‌లో 4,188 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ఇది "చదువుతారా, చస్తారా?" అనే భయభ్రాంత వాతావరణం సృష్టిస్తున్న మన విద్యా వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనం. ర్యాగింగ్, కులవివక్ష, ఉపాధి లేమి, మత్తు పదార్థాల వినియోగం కూడా విద్యార్థులను మానసికంగా కుంగదీస్తున్నాయి. ఈ సమస్యలు ఎదుర్కోలేక చాలామంది యువత ఆత్మహత్యల దారిని ఎంచుకుంటున్నారు. విద్య అంటే కేవలం పాఠాలు కాదు. స్వతంత్రంగా ఆలోచించే శక్తి, సరికొత్త మార్గాలు కనుగొనగల ధైర్యం, జీవిత ఆటుపోట్లను ఎదుర్కొనే సహనం నేర్పే ప్రక్రియ అది. కానీ మన వ్యవస్థలో ఈ అంశాలన్నీ విస్మరించబడ్డాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల ప్రకారం, ప్రతి లక్ష జనాభాకు కనీసం ముగ్గురు సైక్రియాట్రిస్టులు అవసరం. కానీ మన దేశంలో కేవలం 0.75 మంది మాత్రమే ఉన్నారు. మానసిక వైద్యుల కొరతను తగ్గించేందుకు వ్యవస్థాగత చర్యలు తీసుకోవడం అత్యవసరం. ఇటీవల సుప్రీంకోర్టు విద్యాసంస్థల్లో మానసికఆరోగ్య సాయం, కౌన్సెలింగ్ వ్యవస్థ తప్పనిసరి చేయాలని సూచించింది. ఈ మార్గదర్శకాలు కఠినంగా అమలైతేనే విద్యార్థుల ప్రాణాలు కాపాడగలం. ప్రభుత్వాలు, విద్యాసంస్థలు, తల్లి దండ్రులు, సమాజం -అందరూ కలసి ఈ సమస్యను ఎదుర్కొనాలి. మనకెందుకులే?" అనే నిర్లక్ష్యపు ధోరణి నుంచి బయటపడి మన సమాజం, మన బాధ్యత అనే చైతన్యం అవసరం. యువత మన దేశ భవిష్యత్తు. వారిని రక్షించడం,ప్రోత్సహించడం మన సమిష్టి ధర్మం. మానసిక ప్రశాంతత కలిగిన మనిషి చీకట్లలో కూడా దారి కనుగొంటాడు. అలాంటి ధైర్యం, స్థిరత్వం కలిగిన తరం కోసం కుటుంబాలు, పాఠశాలలు, ప్రభుత్వాలు కలసి కృషి చేయాలి. •

# 'జెండర్ స్టడీస్' విద్యార్థులకు ఉపాధి కల్పించాలి

సోరుపాక అనిల్ కుమార్

మహిళల భద్రత అనే అంశం ఈ రోజుల్లో భారత సమాజంలో అత్యంత ప్రాధాన్యం పొందిన చర్చాంశంగా మారింది. ప్రతిరోజూ వార్తలలో కనబడుతున్న లైంగిక వేధింపులు, గృహ హింస, మానసిక బాధలు ఇవి. మహిళల భద్రత కేవలం చట్టపరమైన అంశం కాకుండా, మానసిక, సామాజిక, సాంస్కృతిక సమస్య కూడా అని స్పష్టంగా తెలియజేస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాలు, ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం, మహిళల రక్షణ కోసం ప్రత్యేకంగా ఉమెన్ సేఫ్టీ వింగ్, షీ టీమ్స్, భారోసా సెంటర్స్ వంటి విభాగాలను ఏర్పాటు చేసి, మహిళలకు న్యాయం చేయడంలో విశేష పాత్ర పోషిస్తున్నాయి. అయితే ఈ విభాగాల్లో అత్యంత ముఖ్యమైన స్థానం పొందిన కౌన్సిలర్ పోస్టుల విషయంలో ఒక పెద్ద లోపం ఇప్పటికీ కొనసాగుతోంది. ఆ లోపం ఏమిటంటే జెండర్ స్టడీస్ పూర్తి చేసిన విద్యార్థులను ఇప్పటికీ అర్హులుగా పరిగణించకపోవడం. జెండర్ స్టడీస్ అనే విద్యా కోర్సు ప్రస్తుతం భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న శాస్త్రం. ఈ కోర్సు చదివే విద్యార్థులు కేవలం లింగ సమానత్వం గురించి సిద్ధాంతాత్మక పరిజ్ఞానం మాత్రమే కాకుండా, మహిళలపై హింస, లైంగిక వేధింపులు, ట్రాఫికింగ్, మానసిక ఆందోళనలు వంటి సమస్యలను లోతుగా అధ్యయనం చేస్తారు. వారు లింగ సున్నిత దృక్పథంను అభివృద్ధి చేసుకుంటారు, హ్యూమన్ రైట్స్ సోషల్ వర్క్ పద్ధతులపై సమగ్ర అవగాహన పొందుతారు.ఇలాంటి సమగ్ర శిక్షణ పొందిన వారు ఉమెన్ సేఫ్టీ వింగ్‌లో కౌన్సిలర్‌గా పనిచేస్తే, బాధిత మహిళలతో మరింత సున్నితంగా, మానవీయంగా వ్యవహరించగలరు. బాధితురాలి మానసిక స్థితి అర్థం చేసుకోవడం, ఆమె భయాన్ని తగ్గించడం, చట్టపరమైన మార్గదర్శనం ఇవ్వడం ఇవన్నీ కౌన్సిలర్ బాధ్యతలు. ఈ పనిలో భావోద్వేగపరమైన సహనం, జెండర్ అవగాహన, మానసిక ధృఢత అవసరం. ఇవన్నీ జెండర్ స్టడీస్ విద్యార్థుల శిక్షణలో ప్రధాన భాగంగా ఉంటాయి. అయితే ప్రస్తుత నియామక విధానాలు మాత్రం ఇంకా పాత విధానాలకే పరిమితమై ఉన్నాయి. కౌన్సిలర్ పోస్టులకు సాధారణంగా సైకాలజీ లేదా సోషల్ వర్క్ చేసినవారినే ఎంపిక చేస్తున్నారు. కానీ జెండర్ స్టడీస్ కూడా ఈ రెండింటిని సమ్మిళితంగా కలిగిన ఆధునిక విద్యా రంగం. సైకాలజీ మానసిక ఆరోగ్యంపై



దృష్టి పెడితే, సోషల్ వర్క్ సమాజంలోని వ్యక్తిగత సమస్యల పరిష్కారాన్ని సూచిస్తుంది. కానీ జెండర్ స్టడీస్ ఈ రెండింటిని మించి, లింగ అసమానతల మూలాలను అర్థం చేసుకుని వాటిని సామాజిక మార్పు ద్వారా పరిష్కరించే దిశగా దృష్టి సారిస్తుంది. తెలంగాణలో గతంలో కాకతీయ యూనివర్సిటీ, ప్రస్తుతం హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీలు ఎం ఏ జెండర్ స్టడీస్ కోర్సును నాణ్యతతో బోధిస్తున్నాయి. ఈ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు ప్రస్తుతం ఉద్యోగ రహితులుగా ఉన్నారు. వారు ప్రభుత్వ ప్రాజెక్టులు, మహిళా కమిషన్‌లు, ఉమెన్ సేఫ్టీ వింగ్‌లలో పని చేసే అవకాశం కోరుతున్నారు. కానీ నియామకాలలో కోర్సు పేరు లేకపోవడం వల్ల వారు అర్హత కోల్పోతున్నారు. ఇది కేవలం ఉద్యోగ రహిత సమస్య కాదు. ఇది విద్యా సమానత్వానికి విరుద్ధమైన అంశం.ప్రభుత్వం ఈ అంశాన్ని గమనించి, ఉమెన్ సేఫ్టీ వింగ్, షీ టీమ్స్, 181 వుమెన్ హెల్ప్‌లైన్ వంటి విభాగాల్లో కౌన్సిలర్ పోస్టులకు జెండర్ స్టడీస్ విద్యార్థులను కూడా అర్హులుగా గుర్తించాలి. వారు ఫీల్డ్ ట్రైనింగ్ పొందినవారు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన అనుభవం ఉన్నవారు. ఇటువంటి వ్యక్తులు బాధితురాళ్లతో మాట్లాడినప్పుడు వారు కేవలం సలహాదారులుగా కాకుండా, ఒక మానవీయ ఆధారంగా నిలుస్తారు. ఇక ఈ మార్పు కేవలం ఉద్యోగ అవకాశాల పరిమితిలోనే ఉండదు. జెండర్ స్టడీస్ విద్యార్థులు వ్యవస్థలో చేరడం ద్వారా పోలీస్ వ్యవస్థలోనే జెండర్ సెన్సిటివిటీ పెరుగుతుంది. మహిళా భద్రతా విధానాలు మరింత మానవీయంగా మారతాయి. చట్టపరమైన వ్యవహారాల్లో కూడా సానుభూతి ప్రధాన పాత్ర పోషిస్తుంది. ప్రస్తుతం ఉన్న ప్రపంచంలో మహిళా భద్రత అంటే కేవలం రక్షణ చర్యలు కాదు. అది మానసిక, సామాజిక, భావోద్వేగ స్థిరత్వాన్ని పునరుద్ధరించే ప్రక్రియ. ఈ ప్రక్రియలో జెండర్ స్టడీస్ విద్యార్థులు ముందుండాలి. వారు మహిళా హక్కుల ఉద్యమానికి శాస్త్రీయ దృష్టికోణం తీసుకురాగలరు. కాబట్టి, ప్రభుత్వం ఈ కోర్సు విద్యార్థులను కూడా ఉమెన్ సేఫ్టీ వింగ్ కౌన్సిలర్ పోస్టులకు అర్హులుగా గుర్తించి, ప్రత్యేక నోటిఫికేషన్లు ఇవ్వడం అవసరం. ఇది కేవలం విద్యార్థుల భవిష్యత్తు పరిరక్షణ మాత్రమే కాదు మహిళా భద్రతా వ్యవస్థను మరింత సున్నితమైన, సమర్థవంతమైన, మానవీయ దిశగా నడిపించే ఒక ప్రగతిశీల అడుగు అవుతుంది. అంతేకాకుండా జెండర్ స్టడీస్ పూర్తి చేసిన విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించినట్లు అవుతుంది. కొంతవరకు నిరుద్యోగ సమస్య కూడా తీరుతుంది. ప్రభుత్వం వెంటనే జెండర్ స్టడీస్ పూర్తి చేసిన విద్యార్థులకు అవకాశం కల్పించాలి. •



## మహాఘట్‌బంధన్ సిఎం

# అభ్యర్థిగా తేజస్వి యాదవ్

- ఉప ముఖ్యమంత్రిగా ముఖేశ్ సహాని
- పేర్లు ప్రకటించిన కాంగ్రెస్ నేత అశోక్ గెహ్లాట్

**పాట్నా, అక్టోబరు 23:** బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు విపక్ష కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆర్‌జెడి అగ్రనేత తేజస్వి యాదవ్‌ను మహాఘట్‌బంధన్ ప్రకటించింది. అలాగే ఉపముఖ్యమంత్రి అభ్యర్థిగా కూటమికి చెందిన వికాస్ శీల్ ఇన్సాన్ పార్టీ(విఎస్‌పి) అధినేత ముఖేశ్ సహాని పేరును వెల్లడించింది. గురువారం పట్నాలో నిర్వహించిన సమావేశంలో మహాఘట్‌బంధన్ పార్టీల నేతలు హాజరయ్యారు. కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిపై ఏకాభిప్రాయానికి వచ్చి తేజస్వి పేరును ఖరారు చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ సీనియర్ నేత అశోక్ గెహ్లాట్ ప్రకటించారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, తమతో పాటు ఉన్న నేతలంతా కలిసి ఈ నిర్ణయం తీసుకున్నట్లు అశోక్ గెహ్లాట్ ప్రకటించారు. అనంతరం తేజస్వి యాదవ్ మాట్లాడుతూ... 'ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కాదు, బీహార్ అభివృద్ధి కోసం చేతులు కలిపాం. అవినీతి, నేరం అనే ఎన్ డీఏ డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని తరిమికొట్టడానికి కలిసి పనిచేస్తాం. తమకు బీహార్ ప్రజలు 20 నెలలు అవకాశమిస్తే, 20 నెలల్లోనే 20 సంవత్సరాలలో చేయని పనిని పూర్తి చేస్తాం' స్పష్టం చేశారు. ప్రస్తుతం తేజస్వి యాదవ్ బీహార్ ప్రతిపక్ష నేతగా ఉన్నారు. గతంలో ఉపముఖ్యమమంత్రిగా పనిచేశారు. మహాఘట్‌బంధన్‌లో విభేదాల నేపథ్యంలో కొన్ని స్థానాల్లో ఆర్‌జెడి, కాంగ్రెస్ పరస్పరం పోటీ చేస్తున్నాయి. కాంగ్రెస్ 61 స్థానాల్లో పోటీ చేయగా, ఆర్‌జెడి 143 మంది అభ్యర్థులను ప్రకటించింది. ఈ పరిణామంతో కూటమిలో చీలిక వచ్చిందనే వార్తలకు బలం చేకూర్చినట్లు అయ్యింది. ఈ క్రమంలో ఇరు పక్షాలు సమావేశమై తేజస్వి యాదవ్ పేరు ఖరారు చేశాయి.

# ఆసియాన్ సదస్సుకు వెళ్లని ప్రధాని

## వర్చువల్‌గా పాల్గొంటా: మోడీ

## ట్రంప్, మోడీ భేటీ లేనట్లే ..

## భారత్ ప్రతినిధిగా హాజరుకానున్న జైశంకర్



**న్యూఢిల్లీ, అక్టోబరు 23:** కౌలాలంపూర్‌లో ఈ నెల 26 నుంచి జరుగనున్న 22వ ఆసియాన్ శిఖరాగ్ర సదస్సుకు తాను వెళ్లడం లేదు. వర్చువల్‌గా హాజరవుతున్నట్లు ప్రధాని మోడీ స్వయంగా ప్రకటించారు. ఆసియాన్- భారత్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా బలోపేతం చేయడానికి ఎదురుచూస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఈ సదస్సు నేపథ్యంలో మలేషియాతోపాటూ కంబోడియాలో కూడా ప్రధాని పర్యటించాలని తొలుత భావించారు. అయితే, తాజాగా ఆయన ఈ సదస్సుకు వెళ్లకపోవడంతో.. కంబోడియా పర్యటన కూడా వాయిదా పడింది. ఈ సమ్మిట్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహా అనేక దేశాల నాయకులు హాజరుకానున్నారు. ప్రధాని మోడీ గైర్హాజరు నేపథ్యంలో ట్రంప్ - మోడీ భేటీ ఈసారి కూడా లేనట్లే. ఈ ఆసియాన్‌లో మలేసియా, ఫిలిప్పీన్స్, సింగపూర్, థాయ్‌లాండ్, వియత్నాం, మయన్మార్ వంటి 10 దేశాలు సభ్యదేశాలుగా ఉన్నాయి. ప్రధాని మోడీ తరఫున విదేశాంగ మంత్రి జైశంకర్ మలేసియా వెళ్తారని, ఆసియాన్ శిఖరాగ్ర సమావేశాల్లో భారత్ తరఫున జైశంకర్ ప్రాతినిధ్యం వహిస్తారని ఈ మేరకు మలేసియాకు న్యూఢిల్లీ సమాచారం ఇచ్చింది. తాజాగా మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో ఫోన్‌లో ప్రధాని మోడీ సంభాషించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు. "నా ప్రియమైన స్నేహితుడు మలేసియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీంతో హృదయపూర్వక సంభాషణ జరిగింది. మలేసియా ఆసియాన్ అధ్యక్షత వహించినందుకు ఆయనకు అభినందనలు.. ఆసియాన్ - భారత్ శిఖరాగ్ర సమావేశంలో వర్చువల్‌గా పాల్గొనడానికి, ఆసియాన్- భారత్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా బలోపేతం చేయడానికి ఎదురుచూస్తున్నాను" అని ప్రధాని మోడీ ట్వీట్ చేశారు. ఇక ఆసియాన్ శిఖరాగ్ర సదస్సుకు ప్రధాని మోడీ వెళ్లకపోవడాన్ని కాంగ్రెస్ తప్పుపట్టింది. ఆ సదస్సుకు ట్రంప్ రావడంతోనే మోడీ వెళ్లడం లేదని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ విమర్శలు గుప్పించారు. ట్రంప్ నుంచి తప్పించుకునేందుకే ఈ సమావేశానికి వెళ్లడం లేదంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ మేరకు జైరాం రమేష్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డిఏ అభ్యర్థుల తరఫున ప్రధానమంత్రి నరేంద్రమోడీ శుక్రవారం నుంచి ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి, భారతరత్న కర్పూరి ఠాకూర్ స్వస్థలం సమస్తిపూర్ నుంచే మోడీ ఎన్నికల శంఖారావం పూరించనున్నారు. సమస్తిపూర్‌లో ప్రధాని మోడీ తొలుత కర్పూరి ఠాకూర్‌కు నివాళి అర్పించి, అనంతరం సమస్తిపూర్, బెగుసరాయ్‌లలో ఎన్నికల ర్యాలీలు చేపట్టనున్నారని బిజెపి బీహార్ రాష్ట్ర అధ్యక్షుడు దిలీప్ జైస్వాల్ వెల్లడించారు.

# 'వికాసానికి' 'వినాశనానికి' మధ్య పోరు

## బీహార్ ఎన్నికలపై కేంద్ర మంత్రి జెపి నడ్డా తీవ్ర వ్యాఖ్యలు!

**పాట్నా, అక్టోబర్ 23:** బీహార్ ఎన్నికలను ఎన్డీయే 'వికాసానికి', ఇండియా కూటమి 'వినాశనానికి' మధ్య జరుగుతున్న పోరుగా బిజెపి అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జెపి నడ్డా పేర్కొన్నారు. భాగస్వామ్య పక్షాలను అంతం చేసే పరాన్నజీవి పార్టీగా కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. లాలూప్రసాద్ యాదవ్ నేతృత్వంలోని ఆర్జెడీ.. రంగ్‌దారీ, జంగల్‌రాజ్, దాదాగిరీలకు ప్రతీక అని విమర్శించారు. బీహార్‌లోని ఔరంగాబాద్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ఈ మేరకు ప్రసంగించారు. తాను పాట్నాలోనే పుట్టానని, బీహార్‌లోనే 20 ఏళ్లు గడిపానని, ఆర్జెడీ చీకటి యుగం గురించి తనకు తెలుసని కేంద్ర మంత్రి నడ్డా పేర్కొన్నారు. యువతకు ఉపాధి కల్పిస్తామని, వలసలను అడ్డుకుంటామని తేజస్వీయాదవ్ ఇచ్చిన హామీలు.. భూమికి ఉద్యోగం కుంభకోణంలో ఆర్జెడీ ప్రమేయాన్ని గుర్తుచేస్తున్నాయన్నారు. మాజీ గ్యాంగ్‌స్టర్ షహబుద్దీన్ తనయుడు ఒసామాకు రఘునాథ్‌పుర్ నుంచి టికెట్ ఇవ్వడంపై మండిపడ్డారు. బీహార్ విషయంలో ఆ పార్టీకి ఎంత శ్రద్ధ ఉందో ఇది తేటతెల్లం చేస్తోందన్నారు. తేజస్వీ యాదవ్ ఆచరణలో సాధ్యం కాని హామీలు ఇస్తున్నారని బిజెపి ఎంపి, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు. 2.6 కోట్ల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని తేజస్వీ చెబుతున్నారు. దీనికి రూ.12 లక్షల కోట్లు అవసరం అవుతాయి.



## భారత్‌లో 'జన్‌జెడ్' ఉద్యమాలకు

# ఛాన్స్ తక్కువే!

**న్యూఢిల్లీ, అక్టోబరు 23:** ఆసియా, ఆఫ్రికాలోని పలు దేశాల్లో జెన్‌జడ్ (1997 -2012 మధ్య పుట్టిన తరం) యువత ప్రభుత్వాలనే కూల్చేస్తుంటే, ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా ఉన్న భారత్‌లో మాత్రం అలాంటి వాతావరణం కనిపించడం లేదు. దేశంలో దాదాపు 37 కోట్ల మంది జెన్ జడ్ యువత ఉన్నప్పటికీ, అవినీతి, నిరుద్యోగం, అసమానతలపై తీవ్ర అసంతృప్తితో ఉన్నా వారు భారీ ఉద్యమాలకు ఎందుకు దూరంగా ఉంటున్నారనే విషయంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఇటీవల నేపాల్‌లో యువత కేవలం 48 గంటల్లో ప్రభుత్వాన్ని గద్దె దించింది. బంగ్లాదేశ్, ఇండోనేషియా వంటి దేశాల్లోనూ యువతరం ఆందోళనలతో ప్రభుత్వాలు దిగివచ్చిన సంఘటనలు ఉన్నాయి. సోషల్ మీడియా, ఎన్‌క్రిప్టెడ్ యాప్‌ల ద్వారా వేగంగా ఏకమై, అవినీతిపై పోరాడుతూ వారు సంచలనాలు సృష్టిస్తున్నారు. ఈ పరిణామాలను గమనిస్తున్న భారత ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది. ముఖ్యంగా నేపాల్ పరిణామాల నేపథ్యంలో, ఢిల్లీలో యువత ఆందోళనలు చేపట్టే అవకాశం ఉందన్న అంచనాలతో పోలీసులు అత్యవసర ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. భారత్‌లో యువత రోడ్ల మీదకు వచ్చి పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టకపోవడానికి అనేక కారణాలు కనిపిస్తున్నాయి. నిపుణుల విశ్లేషణ ప్రకారం, ప్రధాన కారణం వారి మధ్య ఐక్యత లేకపోవడమే. భారత్‌లో యువత కులం, మతం, ప్రాంతం, భాష వంటి గుర్తింపులతో బలంగా ముడిపడి ఉంది. దీంతో వారి సమస్యలు, ఆకాంక్షలు కూడా వేర్వేరుగా ఉంటున్నాయని సెంటర్ ఫర్ యూత్ పాలసీకి చెందిన సుధాంశు కౌశిక్ వివరించారు. ఉదాహరణకు, తమిళనాడులో జల్లికట్టు కోసం, గుజరాత్‌లో రిజర్వేషన్ల కోసం జరిగిన నిరసనలు స్థానిక సమస్యలకే పరిమితమయ్యాయి తప్ప దేశవ్యాప్త ఉద్యమాలుగా మారలేదు. మరోవైపు, నిరసనల్లో పాల్గొంటే దేశ వ్యతిరేకులు అనే ముద్ర వేస్తారనే భయం కూడా యువతను వెనక్కి లాగుతోంది. ఈ రోజుల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే దేశద్రోహిగా చిత్రీకరిస్తున్నారు. ఈ భయంతో చాలామంది మౌనంగా ఉంటున్నారని ఓ పొలిటికల్ సైన్స్ గ్రాడ్యుయేట్ అభిప్రాయపడ్డారు. దీనికి తోడు, ఒకప్పుడు రాజకీయ చర్చలకు కేంద్రంగా ఉన్న యూనివర్సిటీల్లో కూడా ఇప్పుడు నిరసనలపై ఆంక్షలు పెరిగాయి. ఆర్థిక ఒత్తిళ్లు కూడా యువత దృక్పథాన్ని మారుస్తున్నాయి. ఉద్యమాలు చేయడం కంటే మంచి ఉద్యోగం సంపాదించి స్థిరపడటం లేదా విదేశాలకు వలస వెళ్లడంపైనే ఎక్కువ మంది దృష్టి పెడుతున్నారని నిపుణులు చెబుతున్నారు. రాజకీయ వ్యవస్థపై నమ్మకం సన్నగిల్లడం కూడా మరో కారణం. 2024 ఎన్నికల్లో 18 ఏళ్ల వయసున్న వారిలో కేవలం 38శాతం మాత్రమే ఓటర్లుగా నమోదు చేసుకోవడం దీనికి నిదర్శనం. యువతలో 29శాతం మంది రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉంటున్నట్లు ఓ సర్వేలో తేలింది. ఈ కారణాలన్నీ కలిసి, అపారమైన శక్తి ఉన్నప్పటికీ భారత జెన్‌జడ్ ఒకేతాటిపైకి వచ్చి భారీ ఉద్యమాలు చేసే అవకాశాలు ప్రస్తుతానికి తక్కువగా ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

# హెచ్-1బి వీసాపై లక్ష డాలర్ల ఫీజు తొలగించండి

## అమెరికా చట్టసభ సభ్యుల లేఖ




**వాషింగ్టన్, అక్టోబరు 23:** హెచ్-1బి వీసా ఫీజు లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై సొంత దేశంలోనే వ్యతిరేకత వ్యక్తమవుతోంది. తాజాగా ఈ ఫీజు నిర్ణయం వెంటనే వెనక్కి తీసుకోవాలంటూ అమెరికా చట్టసభ సభ్యులు ట్రంప్, వాణిజ్య మంత్రి లుట్నిక్‌కు లేఖ రాశారు. డెమోక్రాట్లు, రిపబ్లికన్ పార్టీలకు చెందిన ఏడుగురు చట్టసభ సభ్యులు ఈ లేఖ రాశారు. హెచ్-1బి వీసా ఫీజును పెంచడం వల్ల ఆ వీసా దుర్వినియోగం ఏమాత్రం ఆగదని ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి బదులుగా అమెరికాలోని స్టార్టప్ కంపెనీలపై తీవ్ర ప్రభావం పడుతోందని, ఆవిష్కరణలు తగ్గిపోతాయని పేర్కొన్నారు. దీని కారణంగా భారత్‌తో సహా అనేక దేశాల నుంచి వచ్చిన నైపుణ్యం కలిగటిన వ్యక్తులను కోల్పోవాల్సి ఉంటుందన్నారు. హెచ్-1బి వీసా దుర్వినియోగం కాకుండా మార్పులు అవసరమని తాము కూడా భావిస్తున్నట్లు చెప్పారు. అయితే, ఫీజు పెంచడం అనేది సరైన చర్య కాదన్నారు. ఇది ప్రతికూలమైన ప్రభావాన్ని చూపుతుందన్నారు. పెద్ద కంపెనీలు ఈ మొత్తాన్ని భరించగలిగినప్పటికీ.. చిన్న కంపెనీలు ఆ వీసా అభ్యర్థుల నియామకాలను నిలిపివేసుకోవాల్సి వస్తోందన్నారు. ఇదే క్రమంలో ప్రాజెక్టులు కూడా విదేశాలకు తరలి పోతాయన్నారు. అధిక నైపుణ్యం కలిగిన వలసదారులు చరిత్రాత్మకంగా అమెరికాకు బలమని వ్యాఖ్యానించారు. అమెరికన్ల స్థానంలో తక్కువ జీతంతో విదేశీయులను నియమించుకునే అవుట్‌సోర్సింగ్ సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. అధిక నైపుణ్యం కలిగిన వలసదారులు మన ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో సహా అమెరికా పౌరులకు అవకాశాలను విస్తరించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా వ్యవస్థను ఆధునికీకరించేందుకు అధ్యక్షుడు ట్రంప్ కాంగ్రెస్‌తో కలిసి పని చేయాలని అభ్యర్థించారు. హెచ్-1బి వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ ట్రంప్ చేసిన ప్రకటన ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. అయితే, హెచ్-1బి వీసాపై వన్‌టైమ్ ఫీజు అని వైట్‌హౌస్ ఆ తర్వాత స్పష్టతనిచ్చింది. ఇక, వీసా ఫీజు పెంపుపై అమెరికా ఛాంబర్ ఆఫ్ కామర్స్ న్యాయస్థానాన్ని ఆశ్రయించిన నేపథ్యంలో.. ట్రంప్ సర్కారు మార్గదర్శకాలు జారీ చేసింది. దాని ప్రకారం.. విదేశాల నుంచి నేరుగా హెచ్-1బి వీసాలకు దరఖాస్తు చేసుకునేవారు మాత్రమే లక్ష డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది.

# అత్యవసర గర్భనిరోధక పిల్స్‌కు జపాన్‌లో ఫ్రీమార్కెట్!

**టోక్యో, అక్టోబరు 23:** మహిళల ఆరోగ్య హక్కుల విషయంలో జపాన్ ప్రభుత్వం ఒక సంచలననిర్ణయం తీసుకుంది. దేశంలో మొట్టమొదటిసారిగా అత్యవసర గర్భనిరోధక మాత్రలను (మార్నింగ్‌ఆఫ్టర్ పిల్) డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా నేరుగా ఫార్మసీల్లో విక్రయించడానికి అనుమతి ఇచ్చింది. ఈ నిర్ణయం దేశంలోని మహిళల పునరుత్పత్తి ఆరోగ్య హక్కుల సాధనలో ఒక కీలక ముందడుగుగా భావిస్తున్నారు. ప్రముఖ ఔషధ తయారీ సంస్థ ఆస్కా ఫార్మాస్యూటికల్ తయారు చేస్తున్న 'నార్లెవో' అనే ఈ పిల్ అమ్మకాలకు ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. అయితే, దీనిని గైడెన్స్ అవసరమైన మందుల కేటగిరీలో చేర్చారు. అంటే, ఈ మాత్రను కొనుగోలు చేసే మహిళలు తప్పనిసరిగా ఫార్మసిస్ట్ సమక్షంలోనే దాన్ని తీసుకోవాల్సి ఉంటుంది. కాగా, ఈ పిల్ ఎప్పటి నుంచి మార్కెట్లో అందుబాటులోకి వస్తుందనే తేదీని కంపెనీ ఇంకా ప్రకటించలేదు. ఈ మాత్ర కొనుగోలుకు ఎలాంటి వయోపరిమితి గానీ, తల్లిదండ్రుల అనుమతి గానీ అవసరం లేదని అక్కడి మీడియా కథనాలు స్పష్టం చేశాయి. సురక్షితం కాని లైంగిక చర్య జరిగిన 72 గంటల్లోపు ఈ మాత్రను తీసుకుంటే గర్భం దాల్చకుండా 80 శాతం వరకు నివారించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇది అండం పూర్తిగా అభివృద్ధి చెందకుండా లేదా గర్భాశయానికి అంటుకోకుండా నిరోధిస్తుంది. సంప్రదాయ, పితృస్వామ్య భావజాలం బలంగా ఉన్న జపాన్‌లో మహిళల ఆరోగ్యానికి సంబంధించిన ఔషధాలపై ఆమోదం పొందడం అంత సులభం కాదు. ప్రపంచవ్యాప్తంగా 90కి పైగా దేశాల్లో ఈ తరహా అత్యవసర గర్భనిరోధక మాత్రలు ప్రిస్క్రిప్షన్ లేకుండా లభిస్తున్నప్పటికీ, జపాన్‌లో మాత్రం ఇన్నేళ్లుగా దీనిపై చర్చ జరుగుతూనే ఉంది.

## సంక్షిప్తంగా..

### అమెరికా ఆంక్షలపై రష్యా హెచ్చరిక



**మాస్కో, అక్టోబరు 23:** ఉక్రెయిన్-రష్యా యుద్ధానికి తెరదించేందుకుగానూ మాస్కోపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ఒత్తిడిని తీవ్రతరం చేశారు. ఈ క్రమంలోనే రష్యాకు చెందిన రెండు అతిపెద్ద చమురు కంపెనీలు రోస్‌నెఫ్ట్, లుకోయిల్‌పై ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. అయితే.. రష్యా దీన్ని తీవ్రంగా ఖండించింది. ఈ ఆంక్షలు బెడిసికొడతాయని రష్యా విదేశాంగశాఖ ప్రతినిధి మరియా జఖరోవా హెచ్చరించారు. చర్చలు కొనసాగించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. 'రష్యా చమురు సంస్థలపై అమెరికా విధించిన ఆంక్షలు మాస్కో కన్నా.. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థనే దెబ్బతీస్తాయి. జాతీయ ప్రయోజనాల విషయంలో రష్యాను రాజీ పడేలా చేయడంలో ఇటువంటి చర్యలు సఫలీకృతం కావు. పాశ్చాత్య ఆంక్షలను తట్టుకుని నిలబడే సామర్థ్యాన్ని పెంపొందించుకున్నాం. ఈ విషయంలో పెద్ద అడ్డంకులేమీ లేవు. రాజకీయ దురుద్దేశ ప్రకటనల కన్నా.. దౌత్యమార్గాల ద్వారా జరగాలి.

### హాసనాంబ ఆలయంలో ఐఎఎస్ అధికారిణి నిప్పులపై నడక



**బెంగళూరు, అక్టోబరు 23:** ఓ ఐఎఎస్ అధికారిణి హాసనాంబ ఆలయంలో నిప్పులపై నడిచి తన భక్తిని చాటుకున్నారు. హాసన్ జిల్లా డిప్యూటీ కమిషనర్ కెఎస్ లతాకుమారి.. ప్రసిద్ధ హాసనాంబ ఆలయంలో జరిగిన అగ్నిగుండం (కెండోత్సవం) కార్యక్రమంలో పాల్గొని, నిప్పులపై నడిచి అందరినీ ఆశ్చర్యపరిచారు. నిప్పు కణికలపై నడిచినందుకు భక్తుల నుంచి ఆమె ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. హాసనాంబ ఆలయ వార్షికోత్సవాలు బుధవారం రాత్రితో ముగిశాయి. ఉత్సవాల ముగింపు సందర్భంగా గురువారం ఉదయం ఆలయ ప్రాంగణంలో సంప్రదాయబద్ధంగా 'కెండోత్సవం' నిర్వహించారు. యేడాదిపాటు ఆలయ గర్భగుడిని మూసివేసే ముందు ఈ క్రతువును జరపడం ఆనవాయతీ. ఈ కార్యక్రమంలో డిసి లతాకుమారి స్వయంగా పాల్గొని, కణకణలాడే నిప్పులపై చెప్పులు లేకుండా నడిచారు. ఆమె నిప్పులపై నడుస్తున్నప్పుడు భక్తులు హర్షధ్వానాలు చేశారు.

### 55 యేళ్లుగా వీడని చిన్నారి కిడ్నాప్ మిస్టరీ



**న్యూసౌత్‌వేల్స్, అక్టోబరు 23:** ఆస్ట్రేలియాలో 55 ఏళ్లుగా మిస్టరీగా మారిన మూడేళ్ల చిన్నారి అదృశ్యం కేసులో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి ప్రధాన నిందితుడిగా భావిస్తున్న వ్యక్తిపేరును ఓరాజకీయ నాయకుడు పార్లమెంటులోనే బహిర్గతం చేశారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. 1970 జనవరి 12న వోలోంగాంగ్‌లోని ఫెయిరీ మేడో బీచ్‌లో చెరిల్ గ్రిమ్మర్ (3) అనే చిన్నారి అదృశ్యమైంది. కేసులో మెర్క్యురీ అనే మారుపేరుతో ఉన్న వ్యక్తిపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. నేరం జరిగినప్పుడు అతను మైనర్ కావడంతో చట్టపరంగా అతని పేరును గోప్యంగా ఉంచారు. తాజాగా, న్యూసౌత్ వేల్స్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడు జెరెమీ బకింగ్‌హామ్, తనకున్న ప్రత్యేకాధికారాలను ఉపయోగించి సభలో ఈరోజు నిందితుడి అసలు పేరును వెల్లడించారు. చెరిల్ గ్రిమ్మర్ హత్యపై దర్యాప్తు జరపాలన్నారు.

# దమ్ముంటే మమ్మల్ని ఎదుర్కో

## పాక్ ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్‌కు టిటిపి హెచ్చరికలు!



**ఇస్లామాబాద్, అక్టోబరు 23:** తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ (టిటిపి) ఉగ్రవాదులు ఒకవైపు.. అఫ్ఘానిస్థాన్‌తో ఉద్రిక్త పరిస్థితులు మరోవైపు పాకిస్థాన్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇప్పుడు టిటిపి పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్‌ను హెచ్చరించింది. దమ్ముంటే తమను ఎదుర్కోవాలని సవాల్ విసురుతూ విడియోలు విడుదల చేసింది. తమ మీదకు సిపాయిలను పంపించడం మానేసి.. ఉన్నతాధికారులే యుద్ధభూమికి రావాలని వ్యాఖ్యలు చేసింది. అలాగే ఈ నెల 8న ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో దాడి జరిపిన దృశ్యాలను విడుదల చేసింది. ఒక విడియోలో కనిపించిన కమాండర్ పేరు కాజిమ్ అని పాక్ అధికారులు వెల్లడించారు. 'దమ్ముంటే మమ్మల్ని ఎదుర్కో' అని అందులో మునీర్‌ను హెచ్చరించాడు. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా తీసుకున్న పాక్ అధికారులు కాజిమ్ తలపై 10 కోట్ల పాకిస్థానీ రూపాయల రివార్డు ప్రకటించారు. అతడి గురించి సమాచారం ఇచ్చిన వారికి ఆ మొత్తం ఇస్తామని వెల్లడించింది. తన భూభాగాన్ని ఉపయోగించుకుంటున్న తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ (టిటిపి) ఉగ్రవాదులపై అఫ్ఘానిస్థాన్ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.

సరిహద్దుల్లో దాడులకు పాల్పడే ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తున్నారనే ఆరోపణలను అఫ్ఘాన్ ఖండించింది. ఆ అంశమే ఇరుదేశాల మధ్య తీవ్ర ఘర్షణలకు దారితీసింది. ఉగ్రవాదుల ఏరివేత పేరుతో ఇటీవల పాక్ చేసిన దాడులపై అఫ్ఘాన్ ప్రతీకార దాడులు చేసింది. కొన్ని రోజుల పాటు జరిగిన ఘర్షణలకు ఖతార్ రాజధాని దోహాలో ముగింపు పడింది. రెండు దఫాలుగా జరిగిన చర్చల్లో శాశ్వత శాంతి, స్థిరత్వం కోసం ఇరు దేశాలు తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించాయని ఖతార్ విదేశాంగ శాఖ ప్రకటించిన సంగతి తెలిసిందే.

# ఐక్యరాజ్యసమితిలో మరోసారి పాక్ వక్రబుద్ధి!

## ఉగ్రవాదులను స్వాతంత్ర్య సమరయోధులన్న పాక్ ప్రతినిధికి కౌంటర్



**న్యూయార్కు, అక్టోబరు 23:** అంతర్జాతీయ వేదికపై పాకిస్థాన్ మరోసారి తన వక్రబుద్ధిని ప్రదర్శించింది. భారత్‌పై దాడులకు పాల్పడుతున్న ఉగ్రవాదులను స్వాతంత్ర్య యోధులుగా చిత్రీకరించి, వారి చర్యలను సమర్థించేందుకు విఫలయత్నం చేసింది. పాక్ కుట్రలను భారత్ తీవ్రంగా తిప్పికొట్టింది. ప్రపంచ ఉగ్రవాదానికి పాకిస్థానే కేంద్ర స్థానమని, దాని ద్వంద్వ నీతి, కపట వైఖరి మరోసారి బట్టబయలయ్యాయని ఐక్యరాజ్యసమితి వేదికగా గట్టిగా నిలదీసింది. సమితి సాధారణ సభలోని మూడో కమిటీ బుధవారం ఉగ్రవాద నిరోధక చర్యలపై చర్చ నిర్వహించింది. ఈ సందర్భంగా పాకిస్థాన్ ప్రతినిధి ముహమ్మద్ జావేద్ అజ్మల్ మాట్లాడుతూ, విదేశీ ఆక్రమణను ఎదిరించే ప్రజల హక్కును, ఉగ్రవాదాన్ని వేరుగా చూడాలని వాదించారు. అంతర్జాతీయ చట్టాలు, సమితితీర్మానం 46/51 కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయని తప్పుడు వాదనలు వినిపించారు. పాకిస్థాన్ వాదనను భారత ప్రతినిధి, ఫస్ట్ సెక్రటరీ రఘూ పురి తీవ్రంగా ఖండించారు. మానవత్వానికే పెను ముప్పుగా పరిణమించిన ఉగ్రవాదాన్ని సమర్థించడం సిగ్గుచేటని అన్నారు. "ఉగ్రవాదం అనేది మానవత్వపు మూలాలపై దాడి చేసే అత్యంత ఘోరమైన నేరం. పాకిస్థాన్ ద్వంద్వ నీతి, కపటత్వం ప్రపంచానికి తెలుసు. ప్రపంచవ్యాప్తంగా జరిగిన ఎన్నో ఉగ్రదాడులతో పాకిస్థాన్‌కు సంబంధాలున్నాయి. అలాంటి దేశం ఉగ్రవాదానికి కేంద్ర స్థానంగా మారింది" అని ఆయన స్పష్టం చేశారు. పాకిస్థాన్ తప్పుగా ఉటంకించిన అంతర్జాతీయ చట్టాల గురించి వివరిస్తూ, ఐరాస ప్రకటన రాజకీయ కారణాలతోభయభ్రాంతులకు గురిచేసే చర్య ఉగ్రవాదమే.

### దేశరాజధానిలో నలుగురు బీహారీ గ్యాంగ్‌స్టర్ల ఎన్‌కౌంటర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 23:** దేశ రాజధాని ఢిల్లీలో తెల్లవారుజామున భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పెద్ద కుట్రకు పథకం రచిస్తున్నారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న నలుగురు మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్‌స్టర్లను పోలీసులు మట్టుబెట్టారు. ఢిల్లీ, బీహార్ పోలీసులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించారు. వాయవ్య ఢిల్లీలో తెల్లవారుజామున 2:20 గంటల సమయంలో ఈ కాల్పులు చోటుచేసుకున్నాయి. పోలీసుల నుంచి తప్పించుకునేందుకు ఢిల్లీలో తలదాచుకుంటున్న గ్యాంగ్‌స్టర్లను అడ్డుకునేందుకు ప్రయత్నించగా, వారు పోలీసులపై కాల్పులు జరిపారు. ఆత్మరక్షణ కోసం పోలీసులు జరిపిన ఎదురుకాల్పుల్లో నలుగురూ తీవ్రంగా గాయపడ్డారు. వారిని వెంటనే రోహిణిలోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మరణించిన వారిని సిగ్మా గ్యాంగ్‌కు చెందిన రంజన్ పాఠక్ (25), బిమ్లేష్ మహ్తో (25), మనీష్ పాఠక్ (33), అమన్ ఠాకూర్ (21)గా గుర్తించారు.

# రూ.79వేల కోట్ల రక్షణరంగ ప్రతిపాదనలకు ఆమోదం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 23:** భారత రక్షణ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. రూ.79,000 కోట్ల విలువైన సైనిక పరికరాల కొనుగోళ్లకు అనుమతి ఇచ్చింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన రక్షణ కొనుగోళ్ల మండలి (డిఎసి) సమావేశంలో ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలుఆమోదించారు. ఫలితంగా భారత సైన్యం, నావికాదళం, వాయుసేనల యుద్ధ సామర్థ్యాన్ని ఇది గణనీయంగా పెంచేందుకు తోడ్పడుతుంది. ఈ కార్యాచరణతో భారత సైన్యానికి నాగ్ మిస్సైల్ వ్యవస్థ ఎంకె-2 నామిస్, గ్రౌండ్ బేస్డ్ మొబైల్ ఇఎల్‌ఐఎన్‌టి సిస్టమ్‌లు (నామిస్) అందుబాటులోకి వస్తాయి. నామిస్ శత్రు యుద్ధ వాహనాలు, బంకర్ల వంటి, దుర్భేద్యమైన నిర్మాణాలను సైతం విధ్వంసం చేసే సామర్థ్యం భారత్ కలిగి ఉంటుంది. అంతేకాదు జిబిఎంఇఎస్ 24 గంటల ఎలక్ట్రానిక్ ఇంటెలిజెన్స్, టాక్టికల్ సమాచార సేకరణకు కూడా ఈ నిధులు సహాయపడతాయి. అలాగే, డైవర్స్ టెరైన్‌లలో లాజిస్టిక్స్ మద్దతును మెరుగుపరచడానికి హైమొబిలిటీ వెహికల్స్ (క్రేన్‌లు) కూడా ఈ కొనుగోళ్ల జాబితాలో చేర్చారు. నావికాదళానికి ల్యాండింగ్ ప్లాట్‌ఫాం డాక్‌లు (ఎల్పీడీ) 30 మి.మీ. నావల్ సర్ఫేస్ గన్‌ల కొనుగోళ్లకు ఆమోదం లభించింది. ఎల్పీడీలు సైన్యం, వాయుసేనతో కలిసి జాయింట్ అంఫిబియస్ అసాల్ట్ ఆపరేషన్‌లకు, శాంతి స్థాపన, మానవతా సహాయం, విపత్తు నివారణలకు ఇవి ఉపయోగపడతాయి.

ఇక, 30 మి.మీ. గన్‌లు తక్కువ తీవ్రత కలిగిన మారిటైమ్, యాంటీపైరసీ ఆపరేషన్‌లకు సహాయపడతాయి. డిఆర్‌డిఒ నావల్ సైన్స్ అండ్ టెక్నాలజీ లాబ్ అభివృద్ధి చేసిన అడ్వాన్స్‌డ్ లైట్‌వెయిట్ టార్పెడోలు సాంప్రదాయ, న్యూక్లియర్, మిడ్జెట్ సబ్‌మెరైన్‌లను కూడా అందుబాటులోకి తెచ్చుకోవచ్చు. మరోవైపు, 76 మి.మీ. సూపర్ ర్యాపిడ్ గన్ మోంట్ కోసం స్మార్ట్ అమ్యూనిషన్, ఎలక్ట్రోఆప్టికల్ ఇన్‌ఫ్రారెడ్ సెర్చ్ అండ్ ట్రాక్ సిస్టమ్ కూడా మన రక్షణ వ్యవస్థలోకి చేరతాయి.

## కెటిఆర్‌కు పోలీసుల సత్తా రానున్న రోజుల్లో తెలుస్తుంది

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** తెలంగాణ పోలీసులు అసమర్థులో సమర్థులో రానున్న రోజుల్లో చూపిస్తారని ముఖ్యమంత్రిని విమర్శించినంత మాత్రన కెటిఆర్..! మీకు గొప్పదనం రాదని వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సిఎల్‌పిలో నాయిని రాజందర్‌రెడ్డి మాట్లాడుతూ ఉప ఎన్నికల నేపథ్యంలో ఊకదంపుడు ప్రసంగాలు చేస్తున్న కెటిఆర్ ఒక్కసారి మీ పాలన గురించి ఆలోచించు కోవాలని హివు చెప్పారు. మా ముఖ్యమంత్రి సమర్థతో ఏంటో మీ కుటుంబం మొత్తం చూసిందరి వివరించారు. మీ పాలనలో ఎమ్మెల్యేలను, మంత్రులను ఏ మేరకు గౌరవించారో ప్రజలు గమనించారని అన్నారు. దళిత నాయకుడు అని చూడకుండా ఉప ముఖ్యమంత్రి పదవి నుంచి తొలిగిస్తే సొంత పార్టీ దళిత నేతలు మాట్లాడిన దాఖ లాలు లేవని గత చరిత్రను గుర్తుచేశారు..సమర్థులైన అధికారులను పక్కనపెట్టి రిటైర్డ్ అధికారూలతో పాలన చేసిర్రు అని విమర్శించారు.నీ సొంత చెల్లె మీ అవినీతి బాగోతలను బయటడితే మాట్లాడిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు.మీ మాటలను తెలంగాణ సమాజం అసహించుకుంటుంది అని ఆయన అన్నారు. మా ముఖ్యమంత్రిని విమర్శిస్తే గొప్పోడిని అవుతా ననుకోవడం నీ అవివేకమని అన్నారు.

## సామాజికం, ఆర్థికంగా తెలంగాణ బలోపేతానికి ముఖ్యమంత్రి కృషి

### ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్

**హైదరాబాద్, అక్టోబరు 23,ప్రభాతవార్త:** సామాజికంగా ఆర్థికంగా తెలంగాణను బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రంగా శ్రమిస్తున్నారని కెసిఆర్ పాలనలోనే తెలంగాణ వెనుకకు నెట్టివేయబడిందని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. కెటిఆర్‌పై తీవ్రంగా ధ్వజ మెత్తుతూ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ 'కేసీఆర్ అధికారంలోకి వస్తే తెలంగాణ నేపాల్, బంగ్లాదేశ్ అయ్యేది' అని స్పందించారు. కేసీఆర్ తెలంగాణను సర్వ నాశనం చేయాలనుకున్నారని ఆయన దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ తెలంగాణనుఆర్థికంగా, సామాజికంగా మెరుగు పరుస్తున్నారని అన్నారు. కాంగ్రెస్‌పై కెసిఆర్ చేస్తున్న విమర్శలను ప్రజలు పట్టించుకోరు బిఆర్‌ఎస్ నాయకులు కాలకేయుల్లాగా దాడి చేస్తున్నారని అన్నారు.

## 30 నుంచి ఎస్‌ఎస్‌సి పరీక్ష ఫీజు స్వీకరణ

### నవంబరు 13 తుది గడువు

### అపరాధ రుసుంతో డిసెంబరు 29 వరకు అవకాశం

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 2025-26 విద్యాసంవత్సరంలో 10వ తరగతిలో చేరిన విద్యార్థులకు సంబంధించి వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న వార్షిక పరీక్షలకు సంబంధించిన ఫీజు షెడ్యూల్‌ను ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ శ్రీహరి గురువారం విడుదల చేశారు. ఈ నెల 30 నుంచి పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్టు తెలిపారు. నవంబరు 13 వరకు అపరాధ రుసుం లేకుండా ఫీజును స్వీకరించనున్నట్టు ప్రకటనలో తెలిపారు. అపరాధ రుసుం రూ. 50తో నవంబరు 15 నుంచి 29 వరకు, రూ. 200తో డిసెంబరు 2 నుంచి 11 వరకు, అపరాధ రుసుం రూ. 500తో డిసెంబరు 15 నుంచి 29 వరకు స్వీకరించనున్నట్టు ప్రకటించారు.విద్యార్థుల డేటాను నవంబరు 18 లోపు పాఠశాల ప్రధానోపాధ్యాయులు(హెచ్‌ఎం), జిల్లా విద్యాధికారి(డీఈవో)లకు అందించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అన్ని సబ్జెక్టులకు రూ. 125 ఫీజుగా నిర్ణయించారు. మూడు సబ్జెక్టుల వరకు రూ. 110, మూడు సబ్జెక్టుల కంటే ఎక్కువ అయితే రూ. 125 చెల్లించాలని పేర్కొన్నారు. ఒకేషనల్ విద్యార్థులు పరీక్ష ఫీజుకు అదనంగా రూ. 60 చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

## సిపిజెట్ రెండో విడతలో సీట్లు పొందిన వారు నేడు కాలేజీల్లో చేరాలి

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లో పోస్టు గ్రాడ్యుయేషన్(పిజి) కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన తెలంగాణ కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రవేశ పరీక్షలు(సిపిజెట్)-2025 కౌన్సెలింగ్‌లో భాగంగా రెండో విడత సీట్ల కేటాయింపును మంగళవారం రాత్రి చేపట్టారు. సీట్లు పొందిన వారు ఆయా కాలేజీల్లో చేరడానికి నేడు (శుక్రవారం) తుదిగడువుగా ప్రకటించారు. ఒరిజినల్ టిసి ఇచ్చి సీటు పొందిన కాలేజీల్లో చేరాల్సి ఉంటుందని అధికారులు ప్రకటించారు. 2025-2026 విద్యా సంవత్సరానికి పిజి మొదటి సంవత్సరంలో చేరడానికి రెండో విడతలో 20,161 మంది వెబ్ ఆప్షన్లు ఇవ్వగా వారిలో 11,289 మందికి సీట్ల కేటాయింపు చేశారు. రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, పాలమూరు, మహాత్మా గాంధీ, శాతవాహన, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ, జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్, డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయాల క్యాంపస్, కాన్‌స్టిట్యూషనల్, అనుబంధ కళాశాలల క్యాంపస్‌లలో పిజి కోర్సులలో ప్రవేశాల కోసం సిపిగెట్-2025ను నిర్వహించిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా మొదటి దశలో 28,145 మంది వెబ్ ఆప్షన్లు చేయగా.. వారిలో 20467 మందికి సీట్లు కేటాయించబడ్డాయి. రెండో విడత సీట్ల కేటాయింపును మంగళవారం చేపట్టిన విషయం తెలిసిందే.

# పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివి

### మనోధైర్యం కోల్పోకుండా శాంతిభద్రతలు రక్షించండి

### ప్రమోద్ కుటుంబాన్ని పరామర్శించి రెండు లక్షల పరిహారంప్రకటించిన పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ



గురువారం నిజామాబాద్‌లో కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివని మనోధైర్యం కోల్పోకుండా శాంత్రిభద్రతలను పరిరక్షించాలని ప్రభుత్వం మీకు అన్ని విధాలుగా అండగా వుంటుందని పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పిలుపునిచ్చారు. గురువారం నిజామాబాద్‌లో కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబాన్ని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పరామర్శించారు.నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ తరఫున రెండు లక్షల రూపాయలు షబ్బీర్ అలీ మహేష్ కుమార్ గౌడ్ అందించారు. ప్రభుత్వం తరఫున కోటి రూపాయలు పరిహారం కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం నిజామాబాద్ పట్టణంలో 300 గజాల ఇంటి స్థలం అందిస్తున్నదని వారు తెలిపారు. ఆర్థికంగా సహాయం చేయగలం కానీ వారి కుటుంబానికి మానసికంగా జరిగిన గాయాన్ని ఎవరు పూడ్చలేమని మహేష్‌కుమార్ అన్నారు. ప్రమోద్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటా మని తెలిపారు. నిజామాబాద్‌లో రౌడీషీటర్ దాడిలో వీరమరణం పొందిన కానిస్టేబుల్ ప్రమోద్ కుటుం బానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందిరాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పోలీసు వర్గాల్లో కొంతమేర ఉపశమనం కలిగించింది.ప్రమోద్ చేసిన సేవలు మరువలేనివని, ఆయన త్యాగం పోలీసు శాఖ గౌరవాన్ని పెంచి ప్రజల్లో పోలీసుల పట్ల గౌరవం పెరిగింది పోలీస్ శాఖ సిబ్బంది భద్రత, సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని ఆయన హామీ ఇచ్చారు. షబ్బీర్ అలీ మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు నివారించేందుకు పోలీసులకు ప్రభుత్వం నైతిక బలం అందిస్తుంది. ప్రమోద్ కుటుంబానికి అందించే ఈ సాయం ఆయన చేసిన సేవలకు ప్రభుత్వ గౌరవ సూచకమని, ఇది పోలీసు శాఖలో ప్రతి సభ్యుడికి ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రమోద్ త్యాగం పోలీసు వ్యవస్థలో కర్తవ్యనిష్ఠకు ప్రతీకగా నిలిచిపోతుందని ఆయన కొనియాడారు.

**కుటుంబ తగాదాలు పరిష్కరించుకోలేక మాపై కెటిఆర్ విమర్శలు: మహేష్‌కుమార్**

పదేళ్ల బిఆర్‌ఎస్ నిరంకుశ పాలనను ప్రజలు మరిచిపోలేదని బిఆర్‌ఎస్‌ను తెలంగాణ ప్రజలు నమ్మె పరిస్థితిలో లేరని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ అన్నారు. గురువారం నిజామాబాద్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కుటుంబ తగదాలు పరిష్కరించుకోలేని కెటిఆర్ మాపై విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కవిత మాటాలకు సమాధానం చెప్పు అని నిలదీశారు. జూబ్లిహిల్స్ ఉప ఎన్నికలలలో కాంగ్రెస్‌ను గెలిపించేందుకు ప్రజలు మానసికంగా సిద్దమైనారని గెలుపు ఇక లాంఛనమేనని ఆయన ఖరాఖండిగా తన అభిప్రాయం వ్యక్తంచేశారు. అధికారంలో ఉండగా బిఆర్‌ఎస్ అనేక అరాచకాలు చేసిందని అందుకే అసెంబ్లీలో ఓడించారిన పార్లమెంట్‌లో సున్నాసీట్లు వచ్చాయని రేపు జూబ్లిలోకూడా సున్నారాబోతుందని జోస్యంచెప్పారు. జూబ్లిహిల్స్ ప్రజలు బిఆర్‌ఎస్‌కు కర్రుకాసి వాత పెడుతారని ఆయన అన్నారు. బిఆర్‌ఎస్ చెప్పుకోదగ్గ ఏదైనా కార్యక్రమం చేసిందా అని ఆయన అడిగారు. ప్రభుత్వం అన్ని ప్రాంతాలను సమానంగా చూస్తోందని నిజామాబాద్ అభివృద్ధి వేగవంతం చేస్తామని తెలిపారు. రైల్వే ఓవర్ బ్రిడ్జికోసం కేంద్రం నిధులు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు.,కవిత పాదయాత్రను స్వాగతిస్తున్నామని ప్రజాస్వామ్యంలో ఎవరు పాదయాత్ర చేసినా స్వాగతించాలని అన్నారు. పదేళ్ళు తెలంగాణలో దోచుకున్న ముఠాలో కవిత ఉన్నారని కేబినెట్‌లో మైనార్టీలకు అవకాశం త్వరలో ఉంటుందని చెప్పారు.

## చిన్నరైతుల మేలు కోసం కొత్త వ్యవసాయ విధానం అవసరం

### వ్యవసాయ వర్సిటీ ఉపకులపతి పనితీరు అద్భుతం: ప్రొ. కోదండరాం

### గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయమే మూలం: గోరటి వెంకన్న



వర్సిటీ ప్రగతి నివేదికను విడుదల చేస్తున్న ప్రొఫెసర్ కోదండరాం, ఉపకులపతి జానయ్య, ఆకునూరు మురళి, గోరేటి వెంకన్న తదితరులు

**హైదరాబాద్ (అత్తాపూర్), అక్టోబరు 23, ప్రభాతవార్త:** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం గురువారం రాజేంద్రనగర్‌లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరిగింది. ఈ సందర్భంగా వర్సిటీ ఉపకులపతిగా యేడాది పూర్తి చేసుకున్న ప్రొఫెసర్ అల్దాస్ జానయ్యను అభినందించారు. యేడాది ప్రగతి నివేదికను విడుదల చేసి విడియోను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ ఎం. కోదండరాం హాజరై ప్రసంగించారు. తెలంగాణ ఉద్యమానికి, రైతాంగం, వ్యవసాయ రంగానికి విడదీయరాని సంబంధం ఉందని కోదండరాం అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయ రంగం తీవ్రసంక్షోభంలో ఉండేదన్నారు. స్వరాష్ట్రంలో సన్న, చిన్నకారు రైతాంగాన్ని దృష్టిలో పెట్టుకొని విధానాలు రూపొందించాలని అన్నారు. ఈ నేపథ్యంలో రైతాంగానికి సరైన సూచనలు, సలహాలు ఇస్తూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థని గాడిన పెట్టవలసిన గురుతర బాధ్యత వర్సిటీపై ఉందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిరంతర సూచనలు, సలహాల తోనే తాను విశ్వవిద్యాలయాన్ని నడిపి స్తున్నానని జానయ్య అన్నారు. మేధస్సే పెట్టుబడిగా విశవిద్యాలయ ఖ్యాతిని పెంచడానికి జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నట్లు వివరించారు. ప్రత్యేక సాయంగా 450 కోట్ల రూపాయలు ఇవ్వవల సిందిగా కేంద్ర ఆర్థిక మంత్రికి ప్రతిపాదనలు పంపామన్నారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసు కెళ్లినట్లు చెప్పారు. తమ ఎంపీ ల ద్వారా కేంద్రం నుంచి నిధులు రప్పించేందుకు ప్రయత్నం చేస్తామని సీఎం హామీ ఇచ్చారని జానయ్య వివరించారు. అదేవిధంగా ఈ విద్యా సంవత్సరం నుండి ఉమ్మడి నల్గొండ, రంగారెడ్డి, నిజా మాబాద్‌లో 30 సీట్ల చొప్పున మూడు కళాశాలని ప్రారంభిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి నమ్మకాన్ని జానయ్య నిలుపుకున్నారని తెలంగాణ విద్యా కమిషన్ చైర్ పర్సన్ ఆకునూరి మురళి అన్నారు. గత యేడాది కాలంలో ఆయన అద్భుతాలు సృష్టించారన్నారు. జానయ్య ఆధ్వర్యంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం మంచి ప్రగతి కనబరుస్తుందని గాయకుడు, కవి ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న అన్నారు. సమాజానికి వెన్నెముకైన వ్యవసాయ రంగానికి చేదోడు వాదోడుగా నిరంతరం ఉండాలని ఆయన విశ్వ విద్యాలయ శాస్త్రవేత్తలకి, విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సి హెచ్ విద్యా సాగర్, విశ్వవిద్యాలయ అధికారులు, రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం. గోవర్ధన్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు సంపత్ కుమార్, సాయికుమార్, సంతోష్‌కుమార్, బోధన, బోధనేతర ఉద్యోగసంఘాల నాయకులు డాక్టర్ పవన్ చంద్రారెడ్డి, శ్రీనివాస్ యాదవ్‌తో పాటు డాక్టర్ వాసుదేవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న వారిని సత్కరించారు.

## కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

### టూరిజం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి సిపిఐ నేత చాడ వెంకటరెడ్డి విజ్ఞప్తి

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** టూరిజం శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తెలంగాణ టూరిజం కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు, మాజీ శాసనసభ్యుడు చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. టూరిజం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, మేనేజింగ్ డైరెక్టర్ వల్లూరి క్రాంతి, ఇ.డీ. ఉపేందర్ రెడ్డి, జి.ఎం. మానవి జగన్లకి చాడ వెంకటరెడ్డి నేతృత్వంలోని యూనియన్ ప్రతినిధి బృందం గురువారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని గతంలోనే సంస్థ యాజమాన్యాన్ని కోరామని నేటికి అమలు చేయకపోవడంతో అమలు చేయాలని గుర్తుచేశామన్నారు. ఉద్యోగాల క్రమబద్ధీకరణ చేయలేమని యాజమాన్యం చెబుతోందని, పెంచిన జీతాలు మాత్రం ఈ నెల నుంచే ఇస్తామన్నారని చాడ అన్నారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బు రాజమోళి, మౌలాలి, గోపి, నాజర్పల్లి, రాజయ్య, భగవాన్ దాసు, మాధురారెడ్డి, మృదుల, నేత్ర, ఆలియా, రమాదేవి, చైతన్య, రమేష్బాబు, బల్వేర్ ప్రసాద్, సతీష్, మొజిద్, విజయ్, రాజ్కుమార్, రవి, నాగరాజు, శ్రీధర్, యాదవ్, శ్రీశైలం, రషీద్, పాల్గొన్నారు.



అత్యాధునిక వైద్యపరికరాలను ప్రారంభించిన నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ బీరప్ప, చిత్రంలో వైద్యులు, సిబ్బంది

## నిమ్స్ ఆసుపత్రిలో అందుబాటులోకి అత్యాధునిక వైద్యపరికరాలు

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), అక్టోబరు 23, ప్రభాతవార్త:** నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(నిమ్స్) ఆసుపత్రి సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజీ విభాగంలో అత్యాధునిక వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. రూ. 2కోట్ల విలువైన ఈ వైద్య పరికరాలను నిమ్స్ డైరక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప గురువారం ప్రారంభించి అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇందులో భాగంగా సిస్టమ్ మినిమల్ ఇన్వేసివ్ శస్త్రచికిత్సల విషయంలోఖచ్చితమైన, సురక్షితమైన శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు కార్ల్ స్టోర్జ్ 4కె టీఎల్-400 రుబినా లాప్రో స్కోపిక్ టవర్ విత్ ఐసీజీ, అత్యుత్తమ చిత్రనాణ్యతను అందించే ఒలంపస్ సీవీ-170 ఎండోస్కోపీ, కొలోనోస్కోపీ సిస్టం పరికరాలను అందుబాటులోకి తీసు కొచ్చినట్లు వివరించారు. ఈ పరికరాల ద్వారా అధునాతన సాంకేతికతను వినియోగించే అవకాశం కలుగుతుందని, రోగనిర్ధారణ, చికిత్సలో, భద్రత, సమర్థత మరింతగా పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో గ్యాస్ట్రో విభాగ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పదవీవిరమణ పొందిన ప్రభుత్వోద్యోగుల బకాయిలను విడుదల చేయాలి

### సిఎం రేవంత్‌రెడ్డికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని లేఖ

**హైదరాబాద్, అక్టోబరు 23,ప్రభాతవార్త:** పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలను విడుదల చేయాలని కోరుతూ సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, సిపిఐ శాసనసభ పక్ష నాయకులు కూనంనేని సాంబశివ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గురువారం లేఖ రాశారు. పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని లేఖలో కోరారు. రాష్ట్రంలో మార్చి 2024 నుండి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు.. ఇప్పటికీ 18 నెలలు గడిస్తున్నా వారి బకాయిలను విడుదల చేయలేదన్నారు. పదవీ విరమణ పొందిన వారు సుమారు 12 వేల మంది ఉన్నారని వారికి ఇప్పటి వరకు ఎటువంటి పదవీ విరమణ బకాయిలు అందలేదన్నారు. పదవీ విరమణ బకాయిలు అందకపోవడంతో ఉద్యోగుల కుటుంబాల ఆర్థిక పరిస్థితి చాలా దయనీయంగా మారిందన్నారు. కుటుంబ బాధ్యతలు ఏవి తీర్చలేని పరిస్థితిలోకి నెట్టబడ్డారని, బకాయిలు విడుదల చేయకపోవడంతో మానసిక ఆందోళనలు తట్టుకోలేక రాష్ట్రంలో కొన్ని మరణాలు కూడా సంభవించాయని ముఖ్యమంత్రికి రాసిన లేఖలో కూనంనేని పేర్కొన్నారు. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన పి. సీతారామ రాజు, మండల పంచాయితి అధికారి, అశ్వారావుపేటలో పదవీ విరమణ పొంది ఈ ఏడాది సెప్టెంబర్ 3న మానసిక వేదనతో మరణించడం జరిగిందని గుర్తు చేశారు. అదే విధంగా రాష్ట్ర వ్యాపితంగా చాలా మంది తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, వృద్ధాప్యంలో వారికి రావాల్సిన బకాయిల కోసం ఎదురుచూస్తున్నారని.. కావున పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు వెంటనే విడుదల చేసి ఆదుకోవాల్సిందిగా తమరిని ప్రత్యేకంగా కోరుతున్నానని లేఖలో కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు.

## ప్రగతిభవన్ గడీలా మార్చి ప్రజాస్వామ్యం అపహాస్యం

### బిఆర్‌ఎస్‌పై ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ విసుర్లు

**హైదరాబాద్, అక్టోబరు 23,ప్రభాతవార్త:** తెలంగాణలో బిఆర్‌ఎస్ అధికారంలో ఉన్నన్ని రోజులు స్టువర్టు పురం దొంగల్లా తెలంగాణను దోచుకున్నారు.. ప్రగతిభవన్ గడీ కట్టుకుని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తు పాలన చేశారని ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ విమర్శించారు. గురువారం సిఎల్‌పిలో ఆయన మాట్లాడుతూ మంత్రులు, ఎమ్మెల్యేలను కరివేపాకు అంటే హీనంగా చూసిన బతకులు మీవి అని నిందించారు. మీలా కారణం చెప్పకుండా దళిత డిప్యూటీ సిఎం ని బర్తరఫ్ చేసి పైశాచిక ఆనందం మా సిఎం రేవంత్‌రెడ్డి పొందలేదు.ప్రతి మంత్రితో గౌరవంగా చర్చలు జరుపుతారు మా ముఖ్యమంత్రి, నువ్వెన్ని పెడబొబ్బలు పెట్టినా ఏం ఉపయోగం లేదు కెటిఆర్ అని సమాధానం ఆది శ్రీనివాస్ సమాధానం ఇచ్చారు. మా ముఖ్యమంత్రి పైన పిచ్చి పిచ్చి గా వాగినంత మాత్రం నువ్వు పెద్ద మొగోడివి కాలేవు, నీ బతుకు, నీ అయ్య బతుకు ఏమిటో ఇప్పటికే తెలంగాణ ప్రజలు తేల్చారని ఎద్దేవా చేశారు మా ముఖ్యమంత్రి అందరు మంత్రులు, ప్రజాప్రతినిధులను గౌరవిస్తున్నారని మీలాగా గేటు దగ్గర అవమానించి పంపడం లేదని ఆయన వివరించారు. మా ముఖ్యమంత్రి వేదికల పైన మంత్రులను ఈసడించుకోలేదు, ఈకముక్కలా తీసిపారేయలేదు అవినీతి సొమ్ములో వాటా అడిగిన సొంత బిడ్డను పార్టీ నుంచి గెంటివేసిన చరిత్ర మీది అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉదారతను చాటిచెప్పే ప్రయ్నం విప్ చేశారు. పదేళ్ల అధికారంలో అనేక మంది నిజాయితీ పరులైన ఐఎఎస్ ,ఐపిఎస్ అధికారులకు ఫోస్టింగ్ లు ఇవ్వకుండా పక్కన పెట్టింది మరిచి పోయారా..?అని ఆయన కెటిఆర్‌ను నిలదీశారు. రిటైర్డ్ అధికారులతో రాజ్యం నడిపిన విషయాలు గుర్తుకు రావడం లేదా..? అని కెటిఆర్‌ను ఆది ప్రశ్నించారు.

## పార్లమెంట్‌లో బిసి బిల్లుకు ప్రధానిపై చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ఒత్తిడి తేవాలి

### త్వరలో వారికి వినతిపత్రాలు ఇస్తాం: ఎంపి ఆర్.కృష్ణయ్య

### ఎపి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గం తీర్మానం



అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య. చిత్రంలో ఎపి బిసి నేతలు వై.నాగేశ్వర్‌రావు, వై.నూకాలమ్మ తదితరులు

**హైదరాబాద్ (సైఫాబాద్), అక్టోబరు 23, ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో బిసి బిల్లును ప్రవేశపెట్టి చట్ట సభలలో 50 శాతం రిజర్వేషన్‌లను కల్పించాలని ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం, జిల్లాల అధ్యక్షుల సమావేశంలో ఎపి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఇందుకోసం ఎపి సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం కొణిదల పవన్‌కళ్యాణ్ అఖిల పక్షాన్ని, బిసి నాయకులను ఢిల్లీకి తీసుకువెళ్లి ప్రధాన మంత్రి నరేంద్రమోదీపై వత్తిడీ తీసుకు రావాలని కార్యవర్గం కోరింది. త్వరలో జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్య క్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో ఒక ప్రతినిధి బృందం సిఎం, డిసిఎంను కలిసి విజ్ఞప్తి చేస్తామని కార్య వర్గం తెలిపింది. ఈ మేరకు గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు, పవన్‌కళ్యాణ్ బిసిల పక్షాన నిలబడి పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టిస్తే చరిత్రలో నిలిచిపోతారని, ఈ బిల్లు నరే ంద్రమోదీ వల్లనే సాధ్యమవుతుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం బిసిల డిమాండ్లు, అభివృద్ధి విషయంలో తీవ్రంగా కృషి చేస్తున్నదని బిసిలకు చరిత్రలో నిలిచిపోయే విధంగా చారిత్రాత్మకమైన నిర్ణయాలను తీసుకుంటున్నదని, గత ప్రభుత్వాలు జనగణనలో కులగణన చేపట్టాలని ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని, కాని బిజెపి ప్రభుత్వం జనగణనలో కులగణన చేపట్టాలని చారిత్రాత్మకమైన నిర్ణయిం తీసుకుందని ఆయన గుర్తుచేశారు. సమావేశానికి ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు వై. నాగేశ్వర్‌రావు, ఇన్‌చార్జి వై.నూకాలమ్మ అధ్యక్షత వహించగా బిసి నాయకులు అనంతయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య పలువురు ఆంధ్రప్రదేశ్ నాయకులను వివిధ పదవుల్లో నియమించారు.

## బిసి బిడ్డను రౌడీషీటర్‌గా అవమానించడం అగ్రవర్ణకుల దురహంకారం

### నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** బిసి బిడ్డను రౌడీ షీటర్ అని అవమా నించడం బిఆర్‌ఎస్ అగ్రవర్ణ దురహంకారంకు నిదర్శనమని నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది బిసిల ఆత్మ గౌరవంపైన దాడిగా ఆయన అభివర్ణించారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ మంచి విద్యావంతులు, పేదలకు సహాయం చేసే గుణం ఉన్నవాడని ఆయన కొనియాడారు. ఆయనపై నీ అగ్రవర్ణ అహంకారాన్ని చూపిస్తావా అని కెసిఆర్‌పై ఎంపీ మల్లు రవి ఆగ్రహంవ్యక్తంచేశారు. నవీన్‌యాదవ్‌పైన కెసిఆర్ మాటలు సమస్త బిసిలకు అవమానపరిచినట్టే అని ఆయన అన్నారు. ఇది బిసి సమాజం గుర్తించాలని ఆయన సూచించారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ బిసిని నిలబడితే అతను గెలుస్తారు అని టాక్ రావడంతో బెంబేలెత్తుతున్న కెసిఆర్ ఇలా ప్రకటించారని అన్నారు..కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం కోసం ఒక బిసి బిడ్డకు టికెట్ ఇస్తే మీరు అగ్రవర్ణాలకు అందులో వలసవచ్చిన వారికి టికెట్ ఇచ్చి బిసిలపై విషం కక్కుతున్నావుమీరు ఎన్ని జిమ్మిక్కులు చేసినా జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ విజయాన్ని ఎవరు ఆపలేరని మల్లు రవి జోస్యం చెప్పారు.

## విఓఎలకు వేతనాలు పెంచాలి

### సమస్యలు పరిష్కరించేదాకా అండగా ఉంటాం

### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్ (ధర్నాచౌక్), అక్టోబరు 23, ప్రభాతవార్త:** విఒఎలకు తక్షణమే వేతనాలు 8 వేల నుంచి 26 వేలకు పెంచాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. గురువారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో విఒఎల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఐకేపీ విఒఎ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల సమయంలో మేము అధికారంలోకి వస్తే విఒఎల వేతనాలు 26 వేలకు పెంచుతామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అసలు అధికారంలోకి వస్తామనే నమ్మకం కాంగ్రెస్‌కు లేదని, అందుకే ఇష్టానుసారం హామీలు ఇచ్చారని, అనుకోకుండా తప్పుదారిన అధికారంలోకి వచ్చారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రికి సోనియమ్మ తప్ప తెలంగాణ సోయి లేదని, ప్రజలకు ఇచ్చిన హామీలు గుర్తులేవని విమర్శించారు. విఒఎ అక్కాచెల్లెళ్ల భయం భయంగా ఆందోళన చేయాల్సిన అవసరం లేదని, జీతం పెంచమని వేడు కోవల్సిన అవసరం లేదని, ఇచ్చిన హామీ ప్రకారం జీతం పెంచాలని పిడికిలెత్తి డిమాండ్ చేయాల్సిందేనన్నారు. విఒఎ ఆడబిడ్డలను ఇబ్బంది పెడితే ఊరుకో బోమని, వారి సమస్యలు పరిష్కారం అయ్యేవరకు జాగృతి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో తెలంగాణ ఐకేపీ విఒఎ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారిపెల్లి మాధవి, ప్రధాన కార్యదర్శి పట్టూరి తిరుపతి, ఏర్పుల నర్సింలు, ఎం.డి.మోహినొద్దీన్, విఒఎలు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థుల నుంచి రూ. 235 వసూలు

### నెలాఖరు వరకు బోర్డుకు చెల్లించాలి: కృష్ణఆదిత్య

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థుల నుంచి రూ. 235 వసూలు చేయనున్నారు. గుర్తింపు ఫీజుతోపాటు గ్రీన్ ఫండ్ పేరుతో విద్యార్థుల నుంచి వసూలు చేయాలని ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఆదేశాలు ఇచ్చారు. అందులో రూ. 220 గుర్తింపు ఫీజుగా, రూ. 15 గ్రీన్ ఫండ్‌గా వసూలు చేయాలని సూచించారు. అయితే ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు ఇందులో నుంచి మినహాయింపు ఇస్తున్నట్టు ఉత్తర్వులో పేర్కొన్నారు. ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో చేరిన ప్రతి విద్యార్థి నుంచి ఈ రెండు ఫీజులను వసూలు చేసి నేటి(శుక్రవారం) నుంచి ఈ నెలాఖరు(అక్టోబరు 31) నాటికి ఇంటర్ బోర్డు అకౌంట్‌లో ఆన్‌లైన్ ద్వారా ప్రిన్సిపాల్స్ చెల్లించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



## ఆయిల్ పామ్‌లో అంతర పంటగా పసుపు

### వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** ఆయిల్‌పామ్ తోటల్లో అంతర పంటగా పసుపు సాగుచేసే అవకాశాలను పరిశీలించాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. పసుపు బోర్డ్ సెక్రెటరీ ఎన్. భవానీశ్రీ హైదరాబాద్ సెక్రెటరియేట్‌లో గురువారం మంత్రితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న రకాలకు బదులుగా అధికంగా కుర్కు మిన్ ఉన్న విత్తనాలను సాగు చేయించే విధంగా పోత్సాహం చాలన్నారు. అలాగే పసుపు ఉత్పాదకాల మార్కెటింగ్‌పై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిందిగా సూచించారు. పసుపు ఉత్పత్తులకు ఫార్మా, ఆయుర్వేదంలో ఉన్న అవసరాల మేరకు మార్కెటింగ్ లింకేజీలు కల్పించాలని కోరారు. దీనిపై కార్యదర్శి స్పందిస్తూ కోత అనంతరం ఉపయోగపడే పసుపు ఉడకబెట్టే యంత్రాలు, పాలిషర్స్, గ్రైండర్లు లాంటి వాటిని రైతులకు సరఫరా చేస్తున్నట్లు వివరించారు. పసుపు రైతు ఉత్పత్తి సంఘాలను గుర్తించి వారికి 23 లక్షల రూపాయల వరకు రాయితీ కల్పిస్తున్నట్లు చెప్పారు. కోత అనంతరం పసుపులో అవసరమయ్యే పనిముట్లు, యంత్రాలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. తూర్పు, మధ్యమ దేశాలకు సరఫరా చేసే ఒక ప్రముఖ కంపెనీ నిజామాబాద్‌లో 10 ఎకరాల్లో ప్రాసెసింగ్ యూనిట్ స్థాపించేందుకు ముందుకు వచ్చిందని తెలిపారు.

## జమ్మూకాశ్మీర్‌లో తొలిసారి రాజ్యసభ ఎన్నికలు

### నాలుగు స్థానాలు కైవసం చేసుకోవాలని ఎన్సీ వ్యూహాలు



**శ్రీనగర్, అక్టోబరు 23:** కేంద్రపాలిత ప్రాంతంగా జమ్మూకాశ్మీర్ ఆవిర్భవించిన తర్వాత మొట్టమొదటిసారి రాజ్యసభ ఎన్నికలు జరుగుతున్నాయి. నేషనల్ కాన్ఫరెన్స్, బిజెపి మధ్యనే ఈ పోటీ జరుగుతోంది. రాష్ట్రంలోని నాలుగు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు మూడు నోటిషికేషన్లుగా విభజించారు. నేషనల్ కాన్ఫరెన్స్‌కు చెందిన చౌదరి మహ్మద్ రంజాన్ బిజెపి అభ్యర్థి ఆలిమహ్మద్ మీర్ నుంచి ఎకాఎకీ పోటీ ఎదుర్కొంటున్నారు. రెండోస్థానానికి నేషనల్ కాన్ఫరెన్స్ అభ్యర్థి సజ్జద్ కిచ్లూ బిజెపికి చెందిన రాకేష్ మహాజన్‌తోపోటీపడుతుంటే మూడో నోటిఫికేషన్‌లోకూడా రెండుస్థానాల్లో ఎన్సీ బిజెపిలు పోటీపడుతున్నాయి. ఫరూక్ అబ్దుల్లా పార్టీ ఆపార్టీ కోశాధికారి జిఎస్ ఓబరాయ్‌ను పోటీకి దించింది. బిజెపికి చెందిన సత్‌శర్మపై పోటీకి దించారు. నేషనల్ కాన్ఫరెన్స్ ఇపుడు తమ అందరు ఎమ్మెల్యేలకు విప్‌జారీచేసింది. పార్టీ అభ్యర్థులకే మద్దతివ్వాలని కోరింది. 41 మంది సభ్యులున్న నేషనల్ కాన్ఫరెన్స్ ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఒక సిపిఎం ఎమ్మెల్యే మద్దతుతో కొనసాగుతోంది. వీరుకాకుండా ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు కూడా ఉన్నారు. ఇక చివరిస్థానం మాత్రం ఏమీ చెప్పలేని స్థితి ఉంది. అసెంబ్లీలో 88 మంది ఎమ్మెల్యేలు ఉంటే ఎన్సీ కూటమికి 54 మంది ఉన్నారు.

బిజెపికి 28 మంది అసెంబ్లీ సభ్యులు న్నారు. జమ్ముకాశ్మీర్ బిజెపి చీఫ్ సత్‌శర్మ మూడోనోటీఫికేషన్‌లో రావడం కూడా వ్యూహాత్మకంగానే ఉంది. జెకెపిసి పార్టీకి చెందిన సజ్జద్ గనిలోనే తమ పార్టీ రాజ్యసభ ఎన్నికలనుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించడంతో సత్‌శర్మకు మద్దతు పెరిగిందనిఅ ంచనా. ముఖ్యమంత్రి ఓమర్ అబ్దుల్లామాత్రం తమ పార్టీ అన్నిస్థానాలను గెలుచుకుంటుందన్న ధీమాతో ఉన్నారు. ప్రతి బిజెపియేతర ఓటు కూడా నేషనల్ కాన్ఫరెన్స్‌కే పడుతుందని ఆయన ధీమా వ్యక్తంచేసారు. కాంగ్రెస్ పార్టీ రాకపోవడంపై మాట్లాడుతూ ప్రతి ఒక్క పార్టీకి సొంత విధానం ఉంటుందన్నారు. గురువారం నాటి సమావేశానికి సిపిఎం ఎమ్మెల్యే తరిగామి, స్వతంత్ర ఎమ్మెల్యేలు రావడంపై కేంద్ర మాజీ మంత్రి ఫరూక్ అబ్దుల్లా ధన్యవాదాలు తెలిపారు.



పోలీసులు అడ్డుకోవడంతో రాజ్‌భవన్ సమీపంలో బైఠాయించిన మాజీ ఐఎఎస్ చిరంజీవులు, యుగంధర్‌గౌడ్, ఐలి వెంకన్న, బైరు శేఖర్, తదితరులు

## బిసి బిల్లు ఆమోదించండి.. లేదంటే రాజీనామా చేయండి

### రాజ్‌భవన్ ముట్టడికి బిసి పొలిటికల్ జెఎసి యత్నం

**హైదరాబాద్,అక్టోబరు 23,ప్రభాతవార్త:** బిసి బిల్లును వెంటనే ఆమోదించాలని లేని పక్షంలో గవర్నర్ తన పదవికి రాజీనామా చేయాలని బీసీ పొలిటికల్ జేఏసీ డిమాండ్ చేసింది. ఈమేరకు గురువారం జెఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేస్తూ చలో రాజ్‌భవన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీసీ మేధావుల ఫోరం చైర్మన్ చిరంజీవులు, ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు కిరణ్ కుమార్, బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలరాజు గౌడ్, ఉస్మానియా యూనివర్సిటీ ఇన్చార్జి గణేష్ గౌడ్ తదితరులు ఈకార్యక్రమంలో మద్దతుగా పాల్గొన్నారు. ఖైరతాబాద్ నుంచి ర్యాలీగా వెళ్తున్న వీరిని రాజ్‌భవన్ రోడ్డులోని నర్సింగ్ కళాశాల వద్ద పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడే రోడ్డుపై వారు బైఠాయించడంతో కాసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. అనంతరం నలుగురు ప్రతినిధుల బృందాన్ని రాజ్‌భవన్‌లోకి అనుమతించడంతో వారు వెళ్లి గవర్నర్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చాలనే డిమాండ్‌చేస్తూ చలో రాజ్‌భవన్ జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన బీసీ 42 శాతం రిజర్వేషన్ల ఆర్డినెన్స్ గవర్నర్ సంతకం చేయకుండా జాప్యం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ బీసీ సంఘాల నాయకులు ఐలి వెంకన్న, దుర్గయ్య గౌడ్, సింగం నగేశ్, బైరు శేఖర్, పి.వి గౌడ్, గోటూరి రవీందర్, అంజన్న యాదవ్, దేవర శివ, ధర్మేంద్ర సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూజిలాండ్‌పై భారత్ మహిళల జట్టు విజయం

### 53 పరుగుల తేడాతో న్యూజిలాండ్ ఓటమి

### వర్షం ఆటంకంతో డిఎల్‌ఎస్ పద్ధతిలో మ్యాచ్



**నవిముంబయి, అక్టోబరు 23:** మహిళల వన్డే ఇంటర్నేషనల్‌లో భారత్ మహిళా జట్టు మరోసారి విజయం సాధించింది. 24వ మ్యాచ్‌గా డివైపాటిల్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో భారత మహిళలు 53 పరుగుల తేడాతో గెలిచారు. డక్‌వర్త్‌లూయిస్ పద్ధతిలోజరిగిన ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేపట్టిన భారత్ జట్టు 49 ఓవర్లలో మూడు వికెట్లనష్టానికిగాను 340 పరుగులుచేసింది. తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన న్యూజిలాండ్ మహిళల జట్టు 44 ఓవర్లలో ఎనిమిది వికెట్లనష్టానికి 271 పరుగులుమాత్రమే చేసింది. డిఎల్‌ఎస్‌విధానంలోజరిగిన ఈ మ్యాచ్‌లో భారత మహిళలు 53 పరుగుల తేడాతో విజయం సాధించారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్ చెలరేగింది. 48 ఓవర్ల తర్వాత వర్షం అంతరాయం కలిగించడంతో మ్యాచ్ 49 ఓవర్లకే కుదించారు. నిర్ణీతఓవర్లలో 340 పరుగులుచేసిన భారత ఇన్నింగ్స్ ముగిసాక మళ్లీ వర్షం కురిసింది. దీనితో న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌ను 44 ఓవర్లకు కుదించి డక్‌వర్త్‌లూయిస్‌ప్రకారం 325 పరుగులు లక్ష్యం నిర్దేశించారు. అయితే 271పరుగులు మాత్రమే చేయడంతో 53 పరుగుల తేడాతో భారత్ గెలిచినట్లు ప్రకటించారు. భారత బ్యాటర్లలో ఓపెనర్లు ప్రతీకరావల్ 134 బంతుల్లో 13 ఫోర్లు రెండు సిక్స్‌లతో 122పరుగులుచేసింది. స్మృతి మంధాన 95 బంతుల్లో 10 ఫోర్లు నాలుగు సిక్స్‌లతో 109 పరుగులు చేసింది. మొదటి వికెట్‌కు రికార్డుస్థాయిలో 201 బంతుల్లో 212 పరుగులు భాగస్వామ్యం నెలకొల్పారు. వన్‌డౌన్‌లో వచ్చిన జెమీమారోడ్రిగ్స్ 55 బంతుల్లో 11 ఫోర్లతో 76 పరుగులుచేసింది. ఈ ముగ్గురూ చెలరేగి ఆడటంతో4 5 ఓవర్లకే జట్టుస్కోరు 300 దాటింది. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా స్మృతి మంధాన నిలిచింది.

## రాష్ట్ర బ్యాంకుల్లో రూ.2,905 కోట్లు వదిలేసిన సొమ్ము

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** తెలంగాణ వ్యాప్తంగా ఉన్న బ్యాంకుల్లో వదిలేసిన సొమ్ము 2,905.10 కోట్ల రూపాయలు ఉన్నట్టు తేలడంతో మురిగిపోతున్నాయి. పదేళ్లుగా ఈ సొమ్ముకు ఎలాంటి లావాదేవీలు జరగడం లేదని రిజర్వ్ బ్యాంక్ గుర్తించింది. ఈ అనామత్తు సొమ్ము అంతా 78,53,607 ఖాతాల్లో ఉన్నట్లు లెక్క తేల్చింది. ఆగస్టు నెలాఖరు నాటికి ఈ మొత్తం సొమ్ము బ్యాంకుల్లో వృధాగా పేరుకుపోయాయి. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కెల్లా ఇటువంటి సొమ్ము ఎక్కువగా హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని బ్యాంకుల్లో ఉన్నాయి. అలాగే రాష్ట్రంలో ఉన్న 30 బ్యాంకుల్లో అత్యధికంగా స్టేట్ బ్యాంక్‌లోనే 21,61,529 ఖాతాల్లో 586.98 కోట్ల రూపాయలు మేర వదిలేసిన సొమ్ము ఉంది. దీనికి తర్వాత యూనియన్ బ్యాంక్‌లోని 20,70,208 ఖాతాల్లో 467.76 కోట్ల రూపాయలు ఉన్నాయి. ఈ నెల 13వ తేదీ నుండి డిసెంబరు 31 వరకూ బ్యాంకుల్లో వదిలేసిన ఇటువంటి ఖాతాలపై ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహిస్తున్నాయి. ఈ సేవద్వారాలో వినియోగించని ఈ సొమ్ము వెలుగులోకి వచ్చింది. రిజర్వ్ బ్యాంక్ నిబంధనల మేరకు బ్యాంకు ఖాతాలను పదేళ్లకు మించి లావాదేవీలు జరపకుండా ఉన్నట్లయితే వాటిల్లో ఉన్న సొమ్ము డిపాజిటర్స్ ఎడ్యుకేషన్ అండ్ అవేరినెస్ ఫండ్ (డీఈఏఎఫ్) ఖాతాకు బదిలీ అవుతుంది.

## ప్రాతఃస్మరణీయులు పోలూరి హనుమజ్జానకీ రామశర్మ

### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

### ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావుకు హనుమజ్జానకీ రామశర్మ సాహితీ పురస్కారం ప్రదానం



ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావును పురస్కారంతో సత్కరిస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, కె.వి.రమణాచారి, వరప్రసాదరెడ్డి, పద్మనాభరావు, జె.చెన్నయ్య తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), అక్టోబరు 23, ప్రభాతవార్త :** పుంభావ సరస్వతి బ్రహ్మశ్రీ పోలూరి హనుమజ్జానకీ రామశర్మ ప్రాతఃస్మరణీయులని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. తనకు తెలుగుభాషా సాహి త్యం పట్ల మక్కువ పెరిగేలా రామశర్మ చేశారని, రాజకీయ జీవితంలో వివిధ అంశాల పట్ల అవగాహన, ధాటిగా మాట్లాడే నేర్పు గురువు ప్రేరణతోనే వచ్చిందని సగర్వంగా చెప్పగలన న్నారు.

గురువుగారి పేరిట ఏర్పాటు చేసిన పురస్కారాన్ని సుప్రసిద్ధ ప్రవచనకర్త, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావుకు అంద జేయడం చాలా ఆనందంగా ఉందని వెంకయ్య నాయుడు తెలిపారు. త్రికరణశుద్ధిగా ధర్మాన్ని నమ్మి, ఆచరిస్తూ తన ఆధ్యాత్మిక ప్రసం గాలు, ప్రవచనధారలతో యువతరాన్ని సైతం ఆకట్టు కుంటున్న చాగంటి వారు అభినందనీయుల న్నారు. వెంకయ్య నాయు డు తెలంగాణ సారస్వత పరిషత్తులో నెలకొల్పిన ఎండోమెంట్ నుండి ప్రతీయేటా బహూకరించే హనుమజ్జానకీ రామశర్మ సాహితీ పురస్కార ప్రదానోత్సవం మంగళ వారం డా. కె.వి.రమణా చారి సభాధ్య క్షతన జరిగింది. ఈ ఉత్సవంలో ఎం.వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని డా. కె.వి.రమణాచారి, విశిష్ట అతిథులు డా. కె.ఐ.వర ప్రసాదరెడ్డి, డా. ఆర్. అనంతపద్మ నాభరావు, పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జె.చెన్నయ్యలతో కలిసి పురస్కారాన్ని చాగంటి కోటేశ్వరరావుకు అందజేశారు. ఈ పురస్కారంతో పాటు 25వేల రూపాయల నగదు, జ్ఞాపిక, ప్రశంసాపత్రం, శాలువాతో ఘనంగా సత్కరించి ప్రసంగించారు. తెలుగు భాషాభివృద్ధికి, సమాజం లో సానుకూల మార్పుకోసం కృషిచేసిన వారిని గౌరవించుకోవడం, తెలుగుభాషా, సాంస్కృతిక జ్యోతుల్ని ముందుతరాలకు చేర వేయడం కోసమే ఈ అవార్డును ఏర్పాటు చేసినట్లు వెంకయ్య నాయుడు పేర్కొన్నారు.

చెన్నయ్య సభకు స్వాగతం పలుకగా అధ్యక్షోప న్యాసంలో ప్రాచీన భాషా కేంద్రం అభ్యుదయ మార్గంలో పయనిం చేందుకు వీలుగా కృషి చేయాలని కె.వి. రమణాచారి వెంకయ్య నాయుడును కోరారు. చివరిగా చాగంటి తన స్పందనను తెలిపారు.

## సింగరేణిలో ఖనిజ ప్రాసెసింగ్ యూనిట్

### ఎన్‌ఎఫ్‌టిడిసితో ఒప్పందం: సంస్థ సిఎండి బలరామ్

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** సింగరేణి వ్యాపార విస్తరణ చర్యలో భాగంగా కీలక ఖనిజ రంగంలో మరో ముందడుగు వేసింది. సింగరేణి ప్రాంతంలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ గుర్తించి ఉత్పత్తి చేయడానికి ఒక ప్రయోగాత్మక ప్లాంటు నిర్మాణం చేపట్టాలని నిర్ణయించినట్లు సంస్థ సిఎండి ఎన్ బలరామ్ వెల్లడించారు. ఈ మేరకు హైదరాబాద్ సింగరేణి భవన్ లో గురువారం కేంద్ర ప్రభుత్వ అధికారిక పరిశోధన సంస్థ నాన్ ఫెర్రస్ మెటీరియల్స్ టెక్నాలజీ డెవలప్ మెంట్ సెంటర్‌తో (ఎన్‌ఎఫ్‌టిడిసి) ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందాలపై బలరామ్, ఎన్‌ఎఫ్‌టిడిసి డైరెక్టర్ బాలసుబ్రమణియన్ సంతకాలు చేశారు. ఈ సందర్భంగా బలరామ్ మాట్లాడుతూ సింగరేణి ప్రాంతంలో లభ్యమవుతున్న రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉనికిని తెలుసుకోవడానికి, ఉత్పత్తి చేయడానికి ప్రయోగాత్మకంగా ఒక ప్లాంట్‌ను కొత్తగూడెం ప్రాంతంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీనికి సంబంధించిన సాంకేతిక సహాయాన్ని ఎన్.ఎఫ్.టి.డి.సి సంస్థ నుంచి తీసుకుంటున్నామన్నారు. ఈ ప్రయోగాత్మక ప్లాంట్ లో సింగరేణి ఓవర్ బర్డెన్ మట్టితో పాటు, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి వెలువడే ఫ్లై యాష్, ఇతర వేస్ట్ మెటీరియల్స్ లోను లభ్యమయ్యే రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ను గుర్తిస్తామని చెప్పారు. అంతేకాకుండా ప్రయోగాత్మకంగా వీటిని ఉత్పత్తి చేయడం కూడా జరుగుతుందన్నారు. రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ లభ్యతా శాతం, ఉత్పత్తికి గల అవకాశాలు, వ్యాపార కోణంలో లాభదాయకత తదితర విషయాలను దృష్టిలో పెట్టుకొని తదుపరి పెద్ద ఎత్తున ప్లాంట్లను ఏర్పాటు చేసే అవకాశం ఉందన్నారు. బాలసుబ్రమణియన్ మాట్లాడుతూ సింగరేణిలో తాము ఇప్పటికే పరిశోధనలు ప్రారంభించామన్నారు. కొన్ని కీలక ఖనిజాలు ఓవర్ బర్డెన్ మట్టిలోనూ, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి వెలువడే ఫ్లై యాష్ లోను ఉన్నట్లు గుర్తించామని వెల్లడించారు. కొత్తగా స్థాపించనున్న పైలట్ ప్లాంటు ద్వారా మరింత సమగ్రమైన సమాచారం లభించనుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కరోజే రూ.1.02 లక్షల కోట్ల యుపిఐ చెల్లింపులు!



**న్యూఢిల్లీ, అక్టోబరు 23:** దీపావళి సీజన్‌లో ఈ ఏడాది భారతదేశ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ యూపీఐ సరికొత్త చరిత్ర సృష్టించింది. ఈనెల 18న ఒక్కరోజే రికార్డు స్థాయిలో 75.4 కోట్ల లావాదేవీలు జరిగాయని, వాటి మొత్తం విలువ రూ. 1.02 లక్షల కోట్లుగా నమోదైందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం వెల్లడించారు. జీఎస్టీ రేట్ల తగ్గింపుతో వినియోగదారుల కొనుగోలు శక్తి పెరగడమే ఈ రికార్డుకు ప్రధాన కారణమని ఆమె తెలిపారు. ధన్‌తేరస్ నుంచి దీపావళి మధ్య మూడు రోజుల పాటు సగటున రోజుకు 73.69 కోట్ల యూపీఐ లావాదేవీలు జరిగాయని, గత నెలతో పోలిస్తే ఇది చాలా ఎక్కువని ఆర్థిక మంత్రి వివరించారు. జీఎస్టీ రేట్ల తగ్గింపు సామాన్యులకు ఎంతో మేలు చేసింది. వారి చేతిలో డబ్బు మిగలడంతో ఈ పండగకు అధికంగా కొనుగోళ్లు చేశారు. దీనివల్ల ఈ ఏడాది రిటైలర్లకు నిజమైన దీపావళి వచ్చిందని ఆమె వ్యాఖ్యానించారు. కృత్రిమ వజ్రాల నుంచి దుస్తుల వరకు, గృహాలంకరణ వస్తువుల వరకు అన్ని విభాగాల్లోనూ అమ్మకాలు జోరుగా సాగినట్లు ఆమె పేర్కొన్నారు. వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) 2.0ను అమలు చేయడం ద్వారా దేశ వృద్ధికి కొత్త ఊపు వచ్చిందని నిర్మలా సీతారామన్ అభిప్రాయపడ్డారు. పన్నుల విధానం సరళతరం కావడం, కుటుంబాల కొనుగోలు శక్తి పెరగడం ఇందుకు దోహదపడిందని తెలిపారు. మరోవైపు, ఈ ఏడాది దీపావళి అమ్మకాలు ఆల్ టైమ్ రికార్డు సృష్టించాయని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (సీఏఐటీ) తెలిపింది. నవరాత్రుల నుంచి దీపావళి వరకు మొత్తం రూ. 6.05 లక్షల కోట్ల అమ్మకాలు జరిగాయని, ఇది భారత వాణిజ్య చరిత్రలోనే అత్యధికమని పేర్కొంది. 2024లో ఇదే సమయంలో జరిగిన రూ. 4.25 లక్షల కోట్ల అమ్మకాలతో పోలిస్తే ఇది 25 శాతం అధికం. మొత్తం అమ్మకాల్లో దాదాపు 85 శాతం వాటా సాధారణ రిటైల్ దుకాణాలదే కావడం గమనార్హం. జీఎస్టీ తగ్గింపు వల్లే అమ్మకాలు పెరిగాయని సర్వేలో పాల్గొన్న 72 శాతం మంది వ్యాపారులు చెప్పడం విశేషం.

## పూర్తి స్థాయిలో ప్రాయోజిత పథకాల అమలు

### కేంద్రం నుండి వీలైనన్ని గ్రాంట్లు రాబట్టే యోచన

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** కేంద్రం అమలు చేస్తున్న ప్రాయోజిత పథకాలను రాష్ట్రంలో పూర్తి స్థాయిలో అమలు చేయాలని తెలంగాణ సర్కార్ యోచిస్తోంది. తద్వారా సాధ్యమైనన్ని ఎక్కువ నిధులను రాబట్టాలనే ప్లాన్‌లో రాష్ట్ర సర్కార్ ప్రయత్నాలు చేస్తోంది. ఇందుకు అనుగుణంగా కేంద్రం నుండి వీలైనన్ని గ్రాంట్లు రాష్ట్రానికి అందేలా ఆర్థిక శాఖ ప్రణాళికలు రూపొందిస్తోంది. ఇప్పటి వరకూ కేంద్ర ప్రాయోజిత పథకాను రాష్ట్రంలో సక్రమంగా అమలు చేయకపోవడంతో పాటు, వాటికి రాష్ట్ర వాటాగా కేటాయించాల్సి న నిధులు జత చేయకపోవడంతో పలు సందర్భాలో కేంద్ర నిధులు మంజూరు కావడం లేదు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఇక నుండి అటువంటి నిర్లక్ష్యం జరగకుండా సకాలంలో కేంద్ర నిధులకు రాష్ట్ర మ్యాచింగ్ గ్రాంట్లు కలిపి ప్రాయోజిత పథకాల నిధులు సకాలంలో విడుదలయ్యేలా చర్యలు తీసుకోనుంది. ఇందుకు కేంద్రం సింగిల్ నోడల ఏజెన్సీ ద్వారా సిస్టమ్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ క్విక్ ట్రాన్ఫర్ విధానాన్ని తీసుకొచ్చింది. ఇందులో కేంద్ర, రాష్ట్ర ఆర్థిక శాఖలు, రిజర్వ్ బ్యాంక్‌కు చెందిన ఈ కుబేర్ వ్యవస్థలు కలిసి పనిచేయనున్నాయి. ఆయా ప్రాయోజిత పథకలను అమలు చేసే కేంద్ర శాఖలతో పాటు, రాష్ట్ర శాఖలు ప్రత్యేక ఖతాలను తెరచి వాటి ద్వారా లావాదేవీలు నిర్వహిస్తాయి. ఈ విధానం అమలు కోసం రాష్ట్రంలో ఖజానా శాఖలో ప్రత్యేక యూనిట్‌ను ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రాయోజిత పథకాల నిధుల పర్యవేక్షణ కోసం అకౌంట్ రెండరింగ్ యూనిట్‌ను కూడా అందుబాటులోకి తెచ్చారు.

## టేకాఫ్ అయిన కొద్దిసేపటికే దగ్ధమైన ప్రైవేటు విమానం

**కారకాస్, అక్టోబరు 23:** విదేశాల్లో జరుగుతున్న విమానప్రమాదాలు చూస్తుంటే విమానప్రయాణం అంటేనే భయం కలుగుతున్నట్లుగా ఉంది. సాంకేతిక సమస్యలు, మానవ తప్పిదాలతో విమానాలుప్రమాదాలకు గురవుతున్నాయి. తాజాగా వెనిజులాలో ఘోర విమానప్రమాదం చోటుచేసుకుంది. గాల్లోకి టేకాఫ్ అయిన క్షణాల్లోనే కుప్పకూలిపోయింది. వెనుజులాలోని టచిరా రాష్ట్రంలోని పారామిల్లో విమానాశ్రయంనుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఒక ప్రైవేటు పిఎ-31 విమానం కుప్పకూలిపోయింది.

ఈ ప్రమాదంలో విమానంలోని ఇద్దరు వ్యక్తులు మరణించగాఇ మరో ఇద్దరు గాయపడ్డారు. ఇందుకు సంబంధించిన విడియో వైరల్ అయింది. ప్రమాదానికి గురైన విమానం ట్విన్ ఇంజన్ వైపర్ పిఎ 31టివన్ అని అధికారులు చెప్పారు. వెనిజులా కాలమానం ప్రకారం ఉదయం 9.42 గంటలకు టేకాఫ్ అయ్యే ప్రయత్నంలోనే విఫలం అయింది. టేకాఫ్ అయిన కొంతసేపటికే పట్టుకోల్పోయి గాల్లో పల్టీలు కొట్టి రన్‌వేను ఢీకొట్టడంతో మంటలు చెలరేగాయి.



## లిక్కర్‌పై కెటిఆర్ మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది

### వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు విమర్శ

**హైదరాబాద్, అక్టోబరు 23,ప్రభాతవార్త:** లిక్కర్‌పై కెటిఆర్ మాట్లాడితే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ఆరోపించారు. గురువారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కెటిఆర్ కు లిక్కర్ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని అన్నారు. కెసిఆర్ కుటుంబం అంటేనే లిక్కర్ మాఫియాగా రూపాంతరం చెంది దేశంలోనే తెలంగాణ కు విలువ లేకుండా చేశారని ఆయన దుయ్యబట్టారు.టెండర్ లు కాకుండానే లిక్కర్ కుంభకోణం జరిగిందని కెటిఆర్ ఇష్టమున్నట్టు మాట్లాడు తున్నారని ఆవేదన చెందారు.మీ దగ్గర ఏమైనా ఆధారాలు ఉన్నాయా.టానిక్ పేరుతో మీరు, సంతోశ్ రావ్ కలిసి అడ్డగోలు మద్యం వ్యాపారం చేయలేదా అని నిలదీశారు. కెటిఆర్ సిగ్గులేకుండా మాట్లాడుతున్నార దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టు ఉందని .టానిక్ పేరుతో మీరు ఎంత దోసుకున్నారో నిరూపిస్తామని ఆయన అన్నారు.జూబ్లీహిల్స్ గుడిలో ప్రమాణం చేద్దామా అని సవాల్ విసిరారు.సిఎం అల్లుడు ఉన్నారని అంటూ అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. ఇష్టమున్నట్టు మాట్లాడితే తగిన చర్యలు ఉంటాయి.మద్యం టెండర్లు జరగలేదు అక్రమాలు లేవని అన్నారు. రిజ్వీ మంచి అధికారి ఆయన తన ఇష్టంతోనే విఆర్ఎస్ తీసున్నారు. ఎక్కడ అవినీతి జరగలేదని అన్నారు. ఇష్టమున్నట్టు కేటీఆర్ మాట్లాడితే తగిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# తిరుమలలో రెండురోజుల వైకుంఠద్వార దర్శనాలకే మొగ్గు!

### ఆగమ సలహాదారులతో కీలక సమావేశంలోనూ ఇదే చర్చ

**తిరుమల, అక్టోబరు 23 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలోని వైకుంఠద్వార దర్శనాలను రెండురోజులు (వైకుంఠ ఏకాదశి,ద్వాదశి ఘడియలు)మాత్రమే పరిమితం చేసే దిశగా సమాలోచనలు జరిగినట్లు తెలుస్తోంది. 2021 సంవత్సరంలో అమలైన తరహాలోనే ఈ ఏడాది కూడా రెండురోజులు వైకుంఠద్వారాలను తెరచి భక్తులకు దర్శనాలు చేయించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ విషయంపై ఈనెల 28వతేదీ తిరుమలలో జరగనున్న టిటిడి బోర్డు సమావేశంలో స్పష్టత రానుంది. ఈ ఏడాది డిసెంబర్ 30వతేదీ వైకుంఠ ఏకాదశి, 31న వైకుంఠద్వాదశి ఘడియలు.గతంలో మాదిరి రెండురోజులకే పరిమితం చేయాలనేది టిటిడి బోర్డు, అధికారులు, ఆగమసలహామండలి ఇప్పటికే ఒక అభిప్రాయానికి వచ్చిందనేది విశ్వసనీయ సమాచారం. వైష్ణవ ఆలయాల్లో ఉత్తరవైకుంఠ ద్వార దర్శనం ఉంటుంది. తిరుమల ఆలయంలో వైకు:ఠద్వారం మాత్రమేననేది పండితుల వివరణ. ఈ నేపథ్యంలో మోక్షమార్గం వైకుంఠద్వారాలను ఏకాదశి, ద్వాదశి ఘడియల్లో మాత్రమే తెరచి దర్శనం చేయించడం మంచిదనే అభిప్రాయంతో ఉన్నారనేది తెలుస్తోంది. గతంలో ఆ రెండురోజుల్లో సుమారు 1.80లక్షలమంది వరకు సామాన్యభక్తులకు దర్శనాలు చేయించిన సందర్భాలు ఉన్నాయి. 2021వ సంవత్సరంలో అప్పటి వైసిపి ప్రభుత్వంలోని టిటిడి బోర్డు ఎక్కువమంది సామాన్యభక్తులకు వైకుంఠద్వార దర్శనం కల్పించాలనే ఉద్దేశ్యంతో తమిళనాడు శ్రీరంగంలోని ఆలయంలో ఉన్న విధానాన్ని తిరుమల ఆలయంలోనూ అమలుచేసి పదిరోజులు ద్వారాలను తెరచివుంచి దర్శనం కల్పించేలా చూస్తున్నారు. పదిరోజులు దర్శనాలకు దాదాపు ఏడెనిమిదిలక్షలమంది వరకు భక్తులకు మోక్షమార్గం దర్శనం చేయించారు. ఇదే విధానం కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత సామాన్యభక్తులకు వైకుంఠద్వార దర్శనం ముక్తి కల్పించాలనే అమలుచేసేలా చూశారు. ఈ ఏడాది జనవరి 10వతేదీ వైకుంఠ ఏకాదశి,11న ద్వాదశి ఘడియల్లో భక్తులను అనుమతించేందుకు తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో జారీచేసిన సర్వదర్శన టోకెన్ విధానంలో భక్తులు భారీగా రావడంతో తోపులాటతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయారు. యాభైమందికిపైగా తీవ్రంగా క్షతగాత్రులయ్యారు. అప్పట్లోనే ఈ విషయంపై భక్తుల నుండి వచ్చిన విజ్ఞప్తులు,వాదనలతో సిఎం చంద్రబాబునాయుడు ఒకింత అసహనం వ్యక్తం చేశారుకూడా. గత ప్రభుత్వం అమలుచేసిన విధానం కొనసాగించాలని ఏముంది?బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తారా? ఆలోచన చేయరా అని టిటిడి అధికారులపై తీవ్రస్థాయిలో ఆగ్రహం చెందారు. టిటిడిలో ప్రస్తుత బోర్డు ఛైర్మన్ బిఆర్‌నాయుడు ,అధికారులు పూర్తిగా సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలు, సూచనల మేరకు పాలన సాగిస్తున్నారు. అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు. సామాన్యభక్తులకు మరింత సౌకర్యంగా దర్శనాలు, వసతి కల్పిం చేందుకు కదులుతున్నారు. ఇప్పుడు ఈ ఏడాది వైకుంఠద్వార దర్శనాలను రెండురోజులకే పరిమి తం చేయాలనేది టిటిడి బోర్డు, ఆగమ సలహామండలి, టిటిడి అధికారులు నిర్ణయంతో ఉన్నారు.

# కొన్ని సంవత్సరాల పాటు మీతో ఉండిపోతుంది అప్రీషియేట్ మీట్‌లో స్టార్ బాయ్

**స్టార్‌బాయ్ సిద్దు జొన్నల గడ్డ**



స్టార్ బాయ్ సిద్ధు జొన్న లగడ్డ లేటెస్ట్ రాడికల్ బ్లాక్ బస్టర్ 'తెలుసు కదా'. మిరాయ్ లాంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ తర్వాత పీపుల్‌మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి, రాశిఖన్నా హీరోయిన్స్. ప్రముఖ స్టైలిస్ట్‌ఫిల్మ్ మేకర్ నీరజా కోన దర్శకత్వం వహించారు. అక్టోబర్ 17న గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ రెస్పాన్స్‌తో హౌస్ ఫుల్‌గా రన్ అవుతుంది. ఈ సందర్భంగా మేకర్స్ అప్రిషియేషన్ మీట్ నిర్వహించారు. అప్రిసియేషన్ మీట్ లో స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ,మీడియాకి థాంక్ యు. టిల్లు రిలీజ్ అయినప్పుడు ఎక్సైట్మెంట్ ఫీల్ అయ్యాను. టిల్లు స్క్వేర్ రిలీజ్ అయిన తర్వాత ఒక కాన్ఫిడెన్స్ ఫీల్ అయ్యాను. జాక్ రిలీజ్ అయిన తర్వాత ఎమోషనల్ లాస్ ఫీల్ అయ్యాను. వీటన్నిటికంటే ఒక ఇంపార్టెంట్ ఫీలింగు తెలుసు కదా రిలీజ్ అయిన తర్వాత ఫీలయ్యాను. ఒక మనశ్శాంతిని ఫీలయ్యాను. ఈ సినిమా నన్ను ప్రశాంతంగా పడుకునేలా చేసింది. దీనికి అందరికంటే ముందుగా డైరెక్టర్ నీరజ కోనకి థాంక్స్ చెప్పాలి. నితిన్ అన్నకి థాంక్స్ చెప్పాలి. ఈ కథకు నేనైతేనే కరెక్ట్‌గా ఉంటుందని నాకు కనెక్ట్ చేశారు. నీరజ్ నేను అనుకున్న ఆలోచనలు తను చాలా గొప్పగా తీసుకుని ఈ కథలో ఇంప్లిమెంట్ చేసుకున్నందుకు తనకు థాంక్స్ చెప్పాలి. ఈ సినిమానే అందరు రాడికల్ అనుకుంటున్నారు. కానీ తన నెక్స్ట్ సినిమాలో ఓపెనింగ్ సీక్వెన్స్ చూస్తే మామూలుగా ఉండదు. మా విజన్ సపోర్ట్ చేసిన నిర్మాత విశ్వకి థాంక్యూ. ఆయన డబ్బు గురించి ఆలోచించలేదు. ఒక మంచి సినిమా తీద్దామని ముందుకు వచ్చారు. తమన్ ఫెంటాస్టిక్ మ్యూజిక్ ఇచ్చారు. ఈ ఆల్బమ్ నా కెరీర్లో ఎప్పటికీ మిగిలిపోతుంది. నవీన్ నూలి సినిమాని అద్భుతంగా ఎడిట్ చేశారు. అవినాష్ అద్భుతమైన ప్రొడక్షన్ డిజైన్ చేశారు. హర్ష శ్రీనిధి రాశి ఈ ముగ్గురు కూడా స్పెషల్ థాంక్స్. అద్భుతంగా పెర్ఫార్ చేశారు. ఈ సినిమాకి పనిచేసిన మమ్మల్ని అప్రిషియేట్ చేయడానికి వచ్చిన సందీప్‌కి ఎస్ కే ఎన్‌కి బండ్ల గణేష్‌కి కోన వెంకట్ కి, రవికి, శశికి థాంక్యూ. తెలుసు కదా థియేటర్స్‌లో వుంది. ఇది పక్కా మాస్ సినిమా. థియేటర్స్ కి వెళ్లి చూడండి. ఈ సినిమా మీకు నచ్చుతుంది. మీకు గుర్తుండి పోతుంది. కొన్ని సంవత్సరాలు పాటు మీతో ఉండి పోతుంది. ఈ సినిమాని చూసి అప్రిషియేట్ చేసిన అందరికీ థాంక్యూ. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ, ఈ సినిమాకి మంచి విజయాన్ని అందించిన ఆడియన్స్ కి కృతజ్ఞతలు. ఈ సినిమాకి చాలా మంచి రివ్యూస్ వచ్చాయి. అందరు కంటెంట్‌ని చాలా డీటెయిల్ గా అనలైజ్ చేశారు. అది మాకు చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఇలాంటి యూనిక్ పాయింట్ మీద కొత్త డైరెక్టర్‌కి సిద్దు అవకాశం ఇవ్వడం అనేది గొప్ప విషయం. మేము ఒక యూనిక్ స్టోరీని చెప్పాము. చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. సినిమాని తప్పకుండా అందరూ చూడాలని కోరుకుంటున్నాను.డైరెక్టర్ నీరజకోన మాట్లాడుతూ, మాకు సపోర్ట్ చేయడానికి వచ్చిన అందరికీ థాంక్యూ. ఈ సినిమాకి సిద్దు బ్యాక్ బోన్. ఒక డెబ్యూ డైరెక్టర్‌గా నన్ను బిలివ్ చేసిన నిర్మాత విశ్వప్రసాద్‌కి ధన్యవాదాలు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీలో నా జర్నీ ప్రారంభమైంది. డిఓపి జ్ఞానసాగర్, తమన్ ఈ సినిమాకి చాలా బిగ్ టెక్నికల్ సపోర్టు. తమన్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. పాటలన్నీ చాలా సూపర్ హిట్. మా డైరెక్షన్ డిపార్ట్మెంట్‌కి, అందరికీ కృతజ్ఞతలు. రామజోగయ్య శాస్త్రి మాట్లాడుతూ, ఇందులో సీమంతం సాంగ్ రాశాను. ఇది చాలా కొత్త కథ.చాలా అద్భుతంగా తీశారు. టీజర్ దగ్గర్నుంచి ఈ సినిమాలో సిద్దు మార్క్ కనిపించింది. చూస్తున్నప్పుడు చాలా ఆనందంగా అనిపిస్తుంది. ఈ విజయంలో భాగస్వామ్యం అయినందుకు చాలా ఆనందంగా ఉంది.పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఇలాంటి మరెన్నో అద్భుతమైన సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను. మూవీ యూనిట్ అందరూ ఈ వేడుకలో పాల్గొన్నారు.



# 'ఇట్లు మీ ఎదవ' చిత్రం నుంచి 'ఉన్నట్ట మరి లేనట్ట' సాంగ్ రిలీజ్


త్రినాథ్ కఠారి హీరోగా ఆయన స్వీయ దర్శకత్వంలో సంజీవని ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మాత బళ్లారి శంకర్ నిర్మిస్తున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ ఇట్లు మీ ఎదవ. తెలుగు అమ్మాయి సాహితీ అవాంచ హీరోయిన్ గా నటిస్తున్నారు. వెయేళ్ళు ధర్మంగా వర్ధిల్లు అనేది ట్యాగ్ లైన్. ఈ సినిమా టైటిల్ గ్లింప్స్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది.ఆర్పీ పట్నాయక్ ఈ సాంగ్ ని అద్భుతమైన మెలోడీగా కంపోజ్ చేశారు. పూర్ణాచారి ఆకట్టుకునే లిరిక్స్ రాశారు. చరణ్, శృతిక సముద్రాల వోకల్స్ మెస్మరైజ్ చేశాయి. సాంగ్ కి చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ,ఇట్లు మీ ఎదవ టైటిల్ చాలా కొత్తగా వుంది. ఉన్నట్ట మరి లేనట్ట సాంగ్ చాలా అద్భుతంగా వుంది. ఆర్పీ పట్నాయక్ : ఎక్స్ట్రార్డినరీగా కంపోజ్ చేశారు. త్రినాథ్, సాహితీ జోడి చాలా బావుంది. ప్రొడ్యూసర్ శంకర్, డిఓపి జగదీష్ నాకు మంచి మిత్రులు. టీమ్ అందరికీ ఆల్‌దివెరీ బెస్ట్ చెప్తూ ఈ సినిమా విజయవంతం కావాలని కోరుకుంటున్నాను అని చెప్పారు.ఈచిత్రంలో తనికెళ్ల భరణి, గోపరాజురమణ, దేవీ ప్రసాద్, సురభి ప్రభావతి, మధుమణి, తాగుబోతు రమేష్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకులు పట్నాయక్ మ్యూజిక్ అందించడం విశేషం. జగదీష్ చీకటి డీవోపీగా పని చేస్తున్న ఈ చిత్రానికి ఉద్ధవ్. ఎడిటర్. ఈచిత్రం షూటింగ్ పూర్తయింది. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. తారాగణం: త్రినాధ్ కఠారి, సాహితీ అవాంచ, తనికెళ్ల భరణి, గోపరాజు రమణ, దేవీ ప్రసాద్, నవీన్ నేని, సురభి ప్రభావతి, మధుమణి, తాగుబోతు రమేష్, చలాకీ చంటి, జబర్దస్త్ నూకరాజు, జెమినీ సురేష్, డీడీ శ్రీనివాస్, రామజగన్. టెక్నికల్ టీం: రచన, దర్శకత్వం: త్రినాధ్‌కఠారి, నిర్మాత: బళ్లారి శంకర్‌బ్యానర్: సంజీవని ప్రొడక్షన్స్ డీవోపీ: జగదీష్ చీకటి సంగీతం.. పట్నాయక్‌ఎడిటర్: ఉద్ధవ్.ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: మల్లికార్జున్, లైన్ ప్రొడ్యూసర్: బృంధావన్ కేతిరెడ్డి: కాస్ట్యూమ్ డిజైనర్: బృందావర్ధని అవ్వారుపీఆర్వో: తేజస్వి సజ్జా.

# 'మన శంకరవరప్రసాద్ గారు' షూటింగ్‌లో జాయిన్ అయిన విక్టరీ వెంకటేష్



మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మన శంకర వర ప్రసాద్ గారు. హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం 2026 సంక్రాంతి పండుగకు ప్రేక్షకుల ముందుకు రానుంది. కామెడీ, ఎమోషన్, మాస్ ఎలిమెంట్స్ కలగలిపిన ఈ సినిమా పండగ సీజన్‌కు పర్ఫెక్ట్ ట్రీట్. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల నిర్మించిన ఈ చిత్రాన్ని అర్చన సమర్పిస్తున్నారు.ఎఫ్2 ఎఫ్3లాంటి లాఫ్ రయాట్స్ ఇచ్చిన అనిల్ రావిపూడి, 'మన శంకర వర ప్రసాద్ గారు'మరోసారి విక్టరీ వెంకటేశ్‌తో జట్టుకట్టారు. ఐకానిక్ హీరోస్ చిరంజీవి - వెంకటేశ్ ఒకే ఫ్రేమ్‌లో కనిపించడం అభిమానులకు డబుల్ ఫెస్టివల్. ఈ సినిమాలో వెంకటేశ్ లెంగ్తీ, క్రూషియల్ పాత్రలో కనిపించనున్నారు. ప్రస్తుతంహైదరాబాద్‌లోని భారీ సెట్‌లో షూటింగ్ జరుగుతోంది. వెంకటేశ్ ఈరోజు షూట్‌కి జాయిన్ అయ్యారు. చిరంజీవి - వెంకటేశ్‌లపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. మేకర్స్ విడుదల చేసిన వీడియోలో చిరంజీవి సంతోషంగా వెంకటేశ్‌ను వెల్‌కమ్ చెబుతుండగా, వెంకటేశ్ తన మిత్రుడైన మెగాస్టార్ ను స్నేహంగా పలకరిస్తూ కనిపించారు. సెట్‌లో పండగ వాతావరణం స్పష్టంగా తెలుస్తోంది. 'మన శంకరవరప్రసాద్‌గారు' తెలుగు సినిమాలో బిగ్గెస్ట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. ఈచిత్రం మ్యూజిక్ జర్నీ అట్టహాసంగా ప్రారంభ మైయింది. ఫస్ట్‌సింగిల్ మీసాల పిల్ల బ్లాక్‌బస్టర్ హిట్ అయ్యింది. ఈసాంగ్ లో చిరంజీవి ప్లే ఫుల్ అవతార్‌లో నయనతారను ఆటపట్టిస్తూ స్క్రీన్ పై అద్భుతమైన కెమిస్ట్రీని షేర్ చేసుకున్నారు. ఈ చిత్రానికి సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియోసంగీతం అందించగా,సమీర్ రెడ్డి సినిమా టోగ్రాఫర్‌గా, తమ్మిరాజు ఎడిటర్‌గా, ఎఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు.

# 'మాస్ జాతర' నుండి 'సూపర్ డూపర్' పాట విడుదల



'మాస్ జాతర'చిత్రం నుండి మాస్ గీతం 'సూపర్ డూపర్' విడుదల 'సూపర్ డూపర్' గీతంతో మాస్ విందు ఇచ్చిన 'మాస్ జాతర' చిత్ర బృందం 'మాస్ జాతర' చిత్రం నుండి ఇప్పటికే విడుదలైన 'తు మేరా లవర్', 'ఓలే ఓలే', 'హుడియో హుడియో' గీతాలు శ్రోతలను శేషంగా ఆకట్టుకొని, సామాజిక మాధ్యమాల్లో ఉర్రూతలూగించాయి. తాజాగా చిత్ర బృందం, నాలుగో గీతంగా ఉత్సాహభరితమైన మాస్ పాట 'సూపర్ డూపర్‌ను విడుదల చేసింది. రవితేజ మాస్ కి, శ్రీలీల ఎనర్జీకి తగ్గట్టుగా స్వరపరిచిన ఈ బ్లాక్ బస్టర్ ట్యూన్ అందరినీ కట్టిపడేస్తోంది. 'మాస్ జాతర' చిత్రాన్ని, ఆల్బమ్‌ని మరింతగా ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లేలా ఈ సూపర్ డూపర్ గీతముంది. రెండు ఉత్సాహభరితమైన పాటలు, ఓ మంచి మెలోడీతో ఇప్పటికే మాస్ జాతర ఆల్బమ్ ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. తాజాగా విడుదలైన మాస్ ని ఉర్రూతలూగించే ఈ సూపర్ డూపర్ గీతం, ఆ స్థానాన్ని మరింత పదిలం చేసింది. మునుపటి మాస్ మహారాజా రవితేజను గుర్తుచేసేలా, ఆయనకు మాత్రమే సాధ్యమయ్యే స్వాగ్ ఇందులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీలీల తన అద్భుతమైన నృత్య ప్రదర్శనతో మరోసారి తెరపై వెలుగులు వెదజల్లారు. రవితేజ,శ్రీలీల ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ, ఈ మాస్ గీతాన్ని ప్రేక్షకులు మెచ్చే నిజమైన వేడుకలా మలిచాయి. 'సూపర్ డూపర్' గీతాన్ని సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో తనదైన శైలిలో అద్భుతంగా స్వరపరిచారు. మాస్‌ని మెప్పించడంతో పాటు, అందరినీ కాలు కదిపేలా చేసేలా ఎంతో హుషారుగా ఈ గీతముంది. భీమ్స్ సిసిరోలియోతో కలిసి రోహిణి సోరట్ ఆలపించడం ఈ పాటకు మరింత హుషారుని తీసుకొని వచ్చింది. గీత రచయిత సురేష్ గంగుల అందరూ పాడుకునేలా ఉల్లాసభరితమైన సాహిత్యాన్ని అందించి ఆకట్టుకున్నారు. సంగీతం, గానం, సాహిత్యం అన్నీ చక్కగా కుదిరి.. 'సూపర్ డూపర్'ను ఓ గొప్ప మాస్ గీతంగా తీర్చిదిద్దాయి.తెలుగులో ఎన్నో విజయవంతమైన చిత్రాలకు రచయితగా పనిచేసిన భాను భోగవరపు, 'మాస్ జాతర' చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.చిత్ర ప్రకటన వచ్చినప్పటి నుండి 'మాస్ జాతర'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, మూడు పాటలకు విశేష స్పందన లభించింది. తాజాగా విడుదలైన నాలుగో గీతం 'సూపర్ డూపర్', సినిమా పట్ల ఆసక్తిని మరింత పెంచుతోంది. చిత్ర బృందం ప్రచార కార్యక్రమాల్లో జోరు పెంచింది. కొద్దిరోజులుగా ప్రత్యేక ఇంటర్వ్యూలతో సామాజిక మాధ్యమాల్లో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అలాగే, అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ట్రైలర్ కూడా త్వరలో రానుంది. ప్రేక్షకులకు పూర్తి స్థాయి మాస్ విందుని అందించడానికి అక్టోబర్ 31న 'మాస్ జాతర' చిత్రం థియేటర్లలో అడుగుపెట్టనుంది.

# 'ఫౌజీ' నుండి అద్భుతమైన పోస్టర్ రిలీజ్



రెబెల్‌స్టార్ ప్రభాస్, క్రియేటివ్ డైరెక్టర్ హను రాఘవపూడి, ప్రతిష్టాత్మక బ్యానర్ మైత్రి మూవీ మేకర్స్, టి సిరీస్ ప్రజెంట్స్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ టైటిల్ రెబెల్ స్టార్ ప్రభాస్, క్రియేటివ్ ఫిల్మ్ మేకర్ హను రాఘవపూడి దర్శకత్వంలో చేస్తున్న మోస్ట్ ఎవైటెడ్ పాన్‌ఇండియా ప్రాజెక్ట్ ప్రభాస్ హనుకాన్సెప్ట్ పోస్టర్, ప్రీ లుక్‌తో భారీఅంచనాలను సృష్టించింది. మేకర్స్ ఈరోజు టైటిల్‌ని రివల్ చేశారు. సక్సెస్ ఫుల్ పాన్‌ఇండియా బ్యానర్‌మైత్రిమూవీమేకర్స్ నిర్మాణం లో టిసిరీస్ గుల్షన్ కుమార్, భూషణ్ కుమార్ సమర్పిస్తున్న ఈ చిత్రానికి 'ఫౌజీ' అనే పవర్ ఫుల్ టైటిల్ పెట్టారు.ఫౌజీ టైటిల్ ప్రభాస్ సైనికుడి పాత్రను సూచిస్తుంది. 1940 నేపథ్యంలో సాగే ఈకథలో కాలిపోయినబ్రిటిష్ జెండా తిరుగుబాటుకు సంకేతంగా కనిపిస్తోంది. చుట్టూ వ్యాపించిన అగ్నిజ్వాలలు, అందులో దాగి ఉన్నసంస్కృత శ్లోకాలు, కోడ్‌లాంటి చిహ్నాలుఈకథలోని మిథాలజికల్, హిస్టారికల్‌అంశాలనుసూచిస్తున్నాయి. ముఖ్యంగామహాభారతంలోని కర్ణుడి ప్రతిరూపంగా హీరోను చూపించే తీరు అద్భుతం. పోస్టర్‌లో ఉన్న శ్లోకాలు చెబుతున్న భావం గమనిస్తే..అతను పద్మవ్యూహాన్ని ఛేదించిన అర్జునుడిలా, పాండవుల పక్షాన నిలిచేధర్మయోధుడు. గురువులేని యోధుడు అయిన ఏకలవ్యుడిలా, సహజసిద్ధమైన శౌర్యం కలవాడు. బ్రాహ్మణుడి జ్ఞానం, క్షత్రియుడిధర్మం రెండూ అతనిలో వున్నాయి. ప్రభాస్‌ను క్లోజప్ షాట్‌లోచూపించిన తీరుఅద్భుతం. అతని కళ్ళలో ఉన్న ఇంటెన్సిటీ, ఒకయోధుడి ఆత్మవిశ్వాసాన్ని తెలియజేస్తాయి .అనేట్యాగ్‌లైన్‌దేశం కోసం ఒంటరిగా పోరాడే సైనికుడి కథని సూచిస్తోంది. "ఫౌజీ"టైటిల్ పోస్టర్‌అంచనాలకు మించివుంది. ఎమోషన్‌కి ,గ్రాండ్యూర్‌కిపేరుపొందిన హను రాఘవపూడి, ప్రభాస్‌ని ఇంతకు ముందు ఎప్పుడూ చూడని పవర్‌ఫుల అవతార్‌లోచూపించ బోతున్నారు. పభాస్ సరసన హీరోయిన్‌గా ఇమాన్వీ నటిస్తోంది. అనుపమ్‌ఖేర్, మిథున్ చక్రవర్తి, జయప్రద, భానుచందర్ కీలకపాత్రల్లో కనిపించనున్నారు.ఈ చిత్రాన్ని నవీన్ ఎర్నేని, వై.రవి శంకర్‌లు మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు.ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీమ్ పనిచేస్తోంది. సినిమాటోగ్రఫీని సుదీప్ చటర్జీ,నిర్వహిస్తుండగా, సంగీతాన్ని విశాల్ చంద్రశేఖర్ అందిస్తున్నారు. అనిల్ విలాస్ జాధవ్ ప్రొడక్షన్ డిజైనర్, కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటర్.పవర్ ఫుల్ టైటిల్, గ్రేట్ విజువల్ ప్రెజెంటేషన్, టెక్నికల్ టాలెంట్ అన్నింటి కలయికతో ఫౌజీ ప్రభాస్ కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలిచే పాన్ ఇండియా చిత్రం అవుతుంది.ఈ చిత్రంతెలుగు,హిందీ,తమిళం,కన్నడ,మలయాళం, బెంగాలీ భాషల్లో విడుదలకానుంది.తారాగణం: ప్రభాస్,ఇమాన్వి, మిథున్‌చక్రవర్తి, అనుపమ్‌ఖేర్, జయప్రద, భానుచందర్ తదితరులు.

# ఇంగ్లీష్ డబ్బింగ్ వెర్షన్‌లో విడుదలవుతున్న కాంతార: చాప్టర్1



ఇంగ్లీష్‌డబ్బింగ్‌వెర్షన్‌తో విడుదలౌతున్నతొలి భారతీయ చిత్రంగా రికార్డ్ క్రియేట్‌చేసిన రిషబ్‌శెట్టి,హోంబలే ఫిల్మ్స్ కాంతార: చాప్టర్1 అక్టోబర్31న రిలీజ్ రిషబ్‌శెట్టి బిగ్గెస్ట్‌పాన్ ఇండియాబ్లాక్‌బస్టర్ కాంతార: చాప్టర్1.ప్రఖ్యాత పాన్‌ఇండియానిర్మాణసంస్థహోంబలేఫిల్మ్స్ నిర్మించిన ఈచిత్రం అక్టోబర్2న విడుదలైనఅన్నివర్గాల ప్రేక్షకులని ఆకట్టుకొని ఘనవిజయాన్ని అందుకుంది. రికార్డ్ బ్రేకింగ్ కలెక్షన్ తో కొత్త బెంచ్ మార్క్ ని క్రియేట్ చేసింది. కాంతార: చాప్టర్ 1 విజువల్ వండర్‌గా ప్రేక్షకులని మెస్మరైజ్ చేస్తోంది. ప్రేక్షకులవి మర్శకులనుంచి అద్భుతమైన ప్రశంసలు అందుకుంది .ఇప్పుడీ సినిమామరో మైల్ స్టోన్ క్రియేట్ చేసింది. ఇంగ్లీష్ డబ్బింగ్ వెర్షన్‌తో విడుదలౌతున్న తొలి భారతీయ చిత్రంగా రికార్డ్ క్రియేట్ చేసింది. అక్టోబర్ 31న ఇంగ్లీష్ వెర్షన్ వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. లేటెస్ట్ వెర్షన్‌లో రన్ టైం తగ్గించారు. 2గంటలు, 45 నిమిషాలు 40 సెకన్లు రన్ టైం వుంటుంది.కాంతార: చాప్టర్ 1 తెలుగులో 100 కోట్లు కలెక్ట్ చేసింది. ప్రపంచ వ్యాప్తంగా 800 కోట్లు కలెక్ట్ చేసింది. కన్నడ బిగ్గెస్ట్ హిట్ మూవీగా నిలిచింది. అన్ని భాషల్లో ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయింది. పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ కాంతారకి ప్రీక్వెల్‌గా వచ్చిన కాంతార: చాప్టర్ 1 ప్రస్తుతం బాక్సాఫీసు వద్ద సంచలనం సృష్టిస్తూ సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది.

# నేషనల్ క్రష్ రశ్మిక మందన్న 'ది గర్ల్ ఫ్రెండ్'ట్రైలర్ రిలీజ్



నవంబర్ 7న పాన్ ఇండియా భాషలలో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతున్న మూవీ నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా 'ది గర్ల్ ఫ్రెండ్'. ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు.

ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.ఈ రోజు 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమా ట్రైలర్ రిలీజ్ డేట్ ను మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ నెల 25న ట్రైలర్ రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమా ట్రైలర్ పై అందరిలో క్యూరియాసిటీ ఏర్పడుతోంది. సరికొత్త ప్రేమ కథగా తెరకెక్కుతున్న ఈ సినిమా నవంబర్ 7న హిందీతో పాటు తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది.నటీనటులు :రశ్మిక మందన్న, దీక్షిత్ శెట్టి, తదితరులు. టెక్నికల్ టీమ్: సినిమాటోగ్రఫీ కృష్ణన్ వసంత్‌సంగీతం: హేషమ్ అబ్దుల్ వాహబ్ కాస్ట్యూమ్స్ శ్రావ్య వర్మ ప్రొడక్షన్ డిజైన్ ఎస్ రామకృష్ణ, మోనిక నిగోత్రి, పీఆర్ఓ జి.ఎస్.కే మీడియా,వంశీ కాక మార్కెటింగ్: ఫస్ట్ షో: సమర్పణ: అల్లు అరవింద్ బ్యానర్స్: గీతా ఆర్ట్స్,ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్: నిర్మాతలు :ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి రచన,దర్శకత్వం రాహుల్ రవీంద్రన్ .

# 'గుమ్మడి నర్సయ్య' నుంచి మోషన్ పోస్టర్ విడుదల



కరుణాడ చక్రవర్తి శివ రాజ్ కుమార్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న 'గుమ్మడి నర్సయ్య' చిత్రం నుంచి మోషన్ పోస్టర్ విడుదల..ప్రఖ్యాత రాజకీయ నాయకుడు, ప్రజామనిషి గుమ్మడి నర్సయ్య జీవిత చరిత్రను తెరపైకి తీసుకు వస్తున్నారు. పేద ప్రజల గురించి ఆలోచించే రాజకీయ నాయకుడిగా గుమ్మడి నర్సయ్యకు తెలుగురాష్ట్రాల్లో ఉన్న మంచి పేరు అందరికీ తెలిసిందే. ఇక గుమ్మడి నర్సయ్య పాత్రలో కరుణాడ చక్రవర్తి శివరాజ్ కుమార్ నటించబోతున్నారు. ప్రవల్లిక ఆర్ట్స్ క్రియేషన్స్ బ్యానర్ మీద ఎన్. సురేష్ రెడ్డి నిర్మాతగా పరమేశ్వర్ హివ్రాలే దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కబోతోంది. ఈ మేరకు చిత్రానికి సంబంధించిన పోస్టర్‌ను, మోషన్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.ఇక ఈ పోస్టర్‌ను, మోషన్ పోస్టర్‌ను చూస్తుంటే గుమ్మడి నర్సయ్య పాత్రకు శివ రాజ్‌కుమార్ ప్రాణం పోసినట్టుగా కనిపిస్తోంది. ఆలుక్, వేషధారణ అన్నీ కూడా అద్భుతంగా ఉన్నాయి. సైకిల్, వెనకాల ఉన్న అసెంబ్లీ, ఎర్రకండువా ఇలా అన్నీ కూడా ఎంతో అథెంటిక్‌గా ఉన్నాయి. ఇక ఈ పోస్టర్‌తో ఒక్కసారిగా అంచనాలు పెంచేసినట్టు అయింది. ఇక మోషన్ పోస్టర్‌లో ఎమ్మెల్యేలు అంతా కూడా కారులో వస్తుంటే.. గుమ్మడి నర్సయ్య మాత్రం సైకిల్‌లో రావడం.. ఆ మ్యూజిక్, ఆర్ఆర్ విజువల్స్ అన్నీ కూడా అద్భుతంగా అనిపిస్తోంది.నిర్మాత ఎన్. సురేష్ రెడ్డి ఈ ప్రాజెక్ట్‌ని ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా భారీ ఎత్తున నిర్మించబోతోన్నారు. ఈ చిత్రానికి కెమెరామెన్‌గా సతీష్ ముత్యాల, సంగీత దర్శకుడిగా సురేష్ బొబ్బిలి, ఎడిటర్‌గా సత్య గిడుటూరి పని చేస్తున్నారు. త్వరలోనే మూవీకి సంబంధించిన ఇతర విషయాల్ని

# ఆర్థికంగా స్థిరపడేలా..



**దీపాల సొబగులతో వెలుగులు నింపే పండుగ దీపావళి. ఈ పండుగ పర్యావరణహితంగా జరగాలనుకున్నారు రాంచీలోని మహిళలు. అందుకు ఆవుపేడతో దీపాలను తయారుచేస్తు న్నారు. అదే వారిని ఆర్థికంగా స్థిరపడేలా చేసింది.**

రాంచీలో దీపావళి సంబరాలు మొదలయ్యాయి అంటే మార్కెట్లో ప్రతి దుకాణం రంగుల పూలు, లైటింగ్‌తో కళకళలాడుతుంది. వాటికి పోటీగా ఆవుపేడతో మహిళలు తయారుచేసిన ఎకోఫ్రెండ్లీ ప్రమిదలూ ఆకర్షిస్తాయి. 'గోవర్ క్రాఫ్ట్' పేరుతో 90మందికి పైగా మహిళలు ఆవు పేడతో ఏటా వీటిని తయారుచేస్తున్నారు. స్థానిక మహిళలు సమూహాలుగా ఏర్పడి ఆవుపేడను సేకరిస్తారు. ఎండబెట్టి, పొడిచేస్తారు. అందులో మట్టిని కలిపి ప్రత్యేక యంత్రాల సహాయంతో అచ్చులుగా పోస్తారు. తర్వాత వాటిని చేతులతోనే ప్రమిదలుగా చేస్తారు. మూడురోజులు ఆరనిచ్చి సహజ రంగులతో రంగులు వేస్తారు. సగటున ఒక మహిళ రోజుకు 200 నుండి 250 ప్రమిదలను తయారుచేయగలదు. వీటితో పాటు చిన్న చిన్న దేవుడి విగ్రహాలనూ తయారుచేస్తారు. గోవర్ క్రాఫ్ట్‌ను ఐదు సంవత్సరాల క్రితం రాంచీలో రోషన్ సింగ్, సోనాలి మెహతా స్థాపించాడు తొలిరోజుల్లో ఆవు పేడ వ్యర్థం కాదు, విలువైన వనరు అని ప్రజలని. ఒప్పుకోవడానికి కష్టం అదే దాని ప్రాముఖ్యత చెప్పాక ఒప్పుకొన్నారు. అందుకే స్థానిక మహిళలకు శిక్షణ ఇచ్చి ఇంటిదగ్గరే పనిచేసుకునే వెసులుబాటు కల్పిస్తు న్నాం. దీంతోపాటు ప్రభుత్వం సుకుర్వుటుగా గోశాల కమీషన్లు మార్కె టింగ్ సౌకర్యాన్ని కల్పిస్తున్నాయి. మా దృష్టిలో వెలుగు అంటే.. ప్రమిదం నూనె పోసి వెలిగిం చడం కాదు, కష్ట పడి పనిచేయడం. ఇక్కడ మేము తయారుచేసే ప్రతి ప్రమిద వెనక ఓ మహిళ కథ ఉంటుంది. వారి పోరాటం దాగుంటుంది. గ్రామాల నుంచి నగరాలకు మార్కెట్ వ్యాప్తి చెందాలంటే మా ఆశయం అంటున్నారు సోనాలి.

# యువతకు ఆమె సేవలు స్ఫూర్తిదాయకం

**ప్రజా సేవే పరమావధిగా భావించే ఐఏఎస్, ఐపీఎస్ అధికారులెంతోమంది! ప్రజల కష్టాలు తెలుసుకొని వాటిని దూరం చేయడానికి వారు అహర్నిశలూ శ్రమిస్తారు. సాక్షి సాహ్నీ కూడా ఇదే కోవకు చెందుతారు. అమృత్సర్ డిప్యూటీ కమిషనర్‌గా విధులు నిర్వర్తించిన ఆమె.. అక్కడ ఈ హోదా అందుకున్న తొలి మహిళగా చరిత్రకెక్కారు. ప్రజలకు సేవ చేయడానికే న్యాయ విద్యను వదిలి ఇటువైపుగా అడుగులు వేస్తున్న ఆమె.. తన వృత్తి నిబద్ధతను మరోసారి నిరూపించుకున్నారు.**

ఇటీవలే అమృతసర్‌ను వరదలు ముంచెత్తిన సమయంలో సమయస్ఫూర్తితో వ్యవహరించిన ఆమె.. ముందస్తు రక్షణ చర్యలు చేపట్టారు. ఈ వరదనే ముంపు నుంచి దాదాపు 900 మందిని రక్షించగలిగారు. ఇలా ఓ బాధ్యతాయుత అధికారిగా ఆమె తీసుకున్న సహాయక చర్యల్ని అక్కడి ప్రజలే కాదు.. దేశమంతా కొనియాడు తోంది. ఎడతెరపి లేని వర్షం కారణంగా ఇటీవల పంజాబ్‌ను వరదలు ముంచెత్తిన సంగతి తెలిసిందే! అక్కడి వాగులు పొంగిపొర్లడం, డ్యామ్స్ గేట్లు ఎత్తివేత అదనపు నీటిని విడుదల చేయడంతో... 23 జిల్లాల్లోని 1650 గ్రామాలు ఈ వరద బీభత్సానికి వణికిపోయాయి. అయితే ఈ ప్రకృతి విపత్తు నుంచి తమ ప్రజల్ని ఎలాగైనా కాపాడుకోవాలను కున్నారు అమృత్‌సర్ డిప్యూటీ కమిషనర్ సాక్షి ఈ పనినే తక్షణ సహాయక చర్యలు చేపట్టారు.

**అహర్నిశలూ క్షేత్రస్థాయిలోనే..!** అమృత్సర్ నిర్దేశిత అజ్నాల అనే నగరం చుట్టుపక్కల దాదాపు 20 గ్రామాలు వరద ముంపుకి సిద్ధంగా ఉన్నాయి. దీంతో తక్షణమే క్షేత్ర స్థాయిలో అడుగుపెట్టిన సాక్షి రాత్రనక, పగలనక అక్కడే ఉండి ప్రజలకు సేవలందించారు. ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్టీఆర్ఎఫ్, రెడ్ క్రాస్.. ఇతర రక్షణ బృందాలను ఇక్కడికి రప్పించి.. వారి సమన్వయంతో పెద్ద ఎత్తున సహాయక చర్యలు చేపట్టారు. వరదల్లో చిక్కుకున్న మారుమూల ప్రాంతాల ప్రజలను రక్షించడానికి పడవలు, ఇతర వాహనాల సహాయం తీసుకున్నారా. ఇలా తన పటిమతో దాదాపు 900 మందిని కాపాడగలిగారు. వరద బాధితులకు ఆహారం, పరిశుభ్రమైన నీరు, అత్యవసరమైన వారికి వైద్య చికిత్సలు అందించడం.. వంటివన్నీ పకడ్బందీగా అందేలా చూశారు. ఇలా పరోక్షంగా బాధితుల్ని అక్కున చేర్చుకోవడమే కాదు.. వరద నీటిలోనే ప్రత్యక్షంగా బాధితులను కలుసుకున్నారు ఈ ప్రకృతి విపత్తును ధైర్యంగా ఎదుర్కొనేలా తన మాటలతో వారిలో సానుకూల దృక్పథం నింపారు. వరదల్లో సర్వస్వం కోల్పోయిన చిన్నారులను, మహిళలను, వృద్ధులను గుండెలకు హత్తుకొని ఓదార్చారు. ఇలా ఓ బాధ్యతాయుత అధికారిగా, ప్రజా సేవకురాలిగా ఆమె స్పందించిన తీరు, తీసుకున్న సహాయక చర్యలపై అక్కడి ప్రజలు ప్రశంసలు కురిపించారు. అంతేకాదు.. సాక్షి. ది రియల్ హీరో! అంటూ మరో దేశమంతా ఆమె సేవల్ని కొనియాడుతోంది. యువ ఐఏఎస్ అధికారులు, ఈ రంగంలోకి అడుగుపెట్టాలనుకునే యువతకు సాక్షి సేవలు స్ఫూర్తిదాయకం!' అంటూ మరికొందరు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. దీంతో ప్రస్తుతం ఈ కలెక్టరమ్మ పేరు పెట్టింట్లో ట్రెండ్ అవుతోంది.




**ఎనిమిది బంగారు పతకాలు !** సాక్షి పంజాబ్ కేడర్‌కు చెందిన ఐఎస్ అధికారిణి. ఆమె కుటుంబంలో అందరూ ప్రభుత్వోద్యోగులే! ఆమె తండ్రి సర్వీస్ ఆఫీసర్‌గా పదవీ విరమణ పొందారు. తల్లి స్కూల్ ప్రిన్సిపాల్. కాగా, సోదరి బ్యాంకింగ్ రంగంలో విధులు నిర్వర్తిస్తోంది. ఇలా క్రమశిక్షణతో కూడిన వాతావరణంలో పెరిగిన సాక్షి కూడా ప్రభుత్వోద్యోగం సంకల్పించుకుంది. హైదరాబాద్ లోని 'నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా'లో న్యాయవిద్యలో డిగ్రీ పట్టా



పుచ్చుకున్న సాక్షి ఆ సమయంలో క్లాస్ టాపర్గా నిలిచింది. ఎనిమిది బంగారు పతకాలు అందుకుంది. అయితే చదువు పూర్తయ్యాక లాయర్గా స్థిరపడాలనుకున్న ఆమె.. సివిల్స్ ద్వారా సమాజంలో మంచి మార్పులు తీసుకురావాలని, ప్రజా సేవ చేయమని ఇటువైపుగా అడుగులు వేసింది. ఈ కోరుకునే న్యాయ విద్యను ఆప్షనల్ సబ్జెక్టుగా ఎంచుకొని 2012లో తొలిసారి సివిల్స్ రాసింది. కానీ ఈ ప్రయత్నం విఫలమవడంతో ఆ మరుసటి ఏడాది మరో ప్రయత్నం చేసింది. ఈసారి సక్సెసైంది సాక్షి ఆలిండియా ఆరో ర్యాంకు సాధించిన ఆమె.. 2014లో విధుల్లో చేరింది.

**మహిళల కోసం..** ఆమె ప్రారంభించిన 'ఫ్యూచర్ టైకూన్స్ ఛాలెంజ్' అనే కార్యక్రమం అక్కడి గ్రామీణ/వెనకబడిన ప్రాంతాల్లోని మహిళలు, యువతను వ్యాపారాభివృద్ధి దిశగా ప్రోత్సహించింది ఇలా అక్కడి మహిళలు, ప్రత్యేక అవసరాలున్న వ్యక్తులు, విద్యార్థులు ప్రారంభించారు చిరువ్యాపారాలు.. ప్రముఖ టీవీ బిజినెస్ రియాల్టీ షో 'షార్క్ ట్యాంక్ ఇండియా'లో నగదు బహుమతి గెలుచుకునేలా చేశాయి. ఇక నుంచి అమృత్సర్ డిప్యూటీ కమిషనర్‌గా సేవలు అందిస్తోన్న సాక్షి అక్కడి గ్రామాలన్నీ అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తోంది.

# విడిపోయి కలుస్తున్నారు !

**భార్యాభర్తలన్నాక గొడవలు సహజం.** కానీ వాటిని ఎలా పరిష్కరించు కుంటున్నారు. అన్నదానిపైనే దాంపత్య జీవితం ఆధారపడి ఉంటుంది. కోపంలో ఒకరినొకరు కసురుకున్నా... ఉదయం అయ్యేసరికి పరిస్థితుల్ని చక్కబెట్టుకుంటేనే బంధం బలపడేది. కానీ ఇప్పటి వరకు ఉన్నారు. చిన్నచిన్న విషయాల్ని తెగేదాకా లాగుతున్నారు. అవే చినికిచినికి గాలివానగా మారి విడి పోవడానికి కారణమవుతున్నాయి.. ఇకపై ఇలా



కాకూడదంటే తీసుకోమంటున్నారు నిపుణులు. అదేంటంటే...

✦ చెడమడ తిట్టుకుని కలిసి ఒకేచోట ఉండాలంటే కోపం మరీ పెరిగిపోతుంది. అందుకే నిద్రపోయేటప్పుడు ఉండ మంటున్నారు నిపుణులు. దీనివల్ల మనసు కుదుటపడి అవతలి వాళ్ల వెర్షన్ని అర్థం చేసుకునే సమయం దొరుకుతుందట. పైగా మంచినిద్ర మానసిక ఒత్తిడిని దూరం చేస్తుంది. రోజును తాజాగా ప్రారంభించేందుకు ఇది అందుబాటులోకి వచ్చింది.

✦ చాలామంది మగవాళ్లు ఎంత పెద్ద గొడవైనా, ఏం జరగనట్లు నడుచుకుంటుంటారు. ఆడవాళ్లు సుల భంగా దేన్నీ మరచి పోలేరు. అయితే అన్ని సార్లు ఈ పద్ధతి మంచిది కాదు. ఆ కోపం తగ్గాలంటే ఒంటరిగా ఒక రాత్రి గడవడమే మేలట.

✦ గొడవ అయ్యాక చాలామంది బాధపడుతూ కూర్చుంటారు. అవతలి వాళ్లేమో నిద్రపోతుంటారు. అది ఇంకా మనలో ఒత్తిడినీ, కోపాన్నీ పెంచేస్తుంది. అందుకే వాళ్లకి కాస్త దూరంగా ఉంటే వేరే వ్యాపకాలమీదకు మనసు మళ్లుతుందట. చిన్నచిన్న కారణాలతో విడాకులు తీసుకుని జీవితాంతం విడిపోయే బదులు, ఇలా కాస్త ఎడబాటుగా ఉండి ఎవరికి వాళ్ల సమయం ఇచ్చుకోవడం మంచిదేమో కదా. పైగా మిలీనియల్స్ ఈ ట్రెండ్ ఫాలో అవడానికి ఎక్కువ ఆసక్తిని చూపిస్తున్నారట.

# ఎదుటి వారి మాట వినండి..

**మన పని మనం చేసుకు పోదాం.** చాలామంది ఉద్యోగినుల ధోరణి అలాగే ఉంటుంది. అనవసర వివాదాల్లో దూరతామేమో అన్న భయం ఒకటే. పని ముగించుకుంటే త్వరగా బయటపడొచ్చు అన్న ఆలోచన మరొకటిందా. సందేహం అడిగితే ఏమీ తెలియదు అనుకుంటారు. ప్రశ్నిస్తే పొగరుగా బావిస్తారు ఇలా లోలోపలే బోలెడు ఊహించుకుంటారు. కానీ ఈ తీరే వారిని ఎనగకుండా ఆపుతుంది. మీదీ అనే వరస్తైతే బ్రాండింగ్ తప్పనిసరి అంటే మేకోవర్. దుస్తుల్నీ, హెయిర్టైలో మార్చమని కాదు... మీ పూర్తి ఇమేజింగ్ మార్చుకోమని అర్థం. అడగండి... ప్రమోషన్ కానీ, ఫైనాళ్ల మెచ్చుకోలు కానీ రానప్పుడు నిరాశ సహజమే కానీ ఎందుకు రావట్లేదు. అన్న ప్రశ్న వేసుకోండి. అయితే దీనికి మాత్రం మీరే సమాధానం ఇవ్వవద్దు. ఎందు కంటే.. ఫలానా అమ్మాయి నా గురించి చెడుగా చెప్పిందేమో, నేనెక్కడ ఎదిగి పోతానో అని వల్ల ఇలా మనమంటే పడనివారి మీదకే దృష్టి వెళ్తుందట. వాటివల్ల ప్రయోజనం లేకపోగా వర్ణం అందుకే మీ పనితీరు తెలిసినవారిని అడగండి వాళ్లైతే మీ లోపాలు కచ్చితంగా చెబుతారు. ఉద్యోగి ఇలాగే చేస్తే ఆమెకేం సలహాలొచ్చాయో తెలుసా! పని చేస్తావు కానీ... అభిప్రాయాలు చెప్పవు ఎప్పుడూ దీనంగా ముఖం పెట్టుకుని ఉంటావు... దీనితో నీతో పని చేయాలని పించదు. వ్యక్తిగత శుభ్రత పాటించు... అంటూ సలహా లొచ్చాయట. అసలీ కోణాలూ మనపై ప్రభావం చూపు ఊహించ గలమా? కొన్ని సార్లు చిన్న అంశాలూ పెద్ద సమస్య అవుతాయనడా నికి ఇది ఉదాహరణ కాబట్టి, ఏ మార్పు అవసరమో అడిగి తెలుసుకోండి. చెప్పినవన్నీ మార్చుకోవాలనేం లేదు. కానీ కొన్నింటినైనా ప్రయత్నించొచ్చు. అప్పుడు నెమ్మదిగా మీలో మార్పు మొదలవు తుంది. చుట్టుపక్కల వాళ్లూ దాన్ని గమని స్తారు. ఒక పరిశోధన ప్రకారం... ఒక పదిని అక్క మగ ఇద్దరూ చేస్తున్నప్పుడు... ఆడవాళ్ల నుంచేఎక్కువ ఫలితం ఆశిస్తారట. మీ సాయి వాళ్లూ అలాగే ఆలోచిస్తుండొచ్చు. కాబట్టి, వాళ్లతోనూ మాట్లాడండి మీ నుంచి ఏమేం ఆశిస్తున్నారో తెలుసుకోండి అయితే



వాటిలో సాధ్యా సాధ్యాలు మనిషివి అప్పుడే చెప్పండి. మనకి ఇంటి బాధ్యతలు అదనం. వాటిని గుర్తు చేస్తే ఈ ఆశించడం తగ్గుతుంది అయితే ఒక్కసారి మాట్లాడి ఇబ్బందులన్నీ చెప్పడంతో సమస్య తీరుతుంది. ఎవరికి లేదు. సాధన చేయాలి. నో చెప్పాలి అదంతా నిరంతర ప్రక్రియ, అయితే ఎవరినో అనుసరించొద్దు, అనుకరించొద్దు. గంగలా మాట్లాడలేరా అయితే ఎదుటివారు చెప్పేది వినండి. మీటింగుల్లో కదిలించవ నర్లేదు..కానీ,అవసరమైన సందేహాలు అడగొచ్చు.

# 'పింక్ ఐ' అంటే ..

సాధారణంగా మేకప్ వేసుకునే కంటికి సంబంధించిన మేకప్ ఉత్పత్తుల్లోని అవశేషాలు, రసాయనాలు కంటికి అనుకూలంగా పేరుకుపోతాయి. ఇక రాత్రి పూట కూడా దాన్ని తొలగించకుండా అలాగే పడుకోవడం వల్ల ఈ సమస్య మరింత పెరుగుతుంది. ఇది అప్పటికప్పుడు ప్రతికూల ప్రభావం చూపకపోయినా కొన్ని రోజుల తర్వాత కళ్లలో దురద, ఎరుపెక్కడం.. వంటి కంటి ఇన్ఫెక్షన్లకు కారణమవుతుంది. అంతేకాదు.. దీర్ఘకాలంలో ఇది 'పింక్ ఐ' (కంటి చుట్టూ వాపు/ఇన్ఫెక్షన్ రావడం) సమస్యకు దారితీసే ప్రమాదమూ లేకపోలేదంటున్నారు నిపుణులు. కాబట్టి కళ్లకు మేకప్ ఎంత తక్కువగా వేసుకుంటే అంత మంచిదని చెబు తున్నారు. అలాగే పడు కునే ముందు ఐ మేకప్ తొలగించుకోవాలి.



**కళ్లలోకి వెళ్లకుండా.....** కంటికి మేకప్ వేసుకోవడానికే కాదు.. తొలగించడానికీ ప్రస్తుతం మార్కెట్లో విభిన్న సాధనాలు అందుబాటులో ఉన్నాయి. అయితే వీటితో పని లేకుండా ఇంట్లోనే సులభంగా కంటి మేకప్‌ను తొలగించుకు నేందుకు బోలెడన్ని మార్గాలున్నాయి.

✦ సాధారణ మేకప్ తొలగించుకునేందుకు ఉపయోగించే కొబ్బరి నూనె కంటి మేకప్ తొలగించడానికి ఉపయోగపడుతుంది. ముందుగా కాటన్ ప్యాడ్‌పై కొన్ని చుక్కల కొబ్బరి నూనె వేసి.. దాన్ని కనురెప్పలు, కంటి చుట్టూ చర్మంపై నెమ్మదిగా రుద్దుతూ మేకప్ ను తొలగించు కోవాల్సి ఉంటుంది. ఈ కనురెప్పల వద్ద కాటన్ స్వాబ్ ఉపయోగిస్తే.. మేకప్ కంటి లోపలికి వెళ్లకుండా జాగ్రత్తపడచ్చు.

✦ బెర్/పౌడర్/క్రీమ్ ఆధారిత మేకప్ ఉత్పత్తులను పూర్తిగా తొలగించడంలో పెట్రోలియం జెల్లీ కీలక పాత్ర ఈ కొద్దిగా జెల్లీ కంటి చుట్టూ అప్లై చేసి.. చూపుడు వేలితో గుండ్రంగా రుద్దుతూ మేకప్ తొలగించుకోవాలి. ఆపై గోరువెచ్చటి నీటిలో ముంచిన కాటన్‌తో ఆ ప్రదేశంలో తుడిచేస్తే సరిపోతుంది.

✦ కొద్దిగా బేబీ ఆయిల్‌ను కాటన్ ప్యాడ్పై వేసి.. దానితో కళ్ల చుట్టూ నెమ్మదిగా, గుండ్రంగా రుద్దుతూ కూడా మేకప్‌ను సులభంగా తొలగించవచ్చు.



✦ కనురెప్పలకు అప్లై చేసుకున్న మస్కారాను తొలగించుకునేలా మరింత జాగ్రత్తగా ఉండాలని నిపుణులు భావిస్తున్నారు. ఈ కాటన్ స్వాబ్‌గా కొబ్బరి నూనె/ బేబీ ఆయిల్లో ముంచి.. దానితో మస్కారా అప్లైట్లుగా చేసుకున్న కింది నుంచి పై దిశగా మేకప్పు తొలగించుకోవాల్సి ఉంటుంది. ఫలితంగా మస్కారా పూర్తిగా తొలగిపోవడంతో పాటు కంట్లోకి వెళ్లకుండా కూడా ఉంటుంది.

✦ మేకప్ బ్రష్లను శుభ్రం చేయకపోయినా కంటి సంబంధిత ఇన్ఫెక్షన్లు తప్పవంటున్నారు నిపుణులు. అందుకే వాటిని వాడిన ప్రతిసారీ బేబీ వాష్, లిక్విడ్ సోప్తో శుభ్రం చేసి.. పొడిగా ఆరబెట్టాలి. ఇక వాటి బ్రిజిల్స్ పాతబడిపోతే.. వెంటనే మార్చేయడం లేదంటే కొత్త బ్రష్లను కొనడం మంచిది.ముఖానికి పట్టించినట్లే కొందరు కంటికీ దట్టంగా మేకప్ వేస్తుంటారు. దానివల్ల కంటి సమస్యల్ని కోరికోరి కొని తెచ్చుకున్నట్లే కాబట్టి ఐ మేకప్ ఎంత సింపుల్‌గా, తక్కువగా వేసుకుంటే అందం అంతగా ఇనుమడిస్తుంది.. కంటి సమస్యలు రాకుండానూ జాగ్రత్తపడచ్చు. ఒకవేళ ఈ సమస్యలు మరీ తీవ్రమైతే మాత్రం నిపుణులను సంప్రదించడం మర్చిపోవద్దు!

# ఆకుకూరల్లో రారాణి

**ఆకుకూరల్లో బచ్చలి రారాణి అంటే అతిశయం కాదు.** పప్పులో వేసినా, పచ్చిమిర్చి జోడించి పచ్చడి చేసినా, పెరుగు పులుసు చేసినా సూపర్‌గా ఉంటుంది. ఇది రుచికే కాదు పోషకాల్లోనూ మేటి, ఇ, సి, ఐ, కె విటమిన్లు, క్యాల్షియం, ఫొలెట్, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, సోడియం, మాంగనీస్‌లతో మంచి పోషకాహారం. బచ్చలికూర తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది.



ఎముకలు దృఢంగా ఉంటాయి. రక్తపోటు అదుపులో ఉంటుంది. గుండె జబ్బులు వచ్చే అవకాశం తగ్గుతుంది.మధుమేహం నుంచి ఉపశమనం లభిస్తుంది. చర్మానికి కాంతి వస్తుంది. కుదుళ్లు గట్టిపడతాయి, జుట్టు రాలడం తగ్గుతుంది. ఆందోళన తగ్గుతుంది. మెదడు పనితీరు మెరుగవుతుంది. తరచుగా బచ్చలికూర తినేవారిలో కంటిచూపు బాగుంటుంది. ఇది క్యాన్సర్‌ను సైతం నిరోధిస్తుంది. ఇందులో పీచు విస్తారంగా ఉన్నందున జీర్ణప్రక్రియ సాఫీగా ఉంటుంది. బచ్చలికూరతో చేసే పకోడీలు, బజ్జీలు వంటివి కూడా యమా టేస్టీగా ఉంటాయి.

# కార్తిక స్నానం

శ్రీ మహావిష్ణువు జలాంతర్యామిగా కార్తీక మాసంలో శ్రీ మహా విష్ణువు చెరువులలో, దిగుడు బావులలో, పిల్ల కాలువలలోనూ నివసిస్తాడని పురాణాల ద్వారా తెలుస్తోంది. అందుకే ఈ మాసంలో వాపీ, కూప, తటాకాదులలో స్నానం చేయడం ఉత్తమం. ఈ మాసం మొత్తంలో కుదరని పక్షంలో కనీసం ఒక్కరోజైనా నదీ స్నానం చేయాలని శాస్త్రవచనం. అది కూడా వీలుకాని వారు సూర్యోదయానికి ముందే, స్నానం చేసే నీటిలో గంగ, యమున, గోదావరి, కృష్ణ, కావేరి, నర్మద, తపతి, సింధు మొదలైన సమస్త నదీజలాలను ఆవాహన చేసుకుని స్నానం చేస్తే నదీ స్నానం చేసిన ఫలితమే దక్కుతుంది. కార్తీక స్నానం వెనుక శాస్త్రీయత మానవ శరీరం ఉష్ణ శక్తికి కేంద్రంగా ఉంటుంది. ఎప్పటికప్పుడు ఉష్ణశక్తి ఉత్పత్తి అవుతూ, బయటకు పోతూ ఉంటుంది. శరీరంలో ప్రవహిస్తున్న ఉష్ణ శక్తిని బయటకు పంపడమే స్నానం ప్రధాన ఉద్దేశం. అలా ఎప్పటికప్పుడు ఉష్ణశక్తి బయటకు పోతేనే ఉత్సాహంగా ఉంటాం. ఈ ప్రక్రియను "ఎలక్ట్రో మాగ్నెటిక్ యాక్టివిటీ" అంటారు. అందుకే మన పూర్వీకులు ఆధ్యాత్మికం, దేవుడు, భక్తి పేరు చెప్పి కార్తీకం నెల రోజులూ బ్రహ్మ ముహూర్తంలో స్నానాలు చేయమనేవారు. ఈ నెల రోజులు ఆ చల్లదనాన్ని తట్టుకోగలిగితే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని విశ్వాసం.కార్తీక మాసం అంటే చలి పుంజుకునే సమయం. ఉష్ణోగ్రత తక్కువగా ఉండే ఈ మాసం మనిషి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. జీర్ణశక్తి తగ్గుతుంది. చురుకుదనం తగ్గుతుంది. పైగా బద్ధకం పెరుగుతుంది. శరీరంలో నొప్పులు ఎక్కువవుతాయి. నరాల బలహీనత ఉన్న వాళ్లు చలికి ముడుచుకుని పడుకోవడం వల్ల ఇంకా పెరుగుతాయి. వీటన్నింటి నుంచి ఉపశమనమే కార్తీక స్నానం. ఆరోగ్య రక్షణ కోసమే పెద్దలు ఈ నెల రోజులూ ఈ నియమం పెట్టారు. కార్తీక స్నానంతో ఔషధీ తత్వం శివకేశవులకు అత్యంత ప్రీతికరమైన కార్తీకమాసంలో వేకువ జామునే నిద్రలేచి సూర్యోదయానికి ముందే స్నానం, దైవపూజ చేస్తే బద్ధకం వదిలి రోజంతా ఉత్సాహంగా ఉండడమే కాకుండా మానసికంగా కూడా ఉల్లాసంగా ఉంటుంది. నదీ స్నానం చేయాలంటే నది వరకు నడవాలి. అంటే తెల్లవారుజామున ఇది కూడా వ్యాయామమే. పైగా నదుల్లో సహజంగా ఉండే ఔషధాలే కాకుండా నదీ పరీవాహక ప్రదేశాల్లో ఉండే ఔషధాలు కూడా నీటిలో కలుస్తాయి. ఇలాంటి నీటిలో స్నానం చేయడం ఆరోగ్యప్రదం. నదులలో స్వచ్ఛమైన నీరుండే సమయం ఇదే! నవంబరు నాటికి వర్షాలు తగ్గిపోతాయి. నదుల ఉధృతి తగ్గి వాటిలోని మలినాలన్నీ అడుగుకి చేరి నిర్మలమైన నీరు ప్రవహిస్తుంది. అందుకే స్వచ్ఛంగా ఉన్న నీటిలో స్నానం చేసేందుకు కార్తీక మాసమే అనువైన సమయం.



ఆధ్యాత్మికం

# చలిలో నల్లయాలకులు ..

**కొందరికి మెనోపాజ్‌లో భాగంగా చలి ఎక్కువగా అనిపిస్తుంది. అలాంటివాళ్లు నల్లయాలకులు తినండి: మంచి ఉపశమనం లభిస్తుంది అంటున్నారు నిపుణులు...** రక్తప్రసరణ సవ్యంగా జరగకపోవడమే చలికి ప్రధాన కారణం. నల్లయాలకుల్లో ఉంటే ఫినోలిక్ ఆమ్లం దీన్ని సరిచేస్తుంది. శరీరం మొత్తం రక్తం ప్రవహించేందుకూ, వేడిని ఉత్పత్తి చేయడానికీ నల్లయాలకులు



ఉపయోగపడతాయి. అయితే ఘాటు ఎక్కువగా ఉండటంవల్ల వీటిని అందరూ ఇష్టపడతారు. కానీ అత్యవసర సమయాల్లో వీటిని తింటే ఫలితముంటుం దట.హారం నేరుగా తినలేనివాళ్లు టీ, ఆహారంలో చేర్చుకోవచ్చు. 'నేషనల్ ఇనిషి యల్ ఆఫ్ హెల్త్' 2015 అధ్యయనం ప్రకారం... మెటబాలిక్ సింద్రోమ్‌ను తిప్పికొట్టే డైటరీ ఫైబర్, కార్బోహైడ్రేట్లు నల్లయాలకు ఎక్కువగా ఉంటాయని నిరూపించారు. అంతేకాదు, అక్కడ ఉండే సినీయోల్, టెరిఫినైన్ జీవక్రియను నియంత్రిస్తాయి. జీర్ణక్రియ మెరుగుపడటానికి ఉపయోగపడతాయి. అధిక బరువును తగ్గిస్తాయి. వీటి సువాసన మానసిక ఒత్తిడిని దూరం చేస్తుంది.



# పాక్‌కు ఘోర ఓటమి

## దక్షిణాఫ్రికా చేతిలో 8 వికెట్ల తేడాతో చిత్తు

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్‌కు ఘోర ఓటమి ఎదురైంది. రెండో టెస్టులో 8 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికా చేతిలో చిత్తుగా ఓడింది. పాక్ నిర్దేశించిన 72 పరుగుల లక్ష్యాన్ని ప్రొటీస్ కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేధించింది. దీంతో రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ సమమైంది. రావాల్పిండి వేదికగాగురువారం జరిగిన దక్షిణాఫ్రికా సెకెండ్ఇన్నింగ్స్‌లో ఐడెన్ మార్‌క్రమ్ (42) టాప్ స్కోరర్‌గా నిలవగా, రికెల్టన్ 25 పరుగులతో రాణించాడు. పాక్ బౌలర్లలో నోమన్ అలీ ఒక్కడే 2 వికెట్లు సాధించాడు. అంతకు ముందుకు 94/4 ఓవర్‌నైట్ స్కోర్‌తో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన పాక్‌కు సౌతాఫ్రికా స్పిన్నర్ హార్మర్ చుక్కలు చూపించాడు. అతడు స్పిన్ ఉచ్చులో చిక్కుకున్న పాక్ సెకండ్ ఇన్నింగ్స్‌లోకేవలం 138 పరుగులకే కుప్పకూలింది. 44 పరుగులు వ్యవధిలో ఆతిధ్య జట్టు ఏకంగా 6 వికెట్లు కోల్పోయింది. దీంతో సఫారీలు ముందు పాక్ జట్టు కేవలం 72 పరుగుల లక్ష్యాన్ని మాత్రమే ఉంచగలిగింది. సౌతాఫ్రికా బౌలర్లలో హార్మర్ 6 వికెట్లు, మహారాజ్ 2, రబాడ ఒక్క వికెట్ పడగొట్టారు. పాక్ బ్యాటర్లలో బాబర్ అజం (50) టాప్ స్కోరర్ కాగా, మిగిలిన వారంతా దారుణంగా విఫలమయ్యారు.కాగా తొలిఇన్నింగ్స్‌లో సౌతాఫ్రికా 404పరుగుల భారీస్కోర్ సాధించింది. టెయిలాండర్ బ్యాటర్లు సెనురన్ ముత్తుస్వామి (155 బంతుల్లో 89 నాటౌట్) అజేయ అర్ధ శతకం చేయగా, కగిసో రబడ (61 బంతుల్లో 71) అదరగొట్టాడు. పాక్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 333 పరుగులు చేసింది.



# టి20 సిరీస్ ఇంగ్లండ్‌దే

## న్యూజిలాండ్‌కు వర్షం దెబ్బ

**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను ఇంగ్లండ్ కైవసం చేసుకుంది. ఆక్లాండ్ వేదికగా గురువారం జరగాల్సిన మూడో మ్యాచ్ మధ్యలో వర్షం కారణంగా రద్దైంది. మూడో టీ20 3.4 ఓవర్ల పాటు సాగింది. టాస్ ఓడి ఇంగ్లండ్ అహ్వానం మేరకు బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ వర్షం ప్రారంభమయ్యే సమయానికి 1 వికెట్ నష్టానికి 38 పరుగులు చేసింది. టిమ్ రాబిన్సన్ (2) ఔట్ కాగా, టిమ్ సిఫర్ట్ (23), రచిన్ రవీంద్ర (10) క్రీజులో ఉన్నారు. తదుపరి వర్షం పెరగడంతో ఆటను రద్దు చేస్తూ రిఫరీ నిర్ణయం తీసుకున్నాడు. అంతకు ముందుకు క్రైస్టచర్స్‌లో జరగాల్సిన తొలి టీ20 కూడా వర్షం కారణంగా ఫలితం తేలకుండా ముగిసింది. మధ్యలో రెండో టీ20లో 65 పరుగుల తేడాతో గెలవడంతో 1-0తో సిరీస్ ఇంగ్లండ్ వశమైంది. ఆ మ్యాచ్‌లో విధ్వంసం సృష్టించిన హ్యారీ బ్రూక్ 35 బంతుల్లో 78 పరుగులు సాధించాడు.



ఆట

## వరల్డ్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో విశ్వజిత్‌కు

# రెండో కాంస్యం

**న్యూఢిల్లీ:** ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్-2025లలో విశ్వజిత్ మోర్ వరుసగా రెండో కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు. సెర్బియాలో జరిగిన అండర్ 23 ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో విశ్వజిత్ మోర్ తన 55 కిలోల కాంస్య పతకంతో భారతదేశం యొక్క మొట్టమొదటి మరియు ఏకైక గ్రీకోరోమన్ పతకాన్ని సాధించాడు. కాంస్య పతక పోరులో ప్రస్తుత ఆసియా అండర్ 23 ఛాంపియన్, కజకిస్తాన్‌కు చెందిన యెరాస్సిల్ మామిర్బె కోవ్‌ను 5-4 తేడాతో ఓడించాడు. గత ఏడాది అల్బేనియాలో కాంస్య పతకం సాధించిన తర్వాత అండర్ 23 వరల్డ్స్‌లో విశ్వెజిత్ వరుసగా రెండో పతకం సాధించాడు. అక్కడ భారత్ తరపున గ్రీకోరోమన్ పతక విజేతగా నిలిచాడు. ఈ ఏడాది తన తొలి అంతర్జాతీయ బౌట్ ఆడుతున్న విశ్వజిత్, సీనియర్ ప్రపంచ పతక విజేత, రొమేనియాకు చెందిన డెనిస్ మిహైతో జరిగిన మొదటి రౌండ్‌లో కఠినమైన ఆటను ఎదుర్కొన్నా ఆ బౌట్‌ను 6-2 తేడాతో గెలిచి ఉత్కంఠభరితమైన ఆరంభాన్ని ఇచ్చాడు. అయితే, రష్యాకు చెందిన అలీబెక్ అమిరోవ్ చేతిలో తన సెమీఫైనల్ బౌట్‌ను ఓడిపోయినా పతక పోటీలో తన స్థానాన్ని నిర్ధారించుకున్నాడు. 60 కిలోల విభాగంలో కునాల్ తన క్వార్టర్ ఫైనల్ బౌట్‌లో ఇజ్రాయెల్‌కు చెందిన మెల్కాము ఫెటెనే చేతిలో ఓడిపోవడంతో, గ్రీకోరోమన్‌లో భారత్ తరపున పతకం సాధించిన ఏకైక వ్యక్తిగా విశ్వజిత్ నిలిచాడు. ఇక మహిళల విభాగంలో హన్సీ కుమారి (50 కిలోలు), దీక్షా మాలిక్ (72 కిలోలు) వరుసగా బెలారసియన్, చైనా ప్రత్యర్థులపై జరిగిన 16వ రౌండ్‌లో ఓటమితో నిష్క్రమించారు. ప్రియా మాలిక్ (76 కిలోలు) అమెరికాకు చెందిన కైలీ వెల్కర్ చేతిలో 16వ రౌండ్ బౌట్‌లో ఓడిపోయినప్పటికీ, కైలీ ఫైనల్‌కు చేరుకోవడంతో ఆమెకు రెపిచేజ్ ద్వారా రెండవ అవకాశం లభించనుంది.

# డబ్ల్యుపిఎల్ మెగా వేలం

## ఐదుగురిని మాత్రమే రిటైన్.. లాస్ట్ డేట్ వచ్చే నెల 5

## ఫ్రాంచైజీ పర్స్ వాల్యూ రూ.15 కోట్లు

**న్యూఢిల్లీ:** మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) విజయవంతంగా మూడు సీజన్లు పూర్తి చేసుకుంది. ఇప్పుడు నాలుగో సీజన్‌కు సిద్ధమవుతోంది. డబ్ల్యూపీఎల్-2026 సీజన్ కన్నా ముందు మెగా వేలాన్ని నిర్వహించేందుకు బీసీసీఐ సిద్ధమైంది. వేలం తేదీని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) అధికారికంగా ప్రకటించనప్పటికి నవంబర్ 26 లేదా 27 తేదీల్లో ఢిల్లీ వేదికగా నిర్వహించేందుకు నిర్వాహకులు సన్నాహకాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఫ్రాంఛైజీలు ఎంత మంది ప్లేయర్లు అట్టిపెట్టుకోవాలి? రైటు టు మ్యాచ్? వంటి నిబంధనలు గురించి ఇప్పటికే ఫ్రాంఛైజీలకు బీసీసీఐ సమాచారం ఇచ్చింది. ఈ నిబంధనల ప్రకారం ఒక్కో ఫ్రాంఛైజీ గరిష్టంగా ఐదుగురిని మాత్రమే రిటైన్ చేసుకోవచ్చు. ఇందులో ముగ్గురు భారత ప్లేయర్లు, ఇద్దరు విదేశీ ఆటగాళ్లను అట్టిపెట్టుకునేందుకు అనుమతి ఉంది. ఫ్రాంఛైజీలు అట్టి పెట్టుకునే ప్లేయర్లలో తొలి ప్లేయర్‌కు రూ.3.5 కోట్లు, రెండో ప్లేయర్‌కు రూ.2.5 కోట్లు, మూడో ప్లేయర్‌కు రూ.1.75 కోట్లు, నాలుగో ప్లేయర్‌కు కోటీ, ఐదో ప్లేయర్‌కు రూ.50లక్షలు గా నిర్ణయిం చారు. ఇక వేలంలో ఫ్రాంఛైజీ పర్స్ వాల్యూను రూ.15 కోట్లుగా నిర్ణయిం చారు.
ఐదుగురిని రిటైన్ చేసుకుంటే పర్స్ వాల్యూ నుంచి 9.75 కోట్లు కట్ అవుతుంది. ఒక్కో ఫ్రాంఛైజీ గరిష్టంగా 18 మందిని తీసుకోవచ్చు. మొత్తం ఐదు ఫ్రాంచైజీలు 90 మంది ప్లేయర్లు కలిగి ఉండనున్నాయి. ఇక ఫ్రాంఛైజీలు అన్ని తాము అట్టి పెట్టుకునే ప్లేయర్ల జాబితాను నవంబర్ 5లోపు బీసీసీఐకి సమర్పించాల్సి ఉంటుంది. బీసీసీఐ ఐదు రైట్‌టు మ్యాచ్ (ఆర్‌టీఎమ్) ఎంపికలను ఆమో దించింది. కానీ ఒక ఫ్రాంచైజీకి అందుబాటులో ఉన్న ఆర్‌టీఎమ్‌ల సంఖ్య అనేది నిలుపుకున్న ఆటగాళ్ల సంఖ్యపై ఆధారపడి ఉంటుంది. అట్టిపెట్టుకున్న ప్రతి ఆటగాడికి, ఫ్రాంచైజీ ఒక ఆర్‌టీఎమ్ ఎంపికను కోల్పోతుంది. ఒక జట్టు ఐదుగురు ఆటగాళ్లను నిలుపుకుంటే వేలంలో ఆర్‌టీఎంను ఉపయోగించుకునే అవకాశం ఉండదు. మరోవైపు ఎటువంటి రిటెన్షన్లు లేకుండా వేలంలోకి వెళ్లే జట్టు ఐదు ఆర్‌టీఎమ్‌లను ఉపయోగించుకోవచ్చు.



## రెండో వన్డేలోనూ భారత్‌కు

# ఘోర పరాజయం

## 2-0తో సిరీస్ ఆస్ట్రేలియా కైవసం

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా పర్యటనలో భారత్‌కు వరుసగా రెండో ఓటమి ఎదురైంది. అడిలైడ్ వేదికగా జరిగిన రెండో వన్డేలోనూ టీమ్‌ఇండియా ఓటమి పాలైంది. ఈ మ్యాచ్‌లో ఆసీస్ 2 వికెట్ల తేడాతో నెగ్గింది. 265 పరుగులలక్ష్యాన్ని ఆసీస్ 8వికెట్లు కోల్పోయి ఛేదించింది. కూపర్‌కొనోలీ (61 పరుగులు), మ్యాథ్యూ షార్ట్ (74 పరుగులు) హాఫ్ సెంచరీలతో రాణించారు. చివర్లో మిచెల్ ఓవెన్ (36 పరుగులు)





మెరుపులు మెరిపించాడు. దీంతో ఆస్ట్రేలియా 46.3 ఓవర్లలోనే టార్గెట్ అందుకుంది. భారత్ బౌలర్లలో అర్షదీప్ సింగ్, హర్షిత్ రానా, వాషింగ్టన్ సుందర్ తలో 2 వికెట్లు, అక్షర్ పటేల్, సిరాజ్ చెరో ఒక వికెట్ పడగొట్టారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 264 పరుగులు చేసింది. ఓపెనర్ రోహిత్ శర్మ (73) అర్ధ శతకంతో రాణించగా, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (9) విఫలమయ్యాడు. విరాట్ కోహ్లీ మరోసారి డకౌట్ అయ్యి తీవ్ర నిరాశ పర్చాడు. దీంతో భారత్ 17 రన్స్‌కే 2 కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో రోహిత్, శ్రేయస్ అయ్యర్ (61) హాఫ్ సెంచరీలతో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. మూడో వికెట్‌కు 118 పరుగులు జోడించి జట్టును మంచి స్థితిలో నిలిపారు. తర్వాత రోహిత్‌ను స్టార్క్ ఔట్ చేయగా, శ్రేయస్‌ను జంపా పెవిలియన్‌కు పంపాడు. అక్షర్ పటేల్ (44)ఆకట్టుకోగా, కేఎల్‌రాహుల్ (11),వాషింగ్టన్ సుందర్(12), నితీశ్ (8) విఫలమయ్యారు. చివర్లో పేస్ బౌలర్ హర్షిత్ రానా (24), అర్షదీప్ సింగ్ (13) తొమ్మిదో వికెట్‌కు 37 రన్స్ జోడించారు. ఆసీస్ బౌలర్లలో ఆడమ్ జంపా 4, జెవియర్ బార్ట్‌లెట్ 3, మిచెల్ స్టార్క్ 2 వికెట్లు పడగొట్టారు. దీంతో మూడు వన్డేల సిరీస్‌ను ఆస్ట్రేలియా ఇంకో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0 తేడాతో దక్కించుకుంది. గత ఆదివారం పెర్త్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో నెగ్గిన ఆసీస్, తాజాగా అడిలైడ్ లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. ఇక చివరిదైన నామమాత్రపు వన్డే ఈ నెల 25న జరగనుంది.

# సెన్సెక్స్, నిఫ్టీలకు ఐటి రంగాల మద్దతు

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబయి, అక్టోబరు 23:** భారత స్టాక్ మార్కెట్లు వరుసగా ఆరో రోజూ లాభాల్లోనే ముగిసాయి. ప్రధానంగా ఐటి షేర్లలో వెల్లువెత్తిన కొనుగోళ్ల మద్దతుతో సూచీలు గురువారం కూడా లాభాలతో ముగిశాయి. అయితే, ట్రేడింగ్ చివరి గంటల్లో లాభాల స్వీకరణ జరగడంతో ఇంట్రాడే గరిష్ఠాల నుంచి కిందకు జారాయి. ట్రేడింగ్ సమయంలో బిఎస్‌ఇ సెన్సెక్స్ 864 పాయింట్ల వరకు లాభపడి 85,290 వద్ద కొత్త 52 వారాల గరిష్ఠాన్ని తాకింది. కానీ చివరికి 130 పాయింట్ల స్వల్ప లాభంతో 84,556 వద్ద ముగిసింది. అదేవిధంగా, ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ కూడా ఇంట్రాడేలో 26,104 స్థాయికి చేరినప్పటికీ, చివరకు కేవలం 23 పాయింట్ల లాభంతో 25,891 వద్ద ఫ్లాట్‌గా స్థిరపడింది. ఉదయం వచ్చిన లాభాలను నిఫ్టీ పూర్తిగా కోల్పోయిందని విశ్లేషకులు తెలిపారు. ఐటి రంగ షేర్లు ఈ ర్యాలీని



ముందుండి నడిపించాయి. ఇన్ఫోసిస్ ప్రమోటర్లు రూ.18,000 కోట్ల షేర్ల బైబ్యాక్‌లో పాల్గొనబోమని ప్రకటించడంతో ఆ సంస్థ షేరు ఏకంగా 4 శాతం పెరిగింది. దీనికి తోడు, భారత్, అమెరికా మధ్య త్వరలో వాణిజ్య ఒప్పందం కుదరవచ్చన్న వార్తల నేపథ్యంలో హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టిసిఎస్ షేర్లు కూడా రెండు శాతానికి పైగా లాభపడ్డాయి. బిఎస్‌ఇ ఐటి ఇండెక్స్ 2.2 శాతం పెరిగింది. ఇతర లాభపడిన షేర్లలో యాక్సిస్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, టైటాన్, టాటా మోటార్స్ ఒక శాతానికి పైగా వృద్ధి చెందాయి. మరోవైపు, ఎటర్నల్ 3 శాతంతో టాప్ లూజర్‌గా నిలవగా, భారతీ ఎయిర్‌టెల్, అల్ట్రాటెక్ సిమెంట్, ఐసిఐసిఐ బ్యాంక్, రిలయన్స్ షేర్లు 1 నుంచి 2 శాతం మధ్య నష్టపోయాయి. మిడ్‌స్మాల్‌క్యాప్ మార్కెట్‌లో సెంటిమెంట్ బలహీనంగానే ఉంది. బిఎస్‌ఇ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.2 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.5 శాతం చొప్పున క్షీణించాయి. ఇదే సమయంలో, అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదరవచ్చన్న ఆశలతో రూపాయి బలపడింది. డాలర్‌తో పోలిస్తే 19 పైసలు లాభపడి 87.82 వద్ద స్థిరపడింది.

# నలుగురికి మించకుండా నామినీలు

## బ్యాంకు లావాదేవీల్లో సడలింపులు తెచ్చిన కేంద్ర ఆర్థికశాఖ




**ముంబయి, అక్టోబరు 23:** బ్యాంకు ఖాతాదారులకు కేంద్రంఊరటనిచ్చింది. డిపాజిట్ ఖాతాలు, సేఫ్టీ లాకర్లకు సంబంధించిన నామినేషన్ సౌకర్యాలలో కీలక మార్పులు తీసుకువచ్చింది. కొత్త నిబంధనల ప్రకారం, ఖాతాదారులు ఇకపై ఒకరికి బదులుగా గరిష్ఠంగా నలుగురిని నామినీలుగా నియమించుకోవచ్చు. ఈ కొత్త విధానం నవంబర్ 1 నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి వస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. బ్యాంకింగ్ చట్టాల (సవరణ) చట్టం 2025లో భాగంగా ఈ కొత్త నిబంధనలను ప్రవేశ పెట్టారు.
దీని ప్రకారం బ్యాంకు డిపాజిట్లకు నామినీలను రెండు విధాలుగా నియమించుకునే అవకాశం కల్పించారు. ఖాతాదారులు తమకు నచ్చిన విధంగా నలుగురు నామినీలకు ఒకేసారి లేదా ఒకరి తర్వాత మరొకరికి ప్రయోజనం అందేలా ఎంచుకోవచ్చు. అయితే, బ్యాంకుల్లోని సేఫ్ కస్టడీ వస్తువులకు, సేఫ్టీ లాకర్లకు మాత్రం ఒకరి తర్వాత మరొకరు అనే పద్ధతిలోనే నామినేషన్ చేసుకునేందుకు అనుమతి ఉంటుంది. ఈ కొత్త విధానంలో మరో ముఖ్యమైన సౌలభ్యం కూడా ఉంది. నలుగురు నామినీలను ఎంచుకున్నప్పుడు, ఎవరికి ఎంత వాటా (శాతం) చెందాలో కూడా ఖాతాదారులే ముందుగా నిర్దేశించవచ్చు. అయితే, మొత్తం వాటాలన్నీ కలిపి 100 శాతానికి సమానంగా ఉండాలి. ఈ నిర్ణయంవల్ల భవిష్యత్తులో క్లెయిమ్ సెటిల్‌మెంట్లు చాలా సులభంగా, పారదర్శకంగా పూర్తవుతాయని ప్రభుత్వం భావిస్తోంది. డిపాజిటర్ల ప్రయోజనాలను కాపాడటం, కస్టమర్లకు సౌకర్యాన్ని పెంచడమే లక్ష్యంగా ఈ మార్పులు చేసినట్లు ఆర్థిక శాఖ తెలిపింది. బ్యాంకింగ్ చట్టాల సవరణ చట్టంలోని సెక్షన్లు 10,11, 12, 13.. నవంబర్ 1 నుంచి అమల్లోకి వస్తాయని కేంద్ర ప్రభుత్వం నోటిఫైచేసింది. ఈనిబంధనలను అన్ని బ్యాంకుల్లో ఒకే విధంగా అమలు చేయడానికి అవసరమైన బ్యాంకింగ్ కంపెనీల (నామినేషన్) నిబంధనలు 2025ను, సంబంధిత ఫారాలను త్వరలోనే విడుదల చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.

# పసిడి నిల్వలు భారీగా పెంచుకుంటున్న ఆర్బీఐ

**ముంబయి, అక్టోబరు 23:** భారతీయ రిజర్వ్ బ్యాంక్ తన పసిడి నిల్వలను భారీగా పెంచుకుంటోంది. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో, సురక్షితమైన పెట్టుబడిగా భావించే బంగారం కొనుగోళ్లను వేగవంతం చేసింది. ఫలితంగా, ఆర్బీఐ వద్ద ఉన్న బంగారం నిల్వలు 880 మెట్రిక్ టన్నుల మైలురాయిని దాటాయి. ఆర్బీఐ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి అర్ధభాగంలో అంటే సెప్టెంబర్ చివరి నాటికి 0.6 టన్నుల సుమారు 600 కిలోలు బంగారాన్ని కొనుగోలు చేసింది. ఇందులో జూన్ నెలలో 0.4 టన్నులు, సెప్టెంబర్ నెలలో 0.2 టన్నులు అంటే 200 కిలోలు సమీకరించింది. దీంతో సెప్టెంబర్ చివరినాటికి ఆర్బీఐ మొత్తం బంగారం నిల్వలు 880.18 టన్నులకు చేరాయి. ఈ నిల్వల మొత్తం విలువ 95 బిలియన్ అమెరికన్ డాలర్లుగా ఉందని ఆర్బీఐ తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక, రాజకీయ అనిశ్చితులు పెరిగిపోవడమే బంగారం కొనుగోళ్లకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. ఇలాంటి సమయాల్లో బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడిగా సెంట్రల్ బ్యాంకులతో పాటు సాధారణ పెట్టుబడిదారులు కూడా భావిస్తారు. ఈ డిమాండ్ కారణంగానే దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో బంగారం ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయని ఆర్బీఐ తన బులెటిన్‌లో పేర్కొంది. ముఖ్యంగా సెప్టెంబర్‌లో పసిడి ధరలు ఆల్‌టైమ్ గరిష్ఠాన్ని తాకాయి. కేవలం ఆర్బీఐ మాత్రమే కాకుండా, ప్రపంచ వ్యాప్తంగా ఇతర దేశాల సెంట్రల్ బ్యాంకులు కూడా ఇదే బాటలో పయనిస్తున్నాయి. వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు కలిసి సుమారు 166 టన్నుల బంగారాన్ని తమ అధికారిక నిల్వలకు జోడించినట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఆర్బీఐ మొత్తం 54.13 మెట్రిక్ టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసిన విషయం తెలిసిందే.





# టాటా ట్రస్టుల్లోకి మెహ్లీ మిస్త్రీ!

**ముంబయి, అక్టోబరు 23:** టాటాట్రస్ట్‌ల్లో కొనసా గుతున్న అంతర్గత వివాదాలకు చెక్‌పెడుతూ టాటాట్రస్ట్ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నది. ఇప్పటివరకూ వివాదాస్పదంగా మారిన ట్రస్టీల నియామకంలో మెహ్లి మిస్త్రీని లైఫ్‌టైమ్ ట్రస్టీగా నియమించేందుకు ట్రస్ట్‌బోర్డు నిర్ణయించింది. మిస్త్రీ పదవీకాలం మూడురోజులకు ముగుస్తుం దనగా ట్రస్ట్ బోర్డుఈనిర్ణయం తీసుకుందని అంచనా. సర్ దొరాబ్జీ టాటాట్రస్ట్, సర్ రతన్ టాటా ట్రస్ట్‌ల్లో ఆయన జీవితకాలపు సభ్యునిగా ఉంటారు. ఈ రెండుసంస్థలకే టాటాసన్స్‌లో మెజార్టీ వాటాలున్నాయి. రతన్‌టాటా కన్ను మూసిన తర్వాత టాటాసన్స్‌లో విభేదాలు చెలరేగుతూనే ఉన్నాయి. నోయెల్ టాటా ఛైర్మన్‌గా వచ్చిన తర్వాత ట్రస్టుబోర్డుల్లో మెహ్లీమిస్త్రీ నియామకంతోనే ప్రారంభం అయ్యాయి. నోయెల్ నిర్ణయాలను తరచూ వ్యతిరేకిస్తూ వస్తున్నందున ట్రస్టుల బోర్డుల్లో మిస్త్రీని తప్పించాలన్న నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. అయితే అనూహ్యరీతిలో మెహ్లీమిస్త్రీని మళ్లీ ట్రస్టుబోర్డు శాశ్వత సభ్యునిగా నియమించే కీలకనిర్ణయం తీసుకోవడం చర్చకు తావిచ్చింది. షాపూర్‌జీ పల్లోంజీ కుటుంబానికి చెందిన మిస్త్రీ 18శాతం వాటా కలిగి ఉన్నారు. ఇటీవలే వేణు శ్రీనివాసన్‌ను టాటాట్రస్టుల్లో జీవితకాలపు సభ్యునిగా నియమించిన వెనువెంటనే మిస్త్రీపేరుకూడా తెరపైకి రావడం గమనార్హం.

# దేశంలోనే అత్యధిక అప్పుల్లో ‘తెలుగు’ కుటుంబాలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 23:** దేశంలోనే అత్యధికంగా తెలుగు రాష్ట్రాల ప్రజలు అప్పుల భారంతో సతమతమవుతున్నారు. కేంద్ర గణాంకాల శాఖ విడుదల చేసిన ఒక సర్వేలో ఈసమాచారం వెలుగుచూసింది. 2020-21 గణాంకాల ఆధారంగా రూపొందించిన ఈ నివేదిక ప్రకారం, అప్పుల్లో కూరుకుపోయిన జనాభా విషయంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మొదటి స్థానంలో నిలవగా, తెలంగాణ రెండోస్థానాన్ని ఆక్రమించింది. ఈ సర్వే ప్రకారం, ఆంధ్రప్రదేశ్‌లో ఏకంగా 43.7 శాతం మంది ప్రజలు అప్పులతో జీవిస్తున్నారు. ఇక తెలంగాణలో ఈ సంఖ్య 37.2 శాతంగా నమోదైంది. ఈ రెండు రాష్ట్రాలు దేశంలోనే తొలి రెండు స్థానాల్లోఉండటం తీవ్రఆందోళన కలిగిస్తోంది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. బ్యాంకింగ్ సేవలను ప్రజలకు చేరువ చేయడంలో ఆర్థిక సమ్మిళితంలో ఎపి దేశంలోనే రెండో స్థానంలో ఉంది.
రాష్ట్రంలో 15 యేళ్లు పైబడిన వారిలో 92.3 శాతం మంది బ్యాంకింగ్ వ్యవస్థతో అనుసంధానమై ఉన్నారు. కర్ణాటక (95.9శాతం) మాత్రమే ఎపి కన్నా ముందుంది. అయితే, కర్ణాటకలో కేవలం 23.2 శాతం మందే అప్పులపాలు కావడంగమనార్హం. మరోవైపు, తెలంగాణలో బ్యాంకింగ్ సేవలవిస్తరణ ఇంకా మెరుగుపడాల్సి ఉందని ఈసర్వే స్పష్టంచేసింది. ఇక్కడ 86.5 శాతం మంది మాత్రమే ఫైనాన్షియల్ ఇంక్లూజన్ పరిధిలో ఉండగా, ఈ విషయంలో పెద్ద రాష్ట్రాల్లో తెలంగాణ 14వ స్థానంలో నిలిచింది. ప్రాంతాల వారీగా చూస్తే, దక్షిణాది రాష్ట్రాల్లో సగటున 31.8 శాతం మంది అప్పుల్లో ఉండగా, ఈశాన్య రాష్ట్రాల్లో ఈ సంఖ్య కేవలం 7.4 శాతంగానే ఉంది. అక్కడ ఫైనాన్షియల్ ఇంక్లూజన్ 80.2 శాతంగా నమోదైంది.




# పసిడి, వెండి ధరల్లో తగ్గని దూకుడు

## తులం బంగారం రూ.1.28 లక్షలు పైమాటే



**ముంబయి, అక్టోబరు 23:** బులియన్ మార్కెట్‌లో ధోరణులు రోజురోజుకూ మారుతున్నాయి. అంతర్జాతీయ పరిణామాలు, ప్రపంచ బ్యాంకుల మానిటరీ పాలసీ నిర్ణయాలు, డాలరుతో రూపాయి మారకం విలువలు, ముఖ్యంగా ఫెడ్‌రిజర్వు నిర్ణయాలు వంటివి బులియన్ మార్కెట్‌పై తీవ్రస్థాయి ప్రభావం చూపిస్తున్నాయి. గత కొన్నిరోజులుగా రాకెట్ వేగంతో దూసుకుపోయిన బంగారం, వెండి ధరలు అంతే వేగంగా తగ్గుముఖం పడుతున్నాయి. గత వారం ఆల్‌టైమ్ హైరికార్డులతో పరుగులు పెట్టిన రేట్లుఅదే తీరులో కొనసాగు తున్నాయి. నేడు వరుసగా రెండో రోజుకూడా బంగారం ధరలు పెరిగాయి. మార్కెట్ వర్గాల ప్రకారం గురువారం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24క్యారెట్ల స్వచ్ఛమైన 10గ్రాముల బంగారం ధర రూ.1,28, 300కి చేరింది. అంటే ముందురోజుతో పోలిస్తే పదిగ్రాములు పసిడిధరలు రూ.2600పైగానే పెరిగింది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,15,390గా ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,26,030గా, 22 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర రూ.1,14,650గా ఉంది. అటు వెండి ధరలుకూడా కిలోకుసుమారు మూడువేలకుపైగా పెరిగింది. గురువారం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో కిలోవెండి రూ.1,59,500గా ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD, and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot No. 12, 13A, 13B & 13C Jadcherla Mandal & Village, Mahabubnagar Dist. RNI No. APTEL/2002/9021, Editor: *Damerla Sai Baba, * responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-11. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.